


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


పడవలో ప్రయాణించి..
మత్స్యకారులతో ముచ్చటించి...



4

# పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యం



- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ముందుకు
- నదుల అనుసంధానంతో నీటి సమస్యకు పరిష్కారం
- ఓటమి భయంతోనే గొడ్డలి పార్టీ ఏకగ్రీవాలు వద్దంటోంది
- మొగల్తూరు ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పేదరిక నిర్మూలనతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని, అందుకే సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ సుపరిపాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం మొగల్తూరులో జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బటన్ నొక్కి వదిలేయడం కాకుండా లబ్ధిదారుల ఇంటి తలుపు తట్టి పింఛన్ అందించే వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. 31ఏళ్ల క్రితం ఉమ్మడి ఏపీ సీఎంగా మొదటిసారి ప్రమాణం చేసిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నాడు మొదలైన ప్రజా సేవ నేటికీ అదే పట్టుదలతో కొనసాగుతోందన్నారు. మహిళా సాధికారతతో పాటు పారదర్శక సేవలతో రాష్ట్ర ముఖచిత్రాన్ని మారుస్తున్నామని స్పష్టం చేశారు. నదుల అనుసంధానంతో నీటి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఓటమి భయంతోనే గొడ్డలి పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని, ఏకగ్రీవాలు కూడా వద్దంటోందన్నారు. 2



## ఉత్తరాంధ్రకు గోదారమ్మ

- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు గోదావరి జలాలు
- నాలుగు నదుల్ని దాటుకుంటూ... తూర్పు కనుమల్లో దారి చేసుకుంటూ గోదారి
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందేలా ప్రణాళిక
- నేడు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జలహారతి

8

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల జల దాహాన్ని తీరుస్తూ ఆ ప్రాంత రాతను మార్చే చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. గోదావరి జలాలు ఆ ప్రాంత పొలాలను పలకరించేందుకు సిద్ధమయ్యాయి. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా పరుగులెడుతున్న నీటికి బుధవారం మధ్యాహ్నం 2.20 గంటలకు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హారతి ఇచ్చి జలాలను ఉత్తరాంధ్రకు విడుదల చేయనున్నారు. తూర్పు కనుమల్లో దారి చేసుకుంటూ పంపా, తాండవ, వరాహ, శారద వంటి నాలుగు ప్రధాన నదులను దాటుకుంటూ వచ్చిన గోదావరి జలాలకు కాలువపై నిర్మించిన రెగ్యులేటర్‌ను ఆన్ చేస్తారు. 'ఈ ఏడాదిలోనే అనకాపల్లికి గోదావరి నీళ్లు తీసుకొస్తాం' అని ఇచ్చిన హామీని సీఎం నెరవేరుస్తున్నారు. 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించారు. పాయకరావుపేటలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.

# సత్ఫలితాలిస్తున్న 'అక్షర ఆంధ్ర'

- వచ్చే ఏడాదికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి
- అక్షర ఆంధ్రలో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయండి
- బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చొరవ చూపాలి
- మధ్యాహ్న భోజన పథకంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఫీడ్ బ్యాక్ అందించాలి
- పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేష్ సమీక్ష

6




వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి 'అక్షర ఆంధ్ర' లక్ష్యాన్ని సాధించి ఏపీని సంపూర్ణ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. మంగళవారం ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. 'అక్షర ఆంధ్ర'లో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికీ బడి బయట ఉన్న 1,64,821 మంది పిల్లలను పూర్తి స్థాయిలో పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చొరవ చూపాలని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యత విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లీప్ యాప్ ద్వారా ఫీడ్ బ్యాక్ అందజేయాలని కోరారు.

## ఏపీలో 'సర్' గడువు పొడిగింపు

కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం

షెడ్యూల్‌ను గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశం

11




## ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా దేవాలయాల నిర్మాణం

- వెయ్యి పురాతన దేవాలయాల పునరుద్ధరణపైనా దృష్టి
- శ్రీవారి వైద్య సేవకులుగా నిపుణులైన వైద్యులు
- విద్య, వైద్య రంగాలపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించాలి
- రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల దేవాలయాల నిర్మాణంపై సీఎం చంద్రబాబు సమీక్ష

5

## ఏపీకి భారీ డిజిటల్ ప్రాజెక్ట్

విశాఖ కేంద్రంగా సముద్ర కేబుల్ వ్యవస్థ

ముంబై, చెన్నై తర్వాత అతిపెద్ద ల్యాండింగ్ హబ్

2



# పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యం



- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ముందుకు
- నదుల అనుసంధానంతో నీటి సమస్యకు పరిష్కారం
- గత పాలకులు బటన్ నొక్కారు.. రోడ్లకు గుంతలు పెట్టారు
- ఓటమి భయంతోనే గొడ్డలి పార్టీ ఏకగ్రీవాలు వద్దంటోంది
- మొగల్తూరు ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

నర్సాపురం (చైతన్యరథం): పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు సమ ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గ పరిధిలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 31 ఏళ్ల క్రితం సెప్టెంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని చంద్రబాబు గుర్తు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర వర్గాలకు పెంచిన పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రూ.73,507 కోట్లను పెన్షన్ల రూపంలో పేదలకు అందించామని చెప్పారు. రెండేళ్లలో సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

## మహిళా సాధికారతకు పెద్దపీట

డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టి మహిళా సాధికారతకు బాటలు వేశామని చంద్రబాబు అన్నారు. ఏ ఆడబిడ్డా వంట కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో దీపం పథకాన్ని తీసుకొచ్చామని, ఇప్పుడు దీపం-2.0 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే ఉద్దేశంతో 33శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈసారి లక్ష్యాన్ని మరింత పెంచామని తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల్లో ఇంకా ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనం ఉందని సీఎం పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి న్యాయం చేశామని చెప్పారు. గిరిజన ప్రాంతాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలు, ఐఐటీ, ఐఐఎం వంటి ఉన్నత విద్యా అవకాశాలకు పంపిస్తున్నామని తెలిపారు.

## బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వచ్చి పెన్షన్

బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వచ్చి పెన్షన్ ఇస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 'స్త్రీశక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి ఆర్థికంగా వెసులుబాటు కలిగించామని చెప్పారు. గ్రామంలో ఇంకా పేదలు ఉన్నారంటే ఆ గ్రామానికే అవమానమని వ్యాఖ్యానించారు. ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితం గడిపేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీ4 ద్వారా జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవస్వామి పాదాల వరకు నీరు పారించామని చెప్పారు. నల్లమల కొండల్లో సొరంగాలు తవ్వి నీటిని తరలించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. బుధవారం గోదావరి నీటిని పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని తెలిపారు. గోదావరి జలాలు తొలుత అనకాపల్లికి, వచ్చే ఏడాది విశాఖకు, ఆ తర్వాత వంశధార ప్రాంతానికి చేరేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నదుల అనుసంధానంతో దేశంలోని నీటి సమస్యలను పరిష్కరించాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## పెట్టుబడులకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా మారుస్తాం

గత పాలకులు పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేశారని సీఎం విమర్శించారు. దీనివల్ల యువత భవిష్యత్తు దెబ్బతిందన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నామని తెలిపారు. విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ట్రూ డౌన్ ద్వారా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతుకు అండగా నిలిచేందుకు విద్యుత్ యూనిట్ ను రూ.1.50కే అందిస్తున్నట్టు తెలిపారు. ప్రపంచ మార్కెట్లలో ఇతర దేశాలతో పోటీ పడేలా ఆంధ్రప్రదేశ్ ఆక్వా ఉత్పత్తులను తీర్చిదిద్దాలన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించనున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు అందించేలా వ్యవస్థను రూపొందించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపైనా దృష్టి పెట్టామని తెలిపారు. నర్సాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా మోడర్నైజేషన్ వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

## ఎన్డీఏ కూటమికి తిరుగులేదు

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థలు బలంగా ఉంటేనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు వార్డు సభ్యులు, సర్పంచ్‌లు కూడా పాలనలో భాగం కావాలన్నారు. అప్పుడే కేంద్రం నుంచి గ్రామీణాభివృద్ధికి నిధులు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. ఓటమి భయంతోనే ఏకగ్రీవాలను వద్దని గొడ్డలి పార్టీ నేతలు చెప్తున్నారన్నారు. ఏకగ్రీవాలను ప్రభుత్వాలే ప్రోత్సహించాయని. మున్సిపాలిటీలు, ఆయారాం-గయారాం అనే పరిస్థితి లేకుండా  కార్పొరేషన్లలో చైర్మన్, మేయర్ ఎన్నికలను ప్రత్యక్షం చేశామని అన్నారు. గొడ్డలి పార్టీ నేతలు బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించేశారని సీఎం ఆక్షేపించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరక్కుండా అడ్డుకోవడమే గొడ్డలి పార్టీ ఆలోచన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.







# మొగల్తూరులో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

మొగల్తూరు (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరు విచ్చేశారు. ఆయనకు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.









# పడవ ఎక్కి... మత్స్యకారులతో ముచ్చటించి...

- **మొగల్తూరులో మత్స్యకారులతో కలిసి సీఎం ప్రయాణం**
- **వేట కష్టాలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు**

మొగల్తూరు (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం పర్యటించారు. తొలుత ఆయన ఫెర్రీ పాయింట్ వద్దకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న నలుగురు మత్స్యకారులతో ముచ్చటించారు. తిరుమాని స్వామి అనే మత్స్యకారునికి సీఎం స్వయంగా పింఛను సొమ్ము అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సీఎం చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సీఎంకు తెలిపారు. ఈ సమయంలో తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సీఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు ఆయన మత్స్యకారులతో కలిసి పడవలో ప్రయాణించారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.









## ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా..

# దేవాలయాల నిర్మాణం

- వెయ్యి పురాతన దేవాలయాల పునరుద్ధరణపైనా దృష్టి
- శ్రీవారి వైద్య సేవకులుగా నిపుణులైన వైద్యులు
- విద్య, వైద్య రంగాలపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించాలి
- రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల దేవాలయాల నిర్మాణంపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల దేవాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని టీటీడీ, దేవదాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదిత స్థలాలను త్వరితగతిన ఖరారు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. హైందవ ధర్మాన్ని, ఆధ్యాత్మికతను ప్రోత్సహించేలా టీటీడీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల నిర్మాణం, టీటీడీ ఆధ్వర్యంలో ధార్మిక, విద్య, వైద్య సేవలపై మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 161 నియోజకవర్గాల నుంచి 4,192 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర సీఎంకు వివరించారు. ఇప్పటికే 967 ఆలయాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మూడు కేటగిరీలుగా ఆలయాలను నిర్మించేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలు, మత్స్యకార ప్రాంతాలు, బలహీనవర్గాల కాలనీలతో పాటు సాధారణ ప్రాంతాల్లోనూ ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. ఆలయాల నిర్మాణానికి సంబంధించిన స్థలాలను త్వరగా ఖరారు చేస్తే పనులను మరింత వేగంగా చేపట్టవచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా వచ్చే నిధులను కూడా ఆలయాల నిర్మాణం, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని సీఎం సూచించారు. వేంకటేశ్వర స్వామిపై ప్రజల్లో ప్రగాఢమైన విశ్వాసం, నమ్మకం ఉందని చంద్రబాబు అన్నారు. 11.8 లక్షల మంది శ్రీవారి సేవకులు ఉన్నారని, వారి సేవలను కొత్తగా నిర్మించే ఆలయాల్లోనూ వినియోగించుకోవాలని సూచించారు. ఆలయాల నిర్మాణం, నిర్వహణలో భక్తుల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు. బోర్డు సభ్యులు, భక్తులు, శ్రీవారి సేవకులతో ఎగ్జిక్యూటివ్ కమిటీలను ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఇందుకోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలన్నారు. మారిషస్ వంటి దేశాలు కూడా శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని కోరుకుంటున్నా యని, భవిష్యత్తులో శ్రీవారి ఆలయాలు హిందువులకు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మారేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు.

**అర్చకులకు శిక్షణ.. విగ్రహాల తయారీ కేంద్రాలు**

ఆలయాలకు అవసరమైన అర్చకులను సిద్ధం చేసేందుకు ప్రత్యేక కోర్సులు నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల్లో విగ్రహాల ఏర్పాటు, అర్చకుల శిక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న వెయ్యి పాత ఆలయాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో శివాలయాలు, శక్తి పీఠాల అభివృద్ధిపైనా దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలోని ఆలయాల సమగ్ర వివరాలు డిజిటలైజ్ చేయాలని దిశానిర్దేశం చేశారు. దేవదాయ శాఖ పరిధిలోని 28వేల ఆలయాలు, టీటీడీ నిర్వహిస్తున్న 65 ఆలయాలతో పాటు కొత్తగా నిర్మించే 5వేల ఆలయాల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ నియంత్రణలో ఆలయాల నిర్వహణను సమర్ధంగా చేపట్టాలని సూచించారు. టీటీడీ చేపడుతున్న అన్నదానం, ప్రాణదానం, శ్రీవారి సేవకుల సేవలు, ఆలయాల నిర్మాణం వంటి కార్యక్రమాలను హిందూ ధర్మ ప్రచారంతో అనుసంధానిస్తూ ముందుకు తీసుకెళ్లాలని సీఎం పేర్కొన్నారు. టీటీడీలో ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదానం కార్యక్రమం గొప్ప సేవా కార్యక్రమంగా మారిందని చెప్పారు. ప్రాణదానం ట్రస్టును టీటీడీ వైద్య సేవలకు బెస్ట్ మోడల్‌గా తయారు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. నిపుణులైన వైద్యుల సేవల్ని కూడా వినియోగించుకోవాలన్నారు. టీటీడీ పరిధిలో ఉన్న అన్ని ఆస్పత్రుల సేవల్ని అనుసంధానించాలని.. కేన్సర్, కంటి వైద్యం సహా తిరుపతిలోని ఆయుర్వేద వైద్య సేవల్ని కూడా విస్తృతం చేయాలన్నారు. వైద్యులను శ్రీవారి సేవకులుగా మార్చి వైద్య సేవలతో పాటు బోధన కార్యక్రమాల్లోని సేవల్ని వినియోగించుకోవాలన్నారు. టీటీడీ పరిధిలోని 33 విద్యా సంస్థల వ్యవస్థను మరింత సమర్ధంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు సూచించారు. విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, హాస్టళ్ల సామర్ధ్యాన్ని రెట్టింపు చేయాలని కోరారు. విద్య, వైద్యం, చారిటీ సేవలను పెద్ద ఎత్తున విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతిలోని శ్రీవారి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

**దివ్య క్షేత్రంగా తిరుపతి అభివృద్ధి**

తిరుమలతో పాటు దిగువున ఉన్న తిరుపతిని సంపూర్ణ దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. శ్రీవారి సంప్రదాయాలకు అనుగుణంగా కల్యాణాలు నిర్వహించుకునే వేదికగా తిరుపతిని అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత, పవిత్రత ప్రతిబింబించేలా ప్రత్యేక ఎకో సిస్టమ్ రూపొందించాలని చెప్పారు. నిపుణులైన భక్తుల భాగస్వామ్యంతో టీటీడీ సేవలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరేలా చూడాలన్నారు. సమీక్షకు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, దేవదాయ శాఖ ఉన్నతాధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

# గొల్లగుప్ప ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

**క్లోరోక్విన్ టాబ్లెట్ వికటించి బాలిక మృతిపై దిగ్భ్రాంతి - సమగ్ర విచారణకు ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): పోలవరం జిల్లా గొల్లగుప్ప గ్రామంలో మలేరియా నివారణ మాత్రలు వికటించి బాలిక మృతి చెందడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌తో ఫోన్‌లో సమీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 71 మందికి మలేరియా నివారణ మాత్రలు (క్లోరోక్విన్) పంపిణీ చేయగా అందులో కొందరు అస్వస్థతకు గురైనట్టు అధికారులు తెలిపారు. అస్వస్థతకు గురైన వారిలో 29 మందిని మెరుగైన వైద్యం కోసం తెలంగాణలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా మరో 24 మందికి లక్ష్మీపురం పీహెచ్‌సీలో చికిత్స అందిస్తున్నట్టు వివరించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను చింతూరు ఐటీడీఏ పీవో, ఏఎస్పీతో పాటు ఇతర అధికారులు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు.





ప్రస్తుతం బాధితులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు చనిపోయారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఒక్క బాలిక మాత్రమే మృతి చెందిందని సీఎంకు నివేదించారు. బాధితులకు త్వరితగతిన వైద్య సేవలు అందించేందుకు కాకినాడ జీజీహెచ్ నుంచి ఇప్పటికే 9 మంది సభ్యులతో కూడిన నిపుణుల వైద్య బృందాన్ని రప్పించినట్టు కలెక్టర్ దినేష్ వివరించారు. వారితో పాటు విజయవాడ, రాజమహేంద్రవరం, కాకినాడ నుంచి మరో మూడు ప్రత్యేక వైద్య బృందాలు వెంటనే గొల్లగుప్పకు బయల్దేరి వెళ్లాయని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని, సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సీఎం చంద్రబాబు అధికారులను కఠినంగా ఆదేశించారు. క్లోరోక్విన్ మాత్రలు వికటించడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# సత్ఫలితాలిస్తున్న 'అక్షర ఆంధ్ర'

- **వచ్చే ఏడాదికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి**
- **అక్షర ఆంధ్రలో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయండి**
- **బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చొరవ చూపాలి**
- **మధ్యాహ్న భోజన పథకంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఫీడ్ బ్యాక్ అందించాలి**
- **పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేష్ సమీక్ష**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గత ఏడాదిగా చేపడుతున్న 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం సత్ఫలితాలిస్తోంది. ఉద్యమంలా పనిచేసి వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అధికారులంతా కలసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మంగళవారం ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 2024 నాటికి రాష్ట్రంలో అక్షరాస్యత శాతం దేశంలోనే అట్టడుగున కేవలం 72.6శాతం ఉండగా గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా 25లక్షల మంది అక్షరాస్యులుగా మారారన్నారు. ఒక్క ఏడాదిలో ఇంత భారీగా అక్షరాస్యత సాధించడంపై ఏపీ కృషిని కేంద్ర ప్రభుత్వం అభినందించినట్టు అధికారులు తెలపగా మంత్రి లోకేష హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్య పరీక్షా ఫలితాల్లో 10శాతం పెరిగి 82.1 శాతానికి చేరుకుంది. 2027 సెప్టెంబరు నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధన దిశగా పని చేయాలని మంత్రి కోరారు. 2027 మార్చినాటికి మరో 25లక్షల మందిని, సెప్టెంబరు నాటికి మిగిలిన 27లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు అధికారులు వివరించారు. ఇందుకోసం 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. 'అక్షర ఆంధ్ర'లో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యవంతం చేయాలని మంత్రి సూచించారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఇంటర్‌లో అడ్మిషన్లు సుమారు 10వేలు పెరిగాయని తెలిపారు. సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్ కింద వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా క్లాసులు నిర్వహించేలా రూట్ మ్యాప్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ ఏడాది 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇప్పటికే రూ.1,051 కోట్ల మేర ఆర్థిక సాయం అందించగా, మొదటి సంవత్సరం విద్యార్థులకు త్వరలో అందించేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించి నూరు శాతం అపార్ ఐడీ ఇంటిగ్రేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

**బడిబయట చిన్నారులను పాఠశాలల్లో చేర్చేలా చర్యలు**

పాఠశాల విద్యపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... బడిఈడు పిల్లలందరినీ ట్రాక్ చేసి పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికీ బడి బయట ఉన్న 1,64,821 మంది పిల్లలను పూర్తిస్థాయిలో పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చొరవ చూపాలని స్పష్టం చేశారు. పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ... ఈ ఏడాది బడి బయట ఉన్న 33 వేల మంది చిన్నారులను స్కూళ్లలో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను కూడా లీప్ యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపించామని చెప్పారు. బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరినీ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్యవంతం చేసేలా చర్యలు తీసుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీచర్ అటెండెన్స్ గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97 శాతం ఉందని చెప్పారు. విద్యార్థుల హాజరు శాతం 85.41 శాతంగా ఉందని, దీనిని కూడా పెంచేందుకు కృషి చేయాలని మంత్రి కోరారు. ఏ విద్యార్థి అయినా వరుసగా మూడు రోజులు పాఠశాలకు గైర్హాజరైతే తల్లిదండ్రులను పిలిపించి ఎడ్యుకేట్ చేయాలన్నారు. ఈ విషయంలో స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీలకు కూడా బాధ్యతలు అప్పగించాలన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించడంపై ఉపాధ్యాయులు, అధికారులను మంత్రి లోకేష్ అభినందించారు. ఏఐ సమర్థ్ ఇనిషియేటివ్ ద్వారా ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే మిషన్ మార్చి-2026పై సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు తప్పనిసరిగా నిర్వహించాల్సిన స్పెషల్ టెట్ నిర్వహణపై చర్చించారు. ఈనెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజయవాడలో 192 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించేందుకు ఏర్పాట్లు చేసినట్టు పాఠశాల విద్య డైరెక్టర్ అన్సారియా చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యత విషయంలో రాజీపడబోమని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లీప్ యాప్ ద్వారా ఫీడ్ బ్యాక్ అందజేయాలని మంత్రి కోరారు. విద్యార్థుల్లో మనోవికాసానికి, ఒత్తిడి లేని అభ్యసన పద్ధతులపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాల్లో ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి శ్యామలరావు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, పాఠశాల విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జలంతోనే జీవం... జీవితం

అమరావతి (చైతన్యరథం): "జలంతోనే జీవం... జలంతోనే జీవితం" అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన వీడియోను పంచుకున్నారు. ప్రకాశం జిల్లాలో దశాబ్దాలుగా కరువుతో అల్లాడిన ప్రాంతాలకు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా రీచార్జ్ అవుతున్న కాలువ జలాలు సమస్త జీవకోటికి ప్రాణాధారంగా మారిన తీరును ఆయన వివరించారు. వెలిగొండ ఫీడర్ కాలువలో నిర్మించిన అక్విడెక్ట్ వద్ద పారాపెట్ వాల్‌పై వరుసగా కూర్చున్న వానరాలు (కోతులు) స్వచ్ఛమైన వెలిగొండ జలాలను తాగుతూ దాహం తీర్చుకుంటున్న ఒక దృశ్యాన్ని సీఎం చంద్రబాబు తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేశారు.









చైతన్యరథం

# అన్ని రంగాల్లో మంగళగిరి నెం.1గా ఉండాలనేదే లక్ష్యం

- **కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం**
- **భవిష్యత్తులోనూ అధికారుల సహకారం ఉండాలని ఆశిస్తున్నా**
- **ఇళ్ల పట్టాల పంపిణీలో భాగస్వాములైన సిబ్బందికి మంత్రి లోకేష్ ఆత్మీయ విందు**
- **నూతన వస్త్రాలు బహూకరించి ఘన సత్కారం**





ఉండవల్లి (చైతన్యరథం): అన్ని రంగాల్లో మంగళగిరి నెం.1గా ఉండాలనేది లక్ష్యమని, ఇందుకు అధికారుల సహకారం కావాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అధికారులు, ఎంటీఎంసీ, రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్ మంగళవారం రాత్రి ఉండవల్లిలోని తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో ఆత్మీయ విందు సమావేశం నిర్వహించారు. ఇళ్ల పట్టాల పంపిణీ విజయవంతానికి కృషిచేసిన అధికారులకు మంగళగిరి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నేను మంగళగిరిలో పుట్టలేదు, మంగళగిరిలో పెరగలేదు. 2019లో మంగళగిరిని నా సొంతం చేసుకున్నా. ఎన్నికలకు 21 రోజుల ముందు వచ్చాను. నేనేంటో ప్రజలకు అర్థం కాలేదు. ప్రజల సమస్యలు నేను తెలుసుకోలేకపోయాను. ఇంటి పట్టా హామీ ఇస్తే గెలుస్తానని చాలా మంది నాయకులు చెప్పారు. సమస్యను అర్థం చేసుకోకుండా హామీ ఇవ్వలేనని చెప్పా. హామీ ఇస్తే నిలబెట్టుకోవడం నాకున్న అలవాటు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లు ప్రజలతో కలిసి ప్రయాణించా. వారి సమస్యలను నేరుగా అర్థం చేసుకున్నా. అందులో ప్రధాన సమస్య శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత భూహక్కు కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరారు. శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చా. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. మంగళగిరి ప్రజలు నన్ను 91వేల మెజార్టీతో గెలిపించారు. ఆ రోజు నుంచి నేను మిమ్మల్ని పరిగెత్తించాను.

### కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం

నీతి, నిజాయితీలతో మీరు ప్రజల వద్దకు వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఆ డేటాతో రెండు విడతల్లో మంగళగిరి ప్రజలకు శాశ్వత ఇంటి పట్టాలు అందించాం. సుమారు ఆరు వేల కుటుంబాలకు అందరం కలిసికట్టుగా న్యాయం చేశాం. ఇదొక చరిత్ర. పట్టాల పంపిణీని ఏవిధంగా చేశారని అనేక మంది ప్రజాప్రతినిధులు నన్ను అడిగారు. మంగళగిరికి వచ్చి చూడాలని చెప్పాను. నేను బలంగా నమ్మేది టీమ్ వర్క్‌ని. కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం.

మంగళగిరి ప్రజల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా

దేశం మొత్తం మంగళగిరివైపు చూసే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చా. ప్రభుత్వం నుంచి పైసా తీసుకోకుండా నిడమర్రు పాఠశాలను అభివృద్ధి చేశాం. పార్కులు, కల్యాణ మండపాలు, కమ్యూనిటీ సెంటర్లను అభివృద్ధి చేస్తున్నాం. అంగన్వాడీ సెంటర్ల ఆధునికీకరణ, పీఎం సూర్యఘర్ కింద కార్యక్రమాలు చేస్తున్నాం. సమిష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో అనడానికి ఇదో ఉదాహరణ. భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించాం. తాగునీటి పైప్‌లైన్ కార్యక్రమం చేపడుతున్నాం. ఏ పని చేసినా పట్టుదల, అంకితభావంతో చేస్తున్నాం. అందరూ సహకరిస్తున్నారు కనుకనే మనం చరిత్ర సృష్టించగలుగుతున్నాం. ఇది ఒక వ్యక్తి వల్ల సాధ్యం కాదు. టీమ్ తోనే సాధ్యం. అందుకే మిమ్మల్నందరినీ కలిసి గౌరవించాలని భావించాను. మీరు చేసిన మంచి పనికి మిమ్మల్ని కలిసి గౌరవిస్తున్నాము. మనందరం కలిసి మరో వందడుగులు ముందుకు వేయాలి. మంగళగిరి ప్రజల తరపున ఇక్కడున్న అధికారులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ కృషి వల్ల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతమైంది. అన్ని రంగాల్లోనూ మంగళగిరి నెం.1గా ఉండాలనేదే నా లక్ష్యం. మోడల్ రైతుబజార్ నిర్మాణానికి ఇటీవలే శంకుస్థాపన చేశాం. భవిష్యత్‌లోనూ మీ సహకారం ఉంటుందని ఆశిస్తున్నానని మంత్రి చెప్పారు. అనంతరం ఆయన అధికారులు, ఎంటీఎంసీ, రెవెన్యూ సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరించి ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఇ-సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, మంగళగిరి తహసీల్దార్ కె.దినేష్ రాఘవేంద్ర, తాడేపల్లి తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ కె.అశోక్ కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎం.అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.











# ఉత్తరాంధ్రకు గోదారమ్మ



- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు గోదావరి జలాలు
- నాలుగు నదుల్ని దాటుకుంటూ... తూర్పు కనుమల్లో దారి చేసుకుంటూ గోదారి
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందేలా ప్రణాళిక
- వచ్చే ఏడాది విశాఖకు, ఆపై ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం
- రేపు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జలహారతి

అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా గోదారమ్మ ఉత్తరాంధ్రవైపు పరుగులు పెట్టనుంది. నాలుగు నదుల్ని దాటుకుంటూ ... తూర్పు కనుమల్లో దారి చేసుకుంటూ గోదారి ఉత్తరాంధ్ర ప్రాంతానికి కదలి రానుంది. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చిన గోదావరి జలాలకు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం హారతి ఇచ్చి స్వాగతం పలకనున్నారు. కాలువపై నిర్మించిన రెగ్యులేటర్‌ను ఆన్ చేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడిచి పెట్టనున్నారు. బుధవారం మధ్యాహ్నం 2.20 గంటలకు పాయకరావుపేటకు చేరుకోనున్న ముఖ్యమంత్రి పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే జలాలకు హారతి ఇచ్చి నీటిని విడుదల చేయనున్నారు. అనంతరం సమీపంలోనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ఏడాదిలోనే అనకాపల్లికి గోదావరి నీళ్లు తీసుకెళ్తామని సంకల్పం చేసిన సీఎం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ నీటిని విడుదల చేస్తారు.

## నదులు, కొండలు దాటుకుని గోదావరి పరుగులు

ప్రస్తుతం ఎడమ ప్రధాన కాలువ ద్వారా విడిచిపెడుతున్న నీటి ద్వారా మొత్తం నాలుగు జిల్లాల పరిధిలోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. 5.23 లక్షల మంది దాహార్తి తీరనుంది. ఎడమ కాలువ నిర్మాణం కోసం ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.4,192 కోట్ల ఖర్చు చేసింది. పోలవరం ఎడమ కాలువ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి జలాలు ఈ జిల్లాల్లో ఉన్న పంపా, తాండవ, వరాహ, శారద నదుల్ని దాటుకుని ఏలేరు కాలువ, తూర్పు కనుమలపై సంక్లిష్టమైన నిర్మాణాల మీదుగా ఉత్తరాంధ్ర చేరుకోనున్నాయి. పోలవరం



ఎడమ కాల్వ నిర్మాణంలో భాగంగా వివిధ నదీ ప్రవాహాల వద్ద సైఫన్లు.. అక్విడెక్టులను జలవనరుల శాఖ నిర్మించింది. ఈ నదుల ప్రవాహానికి కొన్నిచోట్ల ఎగువన, ఇంకొన్నిచోట్ల ప్రవాహానికి దిగువ నుంచి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణం జరిగింది. ఏలేరు నది బెడ్ లెవల్‌కు దిగువున గోదావరి జలాలను తరలించేందుకు సైఫన్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. పంపా నది ఎగువ నుంచి అక్విడెక్టు నిర్మించి పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలకు ఇంజినీర్లు మార్గం సుగమం చేశారు. పంపా నదిపై అక్విడెక్టు నిర్మాణానికి 30 మీటర్ల లోతు వరకు 312 పిల్లర్లతో పునాదులు వేసి అక్విడెక్టు నిర్మించారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడెక్టు నిర్మాణం జరిగింది.

## భవిష్యత్తులో 8 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

ప్రస్తుతం ఎడమ కాల్వ ద్వారా విడుదల చేస్తున్న గోదావరి జలాలతో అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. పాయకరావుపేట అక్విడెక్టు నుంచి సీఎం విడుదల చేయనున్న జలాలు అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జలవనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80వేల ఎకరాలు, పంపా కింద 12వేల ఎకరాలు, తాండవ, వరాహ, మామిడిగెడ్డ ఆయకట్టు పరిధిలో 46,620 ఎకరాల స్థిరీకరణ జరగనుంది. మొత్తంగా 23.44 టీఎంసీల గోదావరి జలాలు సాగు, తాగునీటితో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు వినియోగించేలా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానించేలా 213 కిలోమీటర్ల పొడవున పోలవరం ఎడమ ప్రధాన కాలువ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానం ద్వారా అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎగువ ప్రాంతాలకు గోదావరి నీటిని తరలించేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది. తద్వారా ఎడమ ప్రధాన కాలువ సహా ఉత్తరాంధ్రలో జిల్లాల్లో మొత్తం 8 లక్ష ఎకరాలకు సాగునీరు, ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు అందించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.



# 120 ఏళ్ల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

- మూడు గ్రామాల్లో 812 కుటుంబాలకు ఊరట
- పట్టాలు అందజేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్
- కూటమి పాలనలో రెవెన్యూలో 150కి పైగా సంస్కరణలు
- వట్టిచెరుకూరు స్ఫూర్తితో 300 గ్రామాల్లోనూ పరిష్కారం



వట్టిచెరుకూరు/గుంటూరు జిల్లా(చైతన్యరథం): ప్రత్తిపాడు నియోజకవర్గంలో 120 సంవత్సరాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు, పుల్లట గుంట, ఏటుకూరు గ్రామాల్లో 812 కుటుంబాలకు శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మూడు గ్రామాల్లో 41.46 ఎకరాలకు శాశ్వత పరిష్కారం లభించింది. వట్టిచెరుకూరు గ్రామంలో చెరువుగా, పుల్లటగుంట గ్రామంలో తోపు పోరంబోకుగా, ఏటుకూరులో దేవదాయ భూమిగా నమోదు అయింది. "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా 22 ఏ కింద తొలగించిన భూములకు వట్టిచెరుకూరులో శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ, స్థానిక ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుతోపాటు స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇదొక అద్భుత కార్యక్రమం.. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో నాంది పలికింది వట్టిచెరుకూరు గ్రామమని తెలిపారు. రాష్ట్రంలో 300 గ్రామాలకు పరిష్కారం లభించిందని చెప్పారు. గతంలో రీ సర్వే అస్తవ్యస్తంగా జరిగిందన్నారు. ఎక్కడకు వెళ్లినా 70 శాతం రెవెన్యూ సమస్యలు వస్తుండేవి.. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. 2007 సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో రీ సర్వే ప్రారంభించడం జరిగిందన్నారు. రీ సర్వేలో డేటా పక్కాగా ఉన్నప్పుడే పట్టాదారు పాసు పుస్తకం అందిస్తున్నామని తెలిపారు. క్యూ ఆర్ కోడ్‌తో పట్టాదారు పాసు పుస్తకం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు 30 కింద అభ్యంతరంలేని స్థలాల్లో ఇళ్లు కట్టుకున్న వాళ్లకి రెగ్యులరైజ్ చేస్తున్నామని చెప్పారు. విశాఖలో దాదాపు 30వేలు, విజయవాడలో 25వేలు వరకు ఇళ్లను రెగ్యులరైజ్ చేయబోతున్నామని చెప్పారు. సుపరిపాలన అందించాలని, క్షేత్ర స్థాయిలో మంచి చేయాలని సంస్కరణలు తీసుకువస్తున్నామని వివరించారు.

**22ఏ భూములకు విముక్తి**

కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ 22ఏ కింద రాష్ట్రంలో 1.60 లక్షల ఎకరాలకు విముక్తి కలుగుతుందన్నారు. నాలా ఛార్జీలు 4 శాతానికి తగ్గింపు, వారసత్వ ఆస్తికి రూ.100 స్టాంప్ డ్యూటీకి తగ్గించామని తెలిపారు. 2026 జూలై నుంచి 2027 జూలై వరకు 67 లక్షల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ జరుగుతుందని వివరించారు. రీ సర్వే చేసి డిజిటలైజేషన్ రికార్డులు నెలకొల్పి కేంద్రస్థాయిలో భద్రపరచడం జరుగుతుందని వివరించారు. ఉత్తర్వులు 30 కింద రాష్ట్రంలో 35 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ జరిగిందని, ఇంకా కొన్ని వేల ఇళ్లకు పంపిణీ జరుగుతుందని చెప్పారు. నలభై యాభై ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న గుంటూరు చానల్‌ను రూ.600 కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చెరువులను ఆహ్లాదకరంగా అభివృ ద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రత్తిపాడు నియోజక వర్గం పరిధిలో రూ.100 కోట్లతో ఆయుష్ ఆసుపత్రి వస్తుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతిని కొనుగోలు చేశామని, ఎరువుల సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. లబ్ధిదారులు ముప్ప అంకమ్మరావు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ చెరువు పొరంబోకు నుంచి గ్రామ కంఠంగా నిర్ణయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సాయికాంత్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ముఖచిత్రం మార్చే పోలవరం



- ఎడమకాలువ పూర్తిపై సంబరాలు
- అపర భగీరథుడు చంద్రబాబు సంకల్పంతో లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- సీఎం జలహారతి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- పాల్గొన్న మంత్రులు అనిత, వాసంశెట్టి, కొలుసు

పాయకరావుపేట(చైతన్యరథం): ఉత్తరాంధ్ర సాగునీటి ముఖచిత్రాన్ని మార్చే ప్రతిష్ఠాత్మక పోల వరం ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో పాయకరావుపేటలో జలహారతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈఏర్పాట్లను హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, కొలుసు పార్థసారథి తో కలిసి అధికారులతో సమీక్షించారు. జలహారతి కార్యక్రమానికి పెద్దసంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో జన సమీకరణ, సభా ఏర్పాట్లు, తాగు నీరు, ఆహార సరఫరా తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. సభకు హాజ రయ్యే ప్రజలు,కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయా లని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, ఆహారం వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటిలోటు లేకుండా ముందస్తు చర్యలు తీసు కోవాలని సూచించారు. అనంతరం పి.ఎల్.పురం వద్ద ఏర్పాటు చేస్తున్న సభా వేదికను మంత్రులు పరిశీలించారు. వేదిక, ర్యాంప్, గ్యాలరీలు తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు, నిర్వాహకుల కు పలు సూచనలు చేశారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో సుమారు 4 లక్షల ఎకరాలకు సాగు నీరు అందడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలు కూడా తీరనున్నాయని తెలిపారు. అపర భగీరథుడిలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమించి పోలవరం ఎడమ కాలువ పనులను పూర్తి చేయించి ప్రారంభోత్సవం నిర్వహించుకోవడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఉత్తరాంధ్ర రైతాంగానికి కొత్త ఆశలు కల్పిస్తుందని, ఈ ప్రాజెక్టు ప్రాంత వ్యవసాయ రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పూర్తయిన సంద ర్భంగా పాయకరావుపేటలో మంత్రులు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కాలువ వద్ద టపాసులు కాల్చి స్కై లాంతర్లు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాలను తీర్చే దిశగా పోలవరం ఎడమ కాలువ కీలక మైలురాయిగా నిలుస్తుంది. కాలువ పనులను పూర్తి చేసి ఉత్తరాంధ్రకు జలభాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బుకి మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో–ఆర్డినేటర్ బెందాళం అశోక్, బదేటి రాధాకృష్ణ, కూన రవికుమార్, వరుపుల సత్యప్రభ, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు, దాడి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పన్నుల రాబడిలో భారీ వృద్ధి

- ఆగస్టులో 18.05 శాతం పెరిగిన ఆదాయం
- గత ఏడాదితో పోలిస్తే రూ.485 కోట్లు అదనం

అమరావతి(చైతన్యరథం): పన్నుల రాబడిలో గణనీయమైన వృద్ధి నమోదైంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో రాష్ట్ర పన్నుల ఆదాయం 18.05శాతం పెరిగి నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది ఆగస్టులో రూ.21,558.09 కోట్లుగా ఉన్న పన్నుల రాబడి.. ఈ ఏడాది ఆగస్టులో రూ.25,449.80 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే ఈ ఆగస్టులో పన్నుల రాబడిలో రూ.485.41 కోట్ల అదనపు ఆదాయం సమకూరినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పన్నుల రాబడితోపాటు నికర వసూళ్లలోనూ దాదాపు 18శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొన్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి పన్నుల వసూళ్లు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయని అధికారులు భావిస్తున్నారు. వాణిజ్య పన్నుల శాఖలో చేపట్టిన సాంకేతిక సంస్కరణలు, ఆధునిక విధానాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబు తున్నాయి. ముఖ్యంగా పన్ను ఎగవేతలను గుర్తించడం, అనుమానాస్పద లావాదేవీలను పరిశీలించడం కోసం వాణిజ్య పన్నుల శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్క్రూటినీ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏఐ ఆధారిత పరిశీలన ద్వారా పన్ను చెల్లింపుల్లో అక్ర మాలు, వ్యత్యాసాలను గుర్తించే ప్రక్రియ మరింత సమ ర్థంగా మారిందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులు లేకుండా పన్ను చెల్లింపు విధానాన్ని ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. పన్ను చెల్లింపు ప్రక్రియలో సరళత, సాంకేతికత వినియోగం, పన్ను ఎగవేతలపై నిఘా వంటి చర్యల కారణంగానే రాష్ట్ర పన్నుల ఆదాయం పెరుగుతోందని ప్రభుత్వ వర్గాలు పేర్కొం టున్నాయి. భవిష్యత్తులోనూ సాంకేతిక ఆధారిత పన్నుల నిర్వహ ణను మరింత విస్తరించడంతో ఆదాయం పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



# చేనేతలకు సకాలంలో ఆప్కో చెల్లింపులు

- కొనుగోళ్లు చేసిన వస్త్రాలకు క్లియర్
- రెండేళ్లలో రూ.24.51 కోట్ల పేమెంట్
- సహకార సంఘాలకు రూ.1.03 కోట్లు
- సత్ఫలితాలిస్తున్న మంత్రి సవిత సమీక్షలు

అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగ అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ వస్తోంది. ఒకవైపు రాష్ట్రంలో చేనేత క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తూనే.. మరోవైపు నేతన్నలకు 365 రోజులూ ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా ఆప్కో ద్వారా చేస్తున్న చేనేత వస్త్రాలకు సంబంధించిన కొనుగో ళ్లకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ చేనేత సహకార సంఘాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తోంది. 2019-24 మధ్య నాటి ప్రభు త్వం ఆప్కో ద్వారా చేసిన కొనుగోళ్లకు సంబంధించి చెల్లింపులు ఏనాడూ సకాలంలో చేయలేదు. దీనివల్ల చేనేత సహకార సంఘా లకు ఆప్కో బకాయిలు పెరుగుతూ వచ్చాయి. దీనివల్ల చేనేత సంఘాలపై విపరీతమైన ఆర్థిక భారం పడసాగింది. నేతన్నల కష్టాలను సీఎం చంద్రబాబు, పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ఆప్కో ద్వారా కొను గోలు చేసే వస్త్రాలకు తక్షణ చెల్లింపులు చేస్తూ వస్తున్నారు.

### 24 నెలల్లో రూ.24.51 కోట్ల చెల్లింపులు

చేనేతలు గౌరవప్రదమైన జీవనం సాగించడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యం. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా కొనుగోలు చేసే వస్త్రాలకు ఏప్రిల్ 2024 నుంచి ఏ నెలకు ఆ నెల చెల్లింపులు చేస్తూ వస్తున్నారు. మొదటి ఏడాది చేనేత సహకార సంఘాల నుంచి ఆప్కో అధికారులు కొనుగోలు చేసిన వస్త్రాలను రూ.18.02 కోట్ల మేర చెల్లింపులు చేశారు. రెండో ఏడాదిలో కూడా పూర్తిస్థాయి చెల్లింపులు చేశారు. ఈ ఏడాది మార్చి వరకూ రూ.6.61 కోట్ల వస్త్రాలను చేనేత సంఘాల నుంచి కొనుగోలు చేయగా పూర్తిస్థాయిలో ఆ సంఘా లకు చెల్లింపులు చేశారు. రెండేళ్లలో రూ.24.51 కోట్లను చెల్లించి చేనేత సంఘాలపై ఆర్థిక భారం పడకుండా నేతన్నలకు నిత్యం ఉపాధి ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

### రూ.1.03 కోట్ల లివరీ చెల్లింపులు

మంత్రి సవిత ఆదేశాల మేరకు చేనేత, జౌళి



శాఖాధికారులు రాష్ట్రంలోని వివిధ చేనేత సహకార సంఘాలకు రూ.1,03, 38,678లను మంగళవారం చెల్లించారు. వివిధ శాఖలు, గురుకు లాల పాఠశాలలకు సరఫరా చేసిన చేనేత లివరీ వస్త్రాలకు సంబంధించి ఈ చెల్లింపులు చేశారు. 20 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆ చెల్లింపులను జమ చేశా రు. త్వరలో మిగిలిన బకాయిలను కూడా చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టారు.

### చెల్లింపులపై మంత్రి సవిత ప్రత్యేక దృష్టి

సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశంలో చేనేత సహకార సంఘాలకు సకాలంలో చెల్లింపులు జరిగేలా మంత్రి సవిత ప్రత్యేక దృష్టి సారించారు. చేనేత సహకార సంఘా ల ఆర్థిక బలోపేతంలో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు కొనుగోళ్లు జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నేటి తరం అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఏయే వస్త్రాలు కావాలో ఆయా సంఘాలకు ఆప్కో ద్వారా ఆర్డర్లు అందజేస్తున్నా రు. అదే సమయంలో ఆయా సంఘాల నేతలతోనూ సమావేశమై వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలు తయారు చేయాలని సూచిస్తున్నారు. శిక్షణా కార్యక్రమాలు సైతం నిర్వహి స్తున్నారు. తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయడమే కాకుం డా వాటికి తక్షణ చెల్లింపులు చేసేలా ఆప్కో అధికారులతో మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆప్కో చరిత్రలో కూటమి ప్రభు త్వం ఏర్పడిన తరవాత బకాయిల్లేకుండా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి.

# ఉత్తరాంధ్ర కల సాకారానికి ముందడుగు

- నేడు సీఎం చంద్రబాబు చేతులమీదుగా పోలవరం ఎడమకాలువ ఫస్ట్ ఫేజ్‌కు జలహారతి
- విశాఖకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి భద్రత
- అవాంతరాలు దాటి రెండేళ్లలో ఎల్ఎంసీ పనులు పూర్తి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



పాయకరావుపేట(చైతన్యరథం): ఉత్తరాంధ్ర ప్రజలు గత 20--30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న గోదావరి జలాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా పోలవరం ఎడమ ప్రధాన కాలువ (ఎల్ఎంసీ) ఫస్ట్ ఫేజ్‌కు బుధవారం జలహారతి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించే మహత్తర కార్యక్ర గత రెండు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం ఎల్ఎంసీ పనుల్లో అనేక క్లిష్టమైన సమస్యలను అధిగమించి ఫస్ట్ ఫేజ్ పనులను పూర్తి చేసిందని వివరించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ నిర్మాణంలో ఏలేరు, పంపా, తాండవ, శారద, వరాహ వంటి ఐదు ప్రధాన నదులను దాటుకుంటూ కాలువను నిర్మించామని తెలిపారు. అదేవిధంగా 11 ప్రాంతాల్లో నేషనల్ హైవేలను క్రాస్ చేస్తూ పనులు పూర్తి చేశామన్నారు. కుమ్మరిలోవ వద్ద ఎన్నో ఏళ్లుగా ఉన్న భూసేకరణ సమస్యను పరిష్కరించి అత్యంత క్లిష్టమైన ప్రాంతంలో సుమారు 100 మీటర్ల లోతు వరకు కొండను కట్ చేసి కాలువ నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. వేలాది నిర్మా ణాలు, భూసేకరణ సమస్యలు, ఇతర సాంకేతిక అవాంతరాలను అధిగమించి రెండేళ్లలోనే ఎల్ఎంసీ ఫస్ట్ ఫేజ్ పనులను పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు.

### ఐదేళ్లలో ఎల్ఎంసీపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం

2019-2024 మధ్య ఐదేళ్ల పాలనలో పోలవరం ఎడమ ప్రధాన కాలువకు సంబంధించి ఒక్క తట్ట మట్టి పని కూడా జర గలేదని, ఒక్క రూపాయి పని కూడా చేయలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే క్లిష్టమైన పనులను పూర్తి చేసి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకురావడం ప్రారంభించిందని తెలిపారు. పోలవ రం ఎల్ఎంసీ ఉత్తరాంధ్ర అభివృద్ధికి జీవనాడిగా మారనుందని పేర్కొన్నారు. ఎల్ఎంసీ ద్వారా విశాఖపట్నం నగరానికి తాగునీరు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీరు, భవిష్యత్‌లో రానున్న పరిశ్రమలకు అవసరమైన నీటి భద్రత కల్పించవచ్చని తెలిపారు. నీరు, పరిశ్ర మలు, పెట్టుబడులతో ఉత్తరాంధ్రలో కొత్త అభివృద్ధి శకం ప్రారం భం కానుందని తెలిపారు.

### పుష్కర లిఫ్ట్ పునర్నిర్మాణానికి రూ.29 కోట్లు

2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. అయితే పోలవరం పూర్తయ్యే వరకు ఉత్తరాంధ్ర ప్రజలు వేచి చూడాల్సిన అవసరం లేకుండా పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా ఎల్ఎంసీకి నీటిని అందిస్తున్నామని చెప్పారు. వైసీపీ నాయకులు నాడు పురుషోత్తపట్నం, పట్టిసీమ వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిం చారు..అధికారంలోకి వస్తే పంపులు పీకేస్తామని చెప్పారు.. అయితే నేడు అదే పురుషోత్తపట్నం ద్వారా ఉత్తరాంధ్రకు గోదా వరి జలాలు అందుతున్నాయని తెలిపారు. పోలవరం ఎల్ఎంసీ పనుల్లో భాగంగా పుష్కర లిఫ్ట్‌కు సంబంధించిన పంపులను తొలగించాల్సి వచ్చిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రూ.29 కోట్లతో పుష్కర లిఫ్ట్ పునర్నిర్మాణ పనులు చేపట్టామని, పనులు పూర్తయితే అదనంగా 700 నుంచి 1,500 క్యూసెక్కుల వరకు నీరు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

### ఉత్తరాంధ్రలో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యం

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రలో 11 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశించారని, రాబోయే రెండేళ్లలో ఆయా ప్రాజెక్టులపై రూ.2,500 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. మూడు దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న నేరడి బ్యారేజీకి అవసరమైన అనుమతులను కూటమి ప్రభుత్వం సాధించిందని తెలిపారు. రాబోయే 3-4 నెలల్లో నేరడి బ్యారేజీ పనులను పట్టాలెక్కించి ఉత్తరాంధ్ర చిరకాల కలను సాకారం చేస్తామని స్పష్టం చేశారు. వెనుకబడిన ఉమ్మడి ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలను తరలించాం..ఇప్పుడు ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలిస్తున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా మళ్లిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు అపర భగీరథుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

# కోటి ఇళ్లకు చేరువగా ఇంటింటికీ తెలుగుదేశం

**37వ రోజు విజయవంతంగా కార్యక్రమం**

**ఇప్పటివరకు 97.32 లక్షల ఇళ్ల సందర్శన**

అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్లపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను ప్రజలకు మరింత దగ్గరగా చేర్చడం, ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలు సుకోవడం లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం-2 ఏళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 37వ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. మంగళ వారం రాష్ట్రవ్యాప్తంగా 1,52,172 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు మొత్తం 97.32లక్షల ఇళ్లను సందర్శించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రతికుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుస్తూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తున్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు అందుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాల వివరాలను తెలియజేస్తున్నారు. అదే సమ యంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా సేకరించి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండ టంతో ఈకార్యక్రమం మరింత ఉత్సాహంగా, ప్రజా భాగస్వామ్యంతో విస్తృతంగా కొనసాగుతోంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు సాధారణ ప్రజలు కూడా పెద్దఎత్తున భాగస్వామ్యం వహిస్తున్నారు.



# 2.82 కోట్ల మందికి ఎన్‌సీడీ పరీక్షలు పూర్తి

- ఇప్పటివరకు మొత్తం 59.29 లక్షల అధిక రక్తపోటు
- 48.15 లక్షల మధుమేహం కేసుల గుర్తింపు
- ఇందులో తాజా సర్వేలో కొత్తగా 11.79 లక్షల బీపీ, 10.72 లక్షల మధుమేహం కేసులుగా నమోదు
- గిరిజనుల జీవన శైలి కారణంగా అల్లూరి జిల్లాలో అత్యల్ప బీపీ, మధుమేహం కేసులు నమోదు
- వైద్య మంత్రి సత్యకుమార్‌కు సర్వే పురోగతి


అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అసాంక్రమిక వ్యాధులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌సీడీ 4.0 కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 2,82,38,795 మందికి పరీక్షలు పూర్తయ్యాయి. 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న జనాభాను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న ఈ కార్య క్రమంలో ఇప్పటి వరకు 66.05శాతం పరీక్షలు పూర్త య్యాయని వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సర్వే తాజాపురోగతి నివేదికను రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్‌బాబు మంత్రికి నివేదించారు

### అధిక రక్తపోటు, మధుమేహం కేసులు

2025 సెప్టెంబర్ 17న ప్రారంభమైన ఎన్‌సీడీ 4.0 కార్యక్రమంలో భాగంగా 2026 ఆగస్టు 31 నాటికి 3,71,86,846మందికి సర్వే పూర్తయింది. ఇది లక్ష్య జనాభాలో 86.97శాతం. సర్వే కోసం వెళ్లినప్పుడు ఇళ్లవద్ద లేకపోవడం,వలసలు వెల్లడం, మరణాలు ఇతరత్రా కారణాల వల్ల స్థానికులు అందుబాటులో లేరు. ఈ క్రమంలో రాష్ట్ర జనాభా (4,27,56,478)లో ఇప్పటివరకు 2,82,38,795 మందికి పరీక్షలు(66.05%) జరిగాయి. ఎన్‌సీడీ. 04 కింద ఆగస్టు 2026వరకు రాష్ట్రంలో మొత్తం 59. 29లక్షల వరకు రక్తపోటు కేసులు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో కొత్త బీపీ కేసులు 11.79 లక్షలు,మధుమేహ కేసులు 48.15లక్షలు ఉండ గా ఇందులో కొత్తవి 10.72లక్షలుగా గుర్తించారు.

### క్యాన్సర్ పరీక్షల వివరాలు

క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు నిర్వ హిస్తున్న పరీక్షల్లో భాగంగా క్షేత్రస్థాయిలో అనుమాని తులుగా గుర్తించిన 22,110 నోటి (ఓరల్) క్యాన్సర్, 14,822 రొమ్ము(బ్రెస్ట్) క్యాన్సర్, 18,837 గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ కేసులను తదుపరి పరీక్షలకోసం క్యాన్సర్ వైద్యవిభాగాలకు పంపించారు. తదుపరి పరీక్షల్లో 2,026 నోటి క్యాన్సర్, 3,571 రొమ్ము క్యాన్స ర్,




2,076 గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు నిర్ధారణ అయ్యాయి. ఆయా కేసులకు సకాలంలో

**అధిక రక్తపోటు నమోదైన మొదటి ఐదు జిల్లాలు**

| | | | |
|---|---|---|---|
| 1. | బాపట్ల | - | 19.65 శాతం |
| 2. | అంబేద్కర్ కోనసీమ | - | 19.45 శాతం |
| 3. | పశ్చిమగోదావరి | - | 19.05 శాతం |
| 4. | కృష్ణా | - | 17.97 శాతం |
| 5. | తూర్పుగోదావరి | - | 17.77 శాతం |

**తక్కువగా రక్తపోటు నమోదైన ఐదు జిల్లాలు**

| | | | |
|---|---|---|---|
| 1. | అల్లూరి సీతారామరాజు | - | 5.63 శాతం |
| 2. | శ్రీ సత్యసాయి | - | 8.47 శాతం |
| 3. | అన్నమయ్య | - | 9.93 శాతం |
| 4. | చిత్తూరు | - | 10.10 శాతం |
| 5. | కర్నూలు | - | 10.28 శాతం |

**మధుమేహం అధికంగా నమోదైన ఐదు జిల్లాలు**

| | | | |
|---|---|---|---|
| 1. | బాపట | - | 16.89 శాతం |
| 2. | పశ్చిమగోదావరి | - | 15.89 శాతం |
| 3. | తూర్పుగోదావరి | - | 15.23 శాతం |
| 4. | ప్రకాశం | - | 15.19 శాతం |
| 5. | కృష్ణా | - | 15.01 శాతం |

**మధుమేహం తక్కువగా నమోదైన ఐదు జిల్లాలు**

| | | | |
|---|---|---|---|
| 1. | అల్లూరి సీతారామరాజు | - | 1.51 శాతం |
| 2. | పోలవరం | - | 5.88 శాతం |
| 3. | శ్రీ సత్యసాయి | - | 6.56 శాతం |
| 4. | కర్నూలు | - | 6.86 శాతం |
| 5. | పార్వతీపురం మన్యం | - | 7.14 శాతం |

చికిత్స అందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## అల్లూరి జిల్లాలో కేసులు స్వల్పం

### మంత్రి సత్యకుమార్ యాదవ్

రాష్ట్రంలో గిరిజన జనాభా అధికంగా ఉన్న అల్లూరి సీతారామ రాజు జిల్లాలో అధిక రక్తపోటు, మధుమేహం కేసులశాతం రాష్ట్రంలోని అన్నిజిల్లాలతో పోలిస్తే అత్యల్పంగా నమోదైందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వ హిస్తున్న ఎన్‌సీడీ పరీక్షల్లో వెలువడిన గిరిజన ప్రాంతా ల్లో కనిపిం చే సంప్రదాయ జీవన విధానం, సహజ ఆహారానికి ప్రాధాన్యం,నిత్య జీవితంలో శారీరక శ్రమ వంటి అంశాలు ఈ ఆరోగ్య ఫలితాలపై ఏ మేరకు ప్రభావం చూపుతున్నాయనే విషయాన్ని శాస్త్రీయంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య కర మైన సంప్రదాయ జీవన విధానంలోని మంచి అంశా లను ప్రోత్సహించడంతోపాటు, గిరిజన ప్రాంతాల్లోనూ అసంక్రమిక వ్యాధులపై నిరంతర పరీక్షలు,అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. సర్వే కోసం ఇళ్లకువచ్చే సిబ్బందికిసహకరించి స్క్రీనింగ్ చేయించుకోవాలని ప్రజలను కోరారు. త్వరలో ఎన్సీడీ-04 సర్వే ముగుస్తుందని మంత్రి వెల్లడించారు.



# ఏపీలో ఎంఎస్ఎంఈలకు అనుకూల వాతావరణం




- స్థానిక పరిశ్రమల పటిష్టతతోనే స్వర్ణాంధ్ర లక్ష్య సాధన
- అంతర్జాతీయ మార్కెట్లతో పరిశ్రమల అనుసంధానం
- ఎస్ఐసీపీఐ సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

చెన్నై(చైతన్యరథం): ఎంఎస్ఎంఈల పటిష్టతతోనే 2047లక్ష్యాలు సాధ్యమవు తాయని ఆశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం దక్షిణ భారత చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎస్ఐసీసీఐ) 116వ వార్షిక సర్వసభ్య సమావేశం మంగళవారం చెన్నై లోని హోటల్ లీలా ప్యాలెస్‌లో జరిగింది. దక్షిణ భారతదేశంలో వ్యాపార, ఆర్థిక వ్యవస్థను బలోపేతంచేసే దిశగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఈ సమావేశంలో చర్చలు జరిపారు. సమా వేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి మాట్లాడుతూ పారిశ్రామిక వేత్త లను, యువతను ప్రోత్సహించడం ద్వారా నే సమగ్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుం దని, అందుకు ప్రభుత్వం, పారిశ్రామిక వర్గాలు సమన్వయంతో ముందుకు వెళ్లా లని పిలుపుఇచ్చారు. పారిశ్రామిక పార్కు లు, ఉమ్మడి వసతులు, ఆర్థికసాయంతో ఏపీలో ఎంఎస్ఎంఈ లకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. ఇండియా-ఈయూ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, ఎన్ఆర్ఐ వర్గాల సహకారంతో స్థానిక పరిశ్రమలను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎస్ఐసీసీఐ అధ్యక్షుడు అరుణ్ అలగప్పన్ మాట్లాడుతూ 2047 నాటి భారత వికాస లక్ష్యాలు చిన్న తరహా పరిశ్రమల ప్రగతిపైనే ఆధారపడి ఉన్నాయని తెలిపారు. తమిళనాడు ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాల సాధనలో చిన్న పరిశ్రమలే కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనం తరం విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మద్రాస్ యూనివర్సిటీ, అన్నామలై యూనివర్సిటీ, లయోలా ఇన్‌స్టిట్యూట్, త్యాగరాజ కాలేజ్, భారతిదాసన్ యూనివర్సిటీ విద్యార్థులకు మంత్రి పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ఎస్ఐసీసీఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎన్.శివశంకర్, ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# ఏపీలో సర్ గడువు పొడిగింపు

## కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం

## షెడ్యూల్‌ను గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం గడువు పొడిగించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి చేసిన అభ్య ర్థన మేరకు ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో కీలక మార్పులు చేసింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు సెప్టెంబరు 10వతేదీ వరకు అవకాశం కల్పించింది. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యం తరాలు ఉన్నా, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోయినా ఈగడువులోగా క్లెయిమ్‌లు,అభ్యంతరాలు దాఖలు చేయ వచ్చని అధికారులు తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించేందుకు అక్టోబరు 5వరకు గడువుఇచ్చినట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన అనంత రం అక్టోబరు 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఈ తేదీలు మారాయి. సవరించిన ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను వెంటనే రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించాలని కేంద్రఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే షెడ్యూల్‌లో చేసిన మార్పులపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి సూచించింది. ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. పేరులో తప్పులు, చిరు నామా మార్పులులేదా ఇతర వివరాల్లో సమస్యలు ఉంటే నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించి సవరించుకోవచ్చని పేర్కొన్నారు.



# గోదావరి తీర గ్రామాలకు రూ.100 కోట్లు

### మంజూరు చేయించిన పవన్‌కళ్యాణ్

### రోడ్లు, తాగునీటి సౌకర్యాలకు నిధులు



అమరావతి(చైతన్యరథం): 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' అనే థీమ్‌తో గోదావరి నది పరివాహక ప్రాంతంలోని గ్రామాల్లో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ముందుకు తీసుకెళుతున్నారు. గోదావరిపుష్కరాల సందర్భంగా మూడుజిల్లాల పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖల ద్వారా రూ.100కోట్ల నిధులను విడుదల చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి(ఏపీపీసీబీ) ద్వారా విడుదల చేసిన రూ.100కోట్లకు ఇవి అదనం. ఈ నిధులతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ,పశ్చిమ గోదావరి, పోలవరం ప్రాంతాల పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో రూ.90కోట్లతో 111 పనులను చేపట్టనున్నారు. వీటి ద్వారా సుమారు 141 కిలోమీటర్ల మేర సీసీ, బీటీ రహదారుల నిర్మాణం చేపడతారు. రూ.10కోట్లతో పుష్కరాలకు వచ్చే భక్తులకు రక్షిత తాగునీటి సదుపాయాలు కల్పించనున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని రాజోలు, పి.గన్నవరం, రామచంద్రపురం, రంపచోడవరం, ఆచంట, నరసాపురం, పాలకొల్లు తదితర నియోజకవర్గాల్లో గ్రామాల నుంచి పుష్కర ఘాట్లకు వెళ్లే మార్గాల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అవసరమైన చోట గ్రామాల్లో అంతర్గత రహదారులను కూడా అభివృద్ధి చేయనున్నారు. గోదావరి పుష్కరాలను కేవలం రాజమహేంద్రవరం వంటి ప్రధాన కేంద్రాలకే పరిమితం చేయకుండా పవిత్ర నదీ పరివాహక ప్రాంతంలోని ప్రతి గ్రామంలో భక్తులు పుష్కర స్నానాలు, పూజలు, పితృదేవతలకు తర్పణాలు నిర్వహించుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నారు. గ్రామీణ రహదారులతోపాటు ప్రతి పుష్కర ఘాట్‌లో రక్షిత తాగునీటి సరఫరా బాధ్యతలను కూడా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ద్వారా చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### సంక్షేమానికి అసలైన అర్థం

# కూటమి పాలన



- నాడు అన్న క్యాంటీన్లు మూసి పేదల పొట్టకొట్టారు
- నేడు చంద్రన్న రూ.5కే పేదల ఆకలి తీర్చుతున్నారు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- అన్న క్యాంటీన్‌లో భోజనం చేసిన మంత్రి

కొండపి(చైతన్యరథం): రాష్ట్రంలో పేదలు, నిరుపేదలు, దినసరి కూలీలు సామాన్య ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం రూ.5 లకే రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించారని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మంగళవారం సింగరాయకొండ అన్న క్యాంటీన్‌ను మంత్రి ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో నిర్వహణ తీరును పరిశీలించారు. సాధారణ ప్రజలతో కలిసి క్యూలైన్‌లో నిలబడి రూ. 5 చెల్లించి భోజనం టోకెన్ తీసుకున్నారు. అనంతరం అక్కడే కూర్చొని భోజనం చేశారు. భోజనం అత్యంత రుచికరంగా, పౌష్టికంగా ఉందంటూ ఆహార నాణ్యతకు కితాబిచ్చారు. క్యాంటీన్ లోపల, డైనింగ్ హాల్‌తో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు కూడా చాలా శుభ్రంగా ఉండటం గమనించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృహత్తర యజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రజలు తమ ఇళ్లలో జరుపుకునే పుట్టినరోజులు, పెళ్లిరోజులు, కుటుంబసభ్యుల జ్ఞాపకార్థ వేడుకలు లేదా ఇతర శుభకార్యాల సందర్భాలలో అన్న క్యాంటీన్లలో పేదలకు భోజన దాతలుగా ముందుకు రావాలని ఆత్మీయ పిలుపునిచ్చారు.

# పేదల ఆరోగ్యం, వైద్యానికి పెద్దపీట

- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- సింగరాయకొండ ప్రభుత్వ వైద్యశాలలో పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం ప్రారంభం



కొండపి(చైతన్యరథం): పేదల ఆరోగ్యం, వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని మంత్రి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. నియోజకవర్గ పరిధిలోని సింగరాయకొండ, మర్రిపూడి మండలాలకు ఈ ఆధునిక హెల్త్ యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే సింగరాయకొండలో నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, త్వరలోనే మర్రిపూడి మండలంలో కూడా భవనాన్ని ప్రారంభించి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలను చెంతకే చేర్చడంలో ఈ బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. స్థానికంగానే రక్త, మూత్ర పరీక్షలు సహా పలు కీలకమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించేందుకు అవసరమైన ల్యాబ్ సదుపాయాలు ఈ యూనిట్ ద్వారా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అనంతరం మంత్రి స్థానిక ఉన్నత శ్రేణి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో ఈ ఆసుపత్రి 30 పడకల స్థాయితో ప్రజలకు మెరుగైన సేవలు అందించిందని, అయితే గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దీని స్థాయిని తగ్గించి ఆసుపత్రిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఆసుపత్రిలోని కొన్ని విభాగాలు, గదులు నిరుపయోగంగా మారడంపై త్వరలోనే తగిన మరమ్మతులు చేపట్టి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం - 1ను పరిశీలించారు.

## కలెక్టర్లకు రెడ్‌క్రాస్ అవార్డులు గవర్నర్ చేతులమీదుగా అందజేత




విజయవాడ(చైతన్యరథం): ఏపీ గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షుడు జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఐఆర్‌సీఎస్ 2024-25 వార్షిక సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. బాపట్ల, కృష్ణా, నెల్లూరు, కాకినాడ, పశ్చిమగోదావరి, నంద్యాల, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లకు రెడ్ క్రాస్ అవార్డులను అందజేశారు. రెడ్ క్రాస్లో వివిధ ప్రధాన మానవతా సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు వనరులను సమీకరించడంలో విశిష్ట సహకారం అందించినందుకు జిల్లా కలెక్టర్లను, రెడ్ క్రాస్ అవార్డులు పొందిన ఇతర సంస్థలను, అధికారులను గవర్నర్ అభినందించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, నంద్యాల, పల్నాడు, తిరుపతి, అంబేద్కర్ కోనసీమ ఇంకా పశ్చిమ గోదావరి మొదలగు ఏడు జిల్లాల పరిధిలో మూడేళ్లుగా రూ.8.50 కోట్లతో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారి సహకారంతో 'మీ ఇంటికి మీ డాక్టర్ పథకం కింద 5 లక్షల కుటుంబాలను దత్తత తీసుకుని రెడ్ క్రాస్ చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలు/ విశ్వవిద్యాలయాలలో యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, అకడమిక్ పాఠ్యాంశాల్లో రెడ్ క్రాస్ను అనుసంధానం చేయాలని సూచించారు. యూత్ రెడ్‌క్రాస్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచేందుకు జిల్లా కలెక్టర్ల సహయాన్ని తీసుకోవాలని రాష్ట్రంలోని రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లను కోరారు.

# కర్నూలులో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు

- వైద్య రంగంలో కీలక ముందడుగు
- జీవనదాన్‌తో విజయవంతం: మంత్రి టీజీ భరత్



కర్నూలు(చైతన్యరథం): జిల్లాలో తొలిసారిగా లివర్, కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతమయ్యాయని మంత్రి టీజీ భరత్ తెలిపారు. గౌరిగోపాల్ హాస్పిటల్- టీఎక్స్ హాస్పిటల్ సంయుక్తంగా అరుదైన ఘనతను సొంతం చేసుకుందన్నారు. జీవనదాన్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయని తెలిపారు. 67ఏళ్ల అశోక్‌కు లివర్ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందని,అలాగే 26 ఏళ్ల షేక్ జబీ ఉల్లాకు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశారని వివరించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణుల వైద్య బృందం సమన్వయంతో శస్త్రచికిత్సలు పూర్తైనట్లు వెల్లడించారు. దాదాపు 20 గంటల పాటు శ్రమించి అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో మాత్రమే జరిగే ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు ఇప్పుడు కర్నూలులో జరగడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. కర్నూలులో ఈ అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరగడం వైద్య రంగంలో కీలక ముందడుగుగా అభివర్ణించారు. రాయలసీమలో ఇలాంటి అత్యాధునిక,క్లిష్టమైన శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. ప్రస్తుతం ఇద్దరు రోగులు ఆరోగ్యంగా ఉన్నారని... వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. బ్రెయిన్ డెడ్ పేషెంట్ కుటుంబ సభ్యులు ముందుకొచ్చి అవయవాలు దానం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. అవయవ దానం ద్వారా మరి కొందరికి కొత్త జీవితాన్ని అందించడం గొప్ప మానవతా సేవగా చెప్పుకొచ్చారు. కర్నూలులోనే అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకు రావడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కర్నూలు వైద్య రంగంలో ఈ విజయం కొత్త నమ్మకాన్ని, భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు.



## మూడు దశాబ్దాల కల నిజం చేసిన

# అపర భగీరథుడు చంద్రన్న

- టీడీపీ హయాంలో అన్ని పనులు పూర్తి
- వెలిగొండలో జగన్ పాత్ర నామమాత్రం.. క్రెడిట్ చోరీ అంటూ రాద్ధాంతం చేస్తున్నారు
- నిర్వాసితులకు నయాపైసా ఇవ్వని మోసగాడు
- ఐదేళ్లలో చేసిన ఖర్చు రూ.850 కోట్లు మాత్రమే
- పనులు పూర్తికాకుండానే ప్రాజెక్టు ప్రారంభించారు
- ఇప్పుడు తండ్రి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు
- ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): పశ్చిమ ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు సాకారమవుతుంటే చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, ఆత్మకూరు, ఉదయగిరి వంటి కరవు ప్రాంతాల ప్రజలు ఐదారు దశాబ్దాలుగా సాగు, తాగునీటి కోసం ఎదురుచూశారు. కనీస వర్షపాతం కూడా లేని ఈ ప్రాంతానికి శ్రీశైలం నుంచి జలాలు తరలించేందుకు నాడు ఎన్టీఆర్ 1984లో కమిటీ వేసి సుమారు రూ.684 కోట్ల అంచనా వ్యయంతో తొలి జీవో ఇచ్చి పునాది వేశారు. ఆతర్వాత నేదురు మల్లి జనార్దనరెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు కూడా వీటికి సంబంధించి కొంత కదలిక అనేది ఈ ప్రాజెక్టు పైన జరిగింది. మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత 1996 మార్చి 5న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్, కేంద్ర పర్యావరణ-అటవీ శాఖల నుంచి అత్యంత కీలకమైన అనుమతులు సాధించి నల్లమల కొండలను తొలిచి సొరంగాల పనులను ముందుకు నడిపించారు. వెలిగొండ ప్రాజెక్టు ఆలోచన, రూపకల్పన, అమలులో జగన్ పాత్ర 'కంటికి కనిపించని నల్లపూస' వంటిది. ప్రాజెక్టు పూర్తయి ప్రజల కష్టాలు తీరుతుంటే ఆ ప్రాంతంలో తన రాజకీయ పబ్బం గడవదనే ఆక్రోశం తోనే ఆయన 'క్రెడిట్ చోరీ'అంటూ శవ రాజకీయాలు చేస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితోనే వెలి గొండ సాకారమైందని, ఇకనైనా జగన్ అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

### ప్రాజెక్టును నాశనం చేసి జాతికి అంకితమంటూ ప్రగల్భాలు

వెలిగొండ ప్రాజెక్టును శరవేగంగా ముందుకు తీసుకెళ్లింది తెలుగుదేశం ప్రభుత్వమైతే.. గత ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించి కేవలం ఎన్నికల కోసం హడావుడిగా జాతికి అంకితం పేరిట జగన్‌రెడ్డి పెద్ద నాటకమాడారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాటి నీటి పారుదల శాఖ మంత్రులు స్వర్గీయ కోడెల శివప్రసాదరావు, తుమ్మల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో వెలిగొండ పనులకు అవస రమైన ప్రారంభ కార్యక్రమాలు శరవేగంగా జరిగాయని వివరించారు. 2014 విభజన చట్టంలో తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు - నగరిలతోపాటు వెలిగొండ ప్రాజెక్టును నోటిఫై చేయించి ప్రాధాన్యత కల్పించారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో 550 అడుగులు దాటిన తర్వాత కొల్లం వాగు నుంచి నీరు టన్నెల్స్‌లోకి చేరేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేశారు. చంద్రబాబు హయాంలోనే టన్నెల్-1లో ఏకంగా 17.8 కిలోమీటర్లు, టన్నెల్-2లో 11.2 కిలోమీటర్ల మేర సొరంగాల తవ్వకం పనులను పూర్తి చేశారని వివరించారు.

### కాంక్రీట్ వాల్స్, బ్రిడ్జిలు, లైనింగ్ పనులను గాలికొదిలారు

వైసీపీ పాలనలో ఐదేళ్ల కాలంలో ప్రాజెక్టుకు ఖర్చు చేసింది కేవలం రూ.850 కోట్లు మాత్రమే. ఇందులో పూర్తయింది అర కిలోమీటరు లోపు బెంచింగ్ వర్క్, కేవలం 406 మీటర్ల లైనింగ్ మాత్రమే. తీగలలేరు, గొట్టిపడియ కాలువలు, మెయిన్ కెనాల్, ఫీడర్ ఛానల్స్‌కు సంబంధించిన కాంక్రీట్ వాల్స్, బ్రిడ్జిలు, లైనింగ్ పనులను గాలి కొదిలేశారు. కొల్లం వాగు వద్ద పేరుకుపోయిన 4 లక్షల టన్నుల (1.60 లక్షల క్యూబిక్ మీటర్ల) మట్టిని తొలగిం చలేదు. అక్కడ



వేయాల్సిన 36,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులను కనీసం ముట్టుకోలేదు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఇరుక్కు పోయి కాంట్రాక్టరు కోర్టుకెళ్లినా పట్టించుకోకుండా టన్నెల్-2 పూర్తికాకుండానే 2024 ఫిబ్రవరిలో కేవలం ఓ పైలాన్ నిర్మించి ప్రాజెక్ట్ పూర్తయి పోయిందంటూ జాతికి అంకితమిచ్చినట్లు పచ్చి మోసం చేశారు. 11 గ్రామాలు, 7,555 ముంపు కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, భూసేకరణ కోసం రూ.1400 కోట్ల అంచ నా వ్యయానికి రూ.1300 కోట్ల జీవో తెచ్చి కనీసం రూ.100 కూడా బాధితుల చేతిలో పెట్టని ఘోరమైన మోసానికి పాల్పడ్డారు. ప్రాజెక్టు పనులను పూర్తిగా తొక్కిపెట్టి నిర్వాసితులను నిలువునా ముంచిన జగన్‌రెడ్డికి నేడు వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని హితవుపలికారు.

### కూటమి పాలనలో 45 రోజుల్లోనే పరిహారం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 45 రోజుల్లోనే వెలిగొండ నిర్వాసితులకు పరిహారం అందించి ప్రాజెక్టును పట్టాలెక్కించింది. ఇది చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి క్రెడిట్ చోరీ కోసం అర్రులు చాస్తున్నారు. గత ప్రభుత్వం పైసా ఇవ్వకుండా గాలికొదిలేసిన నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం వచ్చిన 45 రోజుల్లోనే మూడు విడతలుగా సుమారు రూ.903 కోట్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీని నేరుగా అందించింది. ఫీడర్ కాలువ నుంచి నల్లమల సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తుంటే 60-70 వేల మంది రైతులు, మహిళలు నీటిని ముద్దాడి ఆనందోత్సా హాల్లో మునిగితేలారు. 30 మండలాల్లోని దాదాపు 30 లక్షల మందికి తాగునీరు, 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా మార్గం సుగమమైందని తెలిపారు.

### అసంపూర్తి పనులతో జగన్‌రెడ్డి పచ్చి మోసం


వెలిగొండ ప్రాజెక్టును దారుణంగా నాశనం చేసి అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టాలని జగన్‌రెడ్డి చూస్తున్నారు. కొల్లం వాగు అడ్డుగా ఉన్న మట్టి దిబ్బలు తీయకుండా, టన్నెల్ లైనింగ్ పూర్తి చేయకుండా, చుక్క నీరు కూడా చూడకుండా కేవలం ఎన్నికల కోసం 2024 ఫిబ్రవరిలో హడావుడిగా ప్రాజెక్టును ఎలా జాతికి అంకితం చేశారో జగన్ సమాధానం చెప్పాలి. నిర్వాసితులకు నయాపైసా ఇవ్వని జగన్ పాపాన్ని కడిగేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిహారం అందించింది. టన్నెల్‌లో ఇరుక్కుపోయిన టీబీఎం మిషన్ వివాదాన్ని కోర్టు పరిధి నుంచి బయటకు తెచ్చి కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి జగన్ పెట్టిపోయిన రూ.140 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వమే చెల్లించి పనుల ను కొలిక్కి తెచ్చింది. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంటే ఓర్వలేక జగన్, ఆయన అనుయాయులు చేస్తున్న చిదత్ల భజనను, అరుపులను రాష్ట్ర ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని మండిపడ్డారు.

### వెలిగొండలో జగన్ పాత్ర పదో వంతు మాత్రమే..

1984 నుంచి నేటి వరకు వెలిగొండ ప్రాజెక్టు కోసం సుమారు రూ.8,000 కోట్లు ఖర్చయితే, జగన్ తన ఐదేళ్ల పాలనలో ఖర్చు పెట్టింది కేవలం రూ.850 కోట్లు (పదో వంతు) మాత్రమే. ఆ ఖర్చు పెట్టిన సొమ్ముతో కూడా 'ఫలానా పని పూర్తయింది' అని చెప్పుకోవడానికి ఒక్క ప్రధాన పని పూర్తి చేయలేదు. కరణం గారి 61 ఆవుల కథలో 'కుంటి ఆవు' చందంగా తయారైన జగన్ కేతిగాడి వేషాలు, పనికిమాలిన ఆరాటాలు మానుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రూ.4,196 కోట్ల వ్యయంతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో భాగంగా అనకాపల్లి సమీపంలోని తుని అక్విడెక్ట్ వద్ద గోదావరి జలాలకు జలహారతి ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. భవిష్యత్తులో దీనిని విజయనగరం వరకు విస్తరించి వంశధార-నాగావళి నదుల అనుసంధానానికి బాటలు వేస్తాం. వెలిగొండ మొదటి విడత ద్వారా ప్రస్తుతం 10.4 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు తరలిస్తున్నాం. రాబోయే రెండేళ్లలో మరో రూ.2,000కోట్లు వెచ్చించి ప్రధాన కాలువ పనులను కడప వరకు పూర్తిచేస్తాం. ప్రాజెక్టు పూర్తిగా సిద్ధమయ్యే నాటికి మొత్తం 4,47,000 ఎకరాలకు సాగు నీరు, భవిష్యత్ జనాభాతో కలిపి దాదాపు 25 లక్షల మంది ప్రజానీకానికి స్వచ్ఛమైన తాగునీరు అందుతుంది. రాష్ట్రవ్యాప్తంగా నదుల అనుసంధానం, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా పచ్చదనం నింపేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు. జగన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.


# ఏపీకి భారీ డిజిటల్ ప్రాజెక్ట్

- విశాఖ కేంద్రంగా సముద్ర కేబుల్ వ్యవస్థ
- ముంబై, చెన్నై తర్వాత అతిపెద్ద ల్యాండింగ్ హబ్



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించ నుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నా యి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తోపాటు ఏఐ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్‌స్టార్మ్, సింగ్‌టెల్ భాగ స్వామ్యంతో సుమారు 3,600 కిలో మీటర్ల పొడవైన I-2SEA సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్-లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. మరిలీ పట్నం-హైదరాబాద్-ముంబై, చెన్నై-హైదరాబాద్-ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖ పట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా-ఇండియా కనెక్ట్' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయ నుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్-హంగ్రీ ఏఐ మోడల్స్ కంటే ఏఐ ఇన్ఫరెన్సింగ్, క్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ ఫెసిలిటీ లో పునరుత్పాదక విద్యుత్, ఎయిర్ కూలింగ్ టెక్నాలజీలను గూగుల్ ఉప యోగించుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న రాజకీయ అశాంతి నేపథ్యంలో సురక్షిత డిజిటల్ కారిడార్‌గా భారత తూర్పు తీరం రూపుదిద్దుకోనుంది.

# తిరుపతి విమాన వేళల్లో మార్పులు




తిరుపతి(చైతన్యరథం): తిరుపతి విమానాశ్రయం నుంచి నడిచే పలు విమాన సర్వీసుల వేళల్లో మార్పులు చేసినట్లు అధికా రులు వెల్లడించారు. అవి సెప్టెంబరు 1 నుంచి అమలులోకి వచ్చాయని వివరించారు.

### ఇండిగో సర్వీసుల వివరాలు


- హైదరాబాద్ - తిరుపతి: ఉదయం 7:20కి వచ్చి.. తిరిగి 8:00 గంటలకు బయలుదేరుతుంది.
- హైదరాబాద్ - తిరుపతి: ఉదయం 11:15కి వచ్చి..తిరిగి 11:45 గంటలకు బయలుదేరుతుంది.
- హైదరాబాద్ - తిరుపతి: మధ్యాహ్నం 1:50కి వచ్చి..తిరిగి 2:30 గంటలకు బయలుదేరుతుంది.
- విశాఖపట్నం - తిరుపతి: మధ్యాహ్నం 3:30కి వచ్చి.. తిరిగి సాయంత్రం 4:00 గంటలకు బయలుదేరుతుంది.
- ఢిల్లీ - తిరుపతి: సాయంత్రం 6:25కి వచ్చి..తిరిగి రాత్రి 7:05 గంటలకు బయలుదేరుతుంది.
- హైదరాబాద్ - తిరుపతి: రాత్రి 8:20కి వచ్చి..తిరిగి రాత్రి 9:00 గంటలకు బయలుదేరుతుంది.

### స్టార్ ఎయిర్‌లైన్స్ సర్వీస్

- శివమొగ్గ - తిరుపతి: మధ్యాహ్నం 12:20కి వచ్చి ..తిరిగి సాయంత్రం 6:00 గంటలకు హైదరాబాద్‌కు బయలు దేరుతుంది.

### ఎయిర్ ఇండియా సర్వీస్

- హైదరాబాద్ - తిరుపతి: సాయంత్రం 5:10కి వచ్చి.. తిరిగి సాయంత్రం 6:00 గంటలకు బయలుదేరుతుంది.



# ఉత్తరాంధ్రకు ఉరకలేస్తున్న గోదావరి జలాలు



కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

ఆంధ్రుల జీవనాడి పోలవరం పురోగమిస్తోంది. సీఎం చంద్రబాబు సంకల్పంతో నిర్మితమవుతున్న ఈ బహుళార్థ సాధక ప్రాజెక్టు కొన్ని నెలల్లోనే పూర్తవ్వబోతోంది. అందులో భాగంగా నేడు పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు సాగునీటిని అందించే బృహత్తర కార్యక్రమం ఆవిష్కృతం కాబోతోంది. గత ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం ప్రాణం పోసింది. రెండేళ్ల పాలనలో సుమారు 15 శాతం పనులు పూర్తి చేసి ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం పునరుజ్జీవంపోసింది. మార్చి 2027 నాటిని తొలి దశ నిర్మాణం పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు గోదావరి జలాల ఫలాలను సీఎం చంద్రబాబు అందించబోతున్నారు.

## 2014-19 మధ్య పురోగతి

రాష్ట్ర విభజన తర్వాత తీవ్ర ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం పోలవరాన్ని అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 31 సార్లు ప్రాజెక్టు సైట్‌ను సందర్శించి 104 సమీక్షా సమావేశాలు నిర్వ హించి ప్రతి సోమవారాన్ని 'పోలవరం దే'గా మార్చి పనులను నిశితంగా పర్యవేక్షించారు. ఈ ఐదేళ్లలో మొత్తం సివిల్ పనులు 71.93 శాతం పూర్తయ్యాయి. డయాఫ్రం వాల్‌ను కేవలం 414 రోజుల్లో పూర్తి చేశారు. కాఫర్ డ్యామ్‌ల జెట్ గ్రౌటింగ్ 100 శాతం పూర్తయింది. స్పిల్‌వే ఎర్త్‌వర్క్ పూర్తయి, స్పిల్‌వే కాంక్రీట్ పనులు 82 శాతం, 48 రేడియల్ గేట్లు పూర్తిగా తయార య్యాయి. పవర్ హౌస్ ఫౌండేషన్ తవ్వకం 80 శాతం, స్పిల్ ఛానల్ పనులు 75 శాతం పురోగతి సాధించాయి. ఈసీఆర్ఎఫ్ పనులు ప్రారంభమయ్యాయి. కుడి ప్రధాన కాలువ దాదాపు పూర్తయి, ఎడమ ప్రధాన కాలువలో కూడా భారీ పురోగతి నమోదైంది. ఒకేరోజు 32,315 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. ఈ కాలంలో మొత్తం రూ. 11,762.47 కోట్లు ఖర్చు కాగా, కేంద్రం నుంచి రూ.6,764 కోట్ల రీయింబర్స్‌మెంట్ అందింది. 2019 మే నాటికి మొత్తం పనుల పురోగతి 71.93 శాతానికి చేరుకుంది. ఇది ప్రాజెక్టు చరిత్రలో అత్యంత వేగవంతమైన దశగా నిలిచింది.

## 2019-24 మధ్య తిరోగమనం దిశగా ప్రాజెక్ట్

చంద్రబాబు ప్రభుత్వం 2019లో కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయి ఆ ఫలాలు రైతులకు, ప్రజలకు అందేవి. వేల కోట్ల విలువైన పంట సంపద సృష్టించేది. ఎల్‌నినో ప్రభావ తీవ్రత తగ్గేది. కానీ ప్రభుత్వం మారిన వెంటనే పోలవరం పనులు నిలిచిపోయాయి. పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఏజెన్సీని మార్చవద్దని సూచనలు ఉన్నా పట్టించుకోలేదు. పాత కాంట్రాక్టర్ ను తొలగించి కొత్త ఏజెన్సీ నియామకంలో భారీ జాప్యం జరిగి దాదాపు 17 నెలల పాటు నిర్మాణ ఏజెన్సీ లేకుండా పోయింది. ఫలితంగా డయాఫ్రం వాల్ తీవ్రంగా దెబ్బతింది. కాఫర్ డ్యామ్‌ల లో భారీ లీకేజీలు ఏర్పడ్డాయి. గైడ్ బండ్ కుంగిపోయింది. నిర్మా ణ ప్రాంతంలో లోతైన గుంతలు ఏర్పడ్డాయి. ఐఐటీ హైదరాబాద్ నివేదికలో ప్రణాళికా లోపాలు, ఏజెన్సీ మార్పులు, ఆలస్యాల వల్ల ప్రాజెక్టు వ్యయం విపరీతంగా పెరిగిందని వైసీపీ తప్పుడు నిర్ణయాలను ఎండగట్టింది. వైసీపీ హయాంలో రూ.4,167 కోట్లు ఖర్చు చేస్తే... రూ.3,385 కోట్ల కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం, వైబ్రో కాంపాక్షన్, కాఫర్ డ్యామ్ మరమ్మతులు, గుంత ల పూడ్చివేత వంటి పనులకు సుమారు రూ.2,745 కోట్ల అదనపు భారం పడింది. విద్యుత్ ఉత్పత్తి ఆలస్యం వల్ల సుమారు రూ.4,000 కోట్లు, సాగు-పరిశ్రమలు-ఆక్వా రంగాల్లో ఆదా యంగా వచ్చే రూ.17,575 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. 2019లో చంద్రబాబు ప్రభుత్వం ఓడిపోవడం, జగన్‌రెడ్డి సీఎం కావడంతో రాష్ట్ర ప్రభుత్వంపై సాగునీటి రంగంపై రూ.23,538 కోట్ల నష్టం వాటిల్లింది.

## 2024-26 పరుగులు పెడుతున్న పోలవరం పనులు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి తొలి పర్యటన పోలవరానికే జరిగింది. ూా అంటే అమరావతి...ూ అంటే పోలవరం" అంటూ ప్రాజెక్టుకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చారు. సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం అంతర్జాతీయ నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి ూఖీ౯ వంటి అంతర్జాతీయ కన్సల్టెన్సీ సేవలు వినియోగించారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్ స్థానంలో కొత్త సమాంతర డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టారు. 2025 జనవరి 18న రూ.990 కోట్లతో ప్రారంభించిన ఈ పని 2026 ఏప్రిల్ 2న పూర్తయింది. ఈసీఆర్ఎఫ్ పనులు వేగంగా కొనసాగుతూ, హెడ్‌వర్క్స్ మళ్లీ పూర్తి వేగంతో సాగుతున్నాయి. కేంద్ర క్యాబినెట్ 2024 ఆగస్టు 8న రూ.30,436.95 కోట్ల సవరించిన వ్యయ అంచనాకు ఆమోదం తెలపడంతో రూ. 12,157.53 కోట్ల రీయింబర్స్‌మెంట్‌కు మార్గం సుగమమైంది. రెండేళ్లలోనే రూ.8,323 కోట్లు ఖర్చు చేశారు. హెడ్‌వర్క్స్, కుడి కాలువ, ఎడమ కాలువ, భూసేకరణ, ఆర్అండ్ఆర్ కలిపి రూ.2,644.57 కోట్ల బిల్లులు చెల్లించారు. నిర్వాసితులకు రూ.2,250 కోట్లు పరిహారం అందించారు. 2027 మార్చి నాటికి 41.15 మీటర్లకు నిర్మించే తొలిదశ పనులు పూర్తి చేయ డమే ప్రభుత్వ లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. రెండో దశ 45.72 మీటర్ల నిర్మాణానికి రూ.రూ.30,436.95 కోట్లకు కేంద్రం ఆమోదం తెలిపింది.

## ఎడమ కాలువతో ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

పోలవరం రిజర్వాయర్ నుంచి తూర్పుగోదావరి, విశాఖ పట్నం జిల్లాలకు 23.44 టీఎంసీల నీటిని మళ్లించే పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణం శరవేగంగా పూర్తవుతోంది. ప్రస్తుతం 87% పనులు పూర్తయ్యాయి. ఏలేరు సైఫన్, పంపా-తాండవ-వరాహ అక్విడెక్ట్‌లు, కొండ తవ్వకాలు, డీసిల్టింగ్ వంటి సమస్యలను అధిగమించి పనులు పూర్తి చేశారు. 2026 సెప్టెంబ రు 2న పాయకరావుపేట వద్ద జలహారతి కార్యక్రమం ద్వారా సీఎం చంద్రబాబు 5 వేల క్యూసెక్కుల సాగునీటిని ఉత్తరాంధ్రకు విడుదల చేయబోతున్నారు. ఈ నీటి విడుదలతో 2.87 లక్షల ఎకరాల సాగు, 433 గ్రామాలకు సుమారు 9.23 లక్షల మందికి తాగునీరు, 110 ట్యాంకులు నింపడం జరుగుతుంది. ఎల్ఎంసీ పూర్తయితే బాబు జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా విశాఖ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ఎత్తైన ప్రాంతాల్లో 8 లక్షల ఎకరాలకు సాగునీరు అంది ఉత్తరాంధ్ర అభివృద్ధికి శాశ్వత పరిష్కారం లభించబోతోంది.



2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

# అసత్యాల వేళ... వాస్తవాల వేదిక

## రాజకీయ విమర్శలకే కాదు... ప్రజా శ్రేయస్సుకూ శ్రీరామరక్ష

## @FactCheckAPGov ద్వారా తప్పుడు ప్రచారానికి అడ్డుకట్ట

సామాజిక మాధ్యమాల కాలంలో ఒక వార్త నిజమా, అబద్ధమా అని తెలుసుకునేలోపే అది లక్షల మందికి చేరిపోతోంది. పాత వీడియోకు కొత్త తేదీ జోడించడం, మరో రాష్ట్రంలో జరిగిన ఘటనను ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్టు చూపించడం, ప్రభుత్వ ఉత్తర్వులోని ఒక భాగాన్ని మాత్రమే తీసుకుని అర్థాన్ని మార్చడం, ఇంకా ప్రారంభ దశలో ఉన్న అంశాన్ని పూర్తయిన వైఫల్యంగా చిత్రీకరించడం... ఇలాంటి ప్రచారం ప్రజల్లో అనవసరమైన భయం, అనుమానం, గందరగోళాన్ని సృష్టిస్తోంది.




2024 జూన్ 20 నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక ఫ్యాక్ట్ చెక్ వేదిక @FactCheckAPGov పనితీరును పరిశీలిస్తే... ఈ సమస్యను ప్రభుత్వం కేవలం రాజకీయ విమర్శగా తీసుకోలేదని స్పష్టమవుతోంది. ప్రజలకు సంబంధించిన ప్రతి ముఖ్యమైన అంశంపై ఆరోపణ వచ్చినప్పుడు సంబంధిత శాఖ నుంచి సమాచారం సేకరించి, తేదీలు, అధికారిక రికార్డులు, వీడియోల అసలు మూలాలు, లబ్ధిదారుల వివరాలు, ప్రాజెక్టుల పురోగతి గణాంకాలతో వివరణ ఇచ్చే ప్రయత్నం జరిగింది.

ఇది విమర్శలను అణచివేయడానికి ఏర్పాటు చేసిన వేదికగా కాకుండా, "ప్రచారంలో వినిపిస్తున్నది ఏమిటి? ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నది ఏమిటి?" అనే రెండు అంశాలను ప్రజల ముందుంచే వ్యవస్థగా పనిచేసింది.

### బాధ్యతలు స్వీకరించిన తొలి రోజుల నుంచే అపోహలపై స్పందన

కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పోలవరం ప్రాజెక్టుపై రకరకాల వాదనలు మొదలయ్యాయి. దీనిపై ఫ్యాక్ట్ చెక్ విభాగం గతంలో జరిగిన పనులు, ఖర్చు, భౌతిక పురోగతిని సంవత్సరాలవారీగా ప్రజల ముందుంచింది. 2019కు ముందు రూ.11,537 కోట్ల వ్యయంతో సుమారు 72 శాతం పనులు జరిగాయని, 2019–24 మధ్య దాదాపు రూ.5వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ అదనపు పురోగతి నాలుగు శాతం పరిధిలోనే ఉందని అధికారిక పోస్టులో వివరించింది. రాజకీయ నినాదానికి బదులుగా ప్రాజెక్టు పురోగతిని సంఖ్యలతో చర్చలోకి తీసుకురావడం ఈ ఫ్యాక్ట్ చెక్ ప్రత్యేకత.

ప్రజా వేదిక నిర్మాణానికి భారీగా ఖర్చు చేశారనే ప్రచారంపైనా జీవోలు, శాఖల రికార్డులను చూపిస్తూ ప్రభుత్వం స్పందించింది. నిర్మాణ వ్యయం రూ.90 లక్షలని, సంబంధిత నిధుల విడుదలకు సంబంధించిన 2017 ప్రభుత్వ ఉత్తర్వును ప్రస్తావించింది. ఆరోపణకు ప్రతిగా మరో రాజకీయ వ్యాఖ్య చేయకుండా, ఏ శాఖ నుంచి ఎంత మొత్తం విడుదలైందనే వివరాలను ప్రజల ముందుంచింది.

### విజయవాడ వరదల సమయంలో...

2024 సెప్టెంబరులో విజయవాడను వరదలు తీవ్రంగా ప్రభావితం చేసిన సమయంలో సహాయక చర్యలతో పాటు తప్పుడు సమాచారం కూడా వేగంగా వ్యాపించింది. ముఖ్యమంత్రి నివాసాన్ని కాపాడేందుకు లేదా కరకట్ట భద్రత కోసం బుడమేరు గేట్లు తెరిచారనే ఆరోపణ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. దీనిపై @FactCheckAPGov స్పందిస్తూ ఆ వాదన అర్థరహితమని పేర్కొంది. నీటి ప్రవాహం, బుడమేరు పరిస్థితి, కరకట్టకు సంబంధించిన భౌగోళిక వాస్తవాలను వివరిస్తూ వ్యక్తిగత నివాసాన్ని రక్షించేందుకు గేట్లు తెరిచారనే ప్రచారానికి ఆధారం లేదని స్పష్టం చేసింది. విపత్తు సమయంలో ప్రజల్లో కోపం, భయం పెంచే సమాచారానికి వెంటనే వివరణ ఇవ్వడం ద్వారా సహాయక చర్యలపై అపోహలు పెరగకుండా ప్రయత్నించింది.

### మరో రాష్ట్రంలో జరిగిన ఘటనను ఏపీలో జరిగినట్లు చూపితే...

గత రెండేళ్లలో ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్కువగా ఎదుర్కొన్న సమస్యల్లో ఒకటి... పాత ఫొటోలు, వీడియోలను కొత్త ఘటనలుగా ప్రచారం చేయడం. 2020లో బ్రెజిల్‌లో తీసిన ఒక ఫొటోను ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఘటనగా ప్రచారం చేస్తున్నారని గుర్తించి, దాని అసలు దేశం, సంవత్సరం వివరాలను ప్రభుత్వం వెల్లడించింది. మహారాష్ట్రలో ఒక బ్యాంకు మేనేజర్‌పై జరిగిన దాడి వీడియోను ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లుగా ప్రచారం చేయడాన్ని కూడా ఫ్యాక్ట్ చెక్ విభాగం ఖండించింది. వీడియోకు సంబంధించిన అసలు ప్రాంతాన్ని వెల్లడిస్తూ, ఇతర రాష్ట్రాల ఘటనలను ఏపీకి జోడించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఒక ఘటనకు సంబంధించిన చిత్రాలను ఆంధ్రప్రదేశ్ పోలీసులకు అన్వయిస్తూ ప్రచారం చేసిన సందర్భంలోనూ అసలు మూలాన్ని గుర్తించి ప్రజల ముందుంచింది.

### పాత విషాదాన్ని కొత్త ప్రభుత్వ ఘటనగా మార్చినప్పుడు

అంబులెన్స్ కోసం రూ.20వేలు అడగడంతో డబ్బులు లేక ఒక తండ్రి తన కుమారుడి మృతదేహాన్ని బైక్‌పై తీసుకెళ్లాడనే వీడియోను 2025లో తిరుపతిలో తాజాగా జరిగిన ఘటనగా ప్రచారం చేశారు. అయితే అది 2022లో జరిగిందని @FactCheckAPGov స్పష్టం చేసింది. పాత ఘటనను కొత్త ప్రభుత్వ కాలానికి అన్వయించి ప్రచారం చేస్తున్నారని అసలు తేదీతో వివరణ ఇచ్చింది.

### ఆరోగ్యశ్రీ నిలిచిపోయిందా?

కొత్త ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశారనే ప్రచారం జరిగినప్పుడు ఫ్యాక్ట్ చెక్ విభాగం దానిని ఖండించింది. ఆరోగ్య సేవలు కొనసాగుతున్నాయని, నగదు రహిత వైద్య సేవల పరిమితిని రూ.25 లక్షల వరకు విస్తరించిన ఎన్టీఆర్ వైద్య సేవ వ్యవస్థను అమలు చేస్తున్నట్టు అధికారికంగా వివరించింది. ఏలూరులో ఒక వ్యక్తికి బర్డ్‌ఫ్లూ సోకిందనే ప్రచారం జరిగినప్పుడు ఆ జిల్లా కలెక్టర్ స్వయంగా ఇచ్చిన వివరణను ఫ్యాక్ట్ చెక్ వేదిక ప్రజలకు అందించింది. ఒక అధికారిక జిల్లా స్థాయి ప్రకటన ద్వారా అనవసర భయాన్ని తగ్గించే ప్రయత్నం చేసింది.

### విద్యార్థులు, ఉద్యోగార్థుల్లో గందరగోళం రాకుండా...

విద్యా రంగానికి సంబంధించిన వార్తలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగార్థులపై నేరుగా ప్రభావం చూపుతాయి. అందుకే ఈ రంగంలోని అపోహలపై ఫ్యాక్ట్ చెక్ విభాగం తరచూగా స్పందించింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను రద్దు చేశారనే ప్రచారాన్ని ఖండిస్తూ విద్యా సంస్కరణలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల అభిప్రాయాలు మాత్రమే కోరామని, పరీక్షల రద్దుపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. మెగా డీఎస్సీ నియామకాలపై వచ్చిన ఆరోపణలకు నిబంధనలు, క్రీడా కోటా వర్గీకరణ, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన క్రీడల అధికారిక జాబితా వంటి వివరాలతో సమాధానం ఇచ్చింది. 'బ్రిడ్జ్' క్రీడను స్పోర్ట్స్ కోటాలో పరిగణించడం ఏకపక్ష నిర్ణయం కాదని, కేంద్ర అధికారిక జాబితాలో అది ఉన్నందున నిబంధనల ప్రకారమే తీసుకున్న నిర్ణయమని వివరించింది. నియామకాలు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా పూర్తయిన తర్వాత కూడా అపోహలు సృష్టించే ప్రచారం జరుగుతోందని మరో పోస్టులో స్పష్టం చేసింది.

2026లో 'తల్లికి వందనం' పథకం అర్హతలను కఠినతరం చేసి కొద్దిమందికే పరిమితం చేశారనే కథనానికి ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యలతో సమాధానం ఇచ్చింది. 2025–26లో 67,27,164 మంది లబ్ధిదారులు ఉండగా, 2026–27లో ఆ సంఖ్య 67,47,190కు పెరిగిందని తెలిపింది. అంటే లబ్ధిదారుల సంఖ్య తగ్గిందనే వాదనకు విరుద్ధంగా అధికారిక లెక్కలను ప్రజల ముందుంచింది.

### ఉచిత ఇసుకపై ధరలతో ఇచ్చిన వివరణ

రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలులో లేదని, ప్రజలకు ప్రయోజనం కలగట్లేదని జరిగిన ప్రచారానికి ఫ్యాక్ట్ చెక్ విభాగం ధరల నిర్మాణాన్ని వివరించింది. ఇసుకకు ధర వసూలు చేయడం లేదని, రవాణా–లోడింగ్ వంటి సేవా వ్యయాల వల్ల వినియోగదారు చెల్లించాల్సిన మొత్తం ఏర్పడుతోందని తెలిపింది. గతంలో మెట్రిక్ టన్నుకు రూ.625 వరకు పడిన ఖర్చు కొత్త విధానంలో రూ.365 పరిధికి తగ్గి, టన్నుకు సుమారు రూ.260 వరకు ఆదా అవుతోందని పేర్కొంది.

### అమరావతిపై వచ్చిన ప్రచారానికి...

అమరావతి మునిగిపోయిందని ప్రచారం చేస్తూ వేరే ప్రాంతానికి చెందిన వరద దృశ్యాలను రాజధాని ప్రాంతంగా చూపించిన సందర్భంలో, ఆ వీడియో అమరావతికి సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంభంపాడు వాగుకు సంబంధించినదని ఫ్యాక్ట్ చెక్ విభాగం గుర్తించింది. అమరావతిలో కిలోమీటరు రోడ్డు నిర్మాణానికి రూ.189 కోట్లు లేదా రూ.174.43 కోట్లు ఖర్చవుతోందనే ప్రచారంపైనా రోడ్డు పొడవు మాత్రమే కాకుండా వెడల్పు, లేన్ల సంఖ్య, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్, యుటిలిటీ డక్టులు, సైకిల్ ట్రాక్‌లు వంటి మొత్తం మౌలిక సదుపాయాల ప్యాకేజీని పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వం వివరించింది. ఒక సమగ్ర పట్టణ రహదారి ప్రాజెక్టు మొత్తం విలువను సాధారణ గ్రామీణ రోడ్డుతో పోల్చి 'కిలోమీటరు ఖర్చు'గా ప్రచారం చేయడం తప్పుదారి పట్టించేదని పేర్కొంది. ప్రభుత్వ భవనాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.20వేలుగా ఉందనే ఆరోపణకు టెండరు విలువ, నిర్మాణ విస్తీర్ణం, మౌలిక సేవలు, పన్నులు, ఇతర భాగాలను విడిగా చూపిస్తూ వివరణ ఇచ్చింది. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేస్తారని జరిగిన ప్రచారాన్ని ఖండిస్తూ అమరావతి ప్రాంతంలో భవిష్యత్తులో మరో విమానాశ్రయం వచ్చినా గన్నవరం విమానాశ్రయం యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.

### రైతులను కలవరపెట్టే యూరియా కొరత వార్తలపై స్పందన

రాష్ట్రంలో తీవ్రమైన యూరియా కొరత ఉందని, కృత్రిమ కొరత సృష్టించి ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని వచ్చిన కథనాలపై ఫ్యాక్ట్ చెక్ విభాగం జిల్లాలవారీగా సరఫరా, నిల్వలు, పంపిణీ వివరాలతో స్పందించింది. వాస్తవ పరిస్థితిని పక్కనపెట్టి రైతులను ఆందోళనకు గురిచేసే కథనాలు ప్రచురిస్తున్నారని పేర్కొంది.

### పింఛను నుంచి ఇంటి పన్ను కట్ చేశారా?

తుని ప్రాంతంలో మహిళల పింఛను డబ్బుల నుంచి ఇంటి పన్నును బలవంతంగా కట్ చేశారని వచ్చిన ప్రచారానికి ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల వాంగ్మూలాలను ప్రజల ముందుంచింది. సచివాలయ సిబ్బంది తమను డిమాండ్ చేయలేదని, తామే స్వచ్ఛందంగా పన్ను చెల్లించామని సంబంధిత మహిళలు తెలిపిన వీడియోను విడుదల చేసింది.

### పెట్టుబడులు, పోర్టులు - సంఖ్యల్లో వక్రీకరణకు వివరణ

ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన పెట్టుబడులు కేవలం రూ.6,962 కోట్లేనని లోక్‌సభ సమాధానాన్ని ఆధారంగా చేసుకుని జరిగిన ప్రచారాన్ని ఫ్యాక్ట్ చెక్ విభాగం ఖండించింది. అదే సమాధానంలో ఉన్న ఇతర వివరాలను దాచిపెట్టి ఒక పరిమిత గణాంకాన్ని మొత్తం పెట్టుబడులుగా చూపించారని, పెట్టుబడి ప్రతిపాదనలు, భూమి కేటాయింపులు, కార్యరూపం దాల్చిన పెట్టుబడులు వేర్వేరు వర్గాలని వివరించింది. 2024 జూన్ నుంచి ఏపీఐఐసీ ద్వారా 69 భారీ పరిశ్రమలకు భూములు కేటాయించామని, వాటికి సంబంధించిన ప్రతిపాదిత పెట్టుబడుల విలువ రూ.3.88 లక్షల కోట్ల పరిధిలో ఉందని మరో అధికారిక పోస్టులో తెలిపింది. పెట్టుబడి ప్రతిపాదనను ఇప్పటికే పూర్తయిన ఉత్పత్తిగా చూపకూడదనే తేడాతోపాటు, కేవలం ఒక గణాంకంతో రాష్ట్ర పెట్టుబడి పరిస్థితిని నిర్ణయించలేమని స్పష్టం చేసింది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల పురోగతిపై వచ్చిన కథనానికి 2024 జూన్ నాటికి ఆయా ప్రాజెక్టుల నిర్మాణ స్థితిని వరుసగా 50 శాతం, 16 శాతం, 25 శాతంగా పేర్కొని ప్రస్తుత ప్రభుత్వం పనులను వేగవంతం చేసిందని వివరించింది.

### ప్రభుత్వ పేరుతో వచ్చే నకిలీ లింకులపైనా హెచ్చరిక

ఫ్యాక్ట్ చెక్ వేదిక రాజకీయ ఆరోపణలకు మాత్రమే సమాధానం ఇవ్వలేదు. ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే నకిలీ ఆఫర్లు, లింకులు, సందేశాలపైనా ప్రజలను హెచ్చరించింది. ప్రభుత్వం అలాంటి మోసపూరిత ఆఫర్లను ప్రకటించదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేస్తే సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని సూచించింది.

ఇది ఫ్యాక్ట్ చెక్ వ్యవస్థకు ఉన్న మరో ప్రజోపయోగ కోణం. తప్పుడు రాజకీయ వార్త వల్ల అపోహ ఏర్పడుతుంది. నకిలీ ప్రభుత్వ లింకు వల్ల ప్రజలు నేరుగా డబ్బు, వ్యక్తిగత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంటుంది.



శశికుమార్
తెలుగుదేశం సైనికుడు

# టెక్కలిలో 2028 నాటికి ప్రతి ఇంటికీ శుద్ధ జలాలు

**●ఇజ్జువరంలో 'పేదల సేవలో' కార్యక్రమంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



సంతబొమ్మాళి (చైతన్యరథం): అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పిస్తూ పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఎన్ఎంబీటీ రోడ్డు వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారులు, ప్రొటెక్షన్ వాల్, కాలువలు, పైపుల కల్వర్టు నిర్మాణాలను మంత్రి ప్రారంభించారు.

**అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు**

ఈ నెల నుంచి భర్తను కోల్పోయిన వితంతువులు, దివ్యాంగులు, గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు తొలగించబడిన అర్హులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అందిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు అక్టోబర్ నెల నుంచి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

**పారిశ్రామిక పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా మారుతోంది**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతర కృషి ఫలితంగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి అనుకూల వాతావరణం ఏర్పడిందని మంత్రి తెలిపారు. గత 24 నెలల్లో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సుమారు రూ.24 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

**ప్రతి రైతుకు ఏడాదికి మూడు పంటలకు సాగునీరు**

నేరడి బ్యారేజీతో 19 టీఎంసీల నీటి నిల్వకు చర్యలు రైతాంగానికి సాగునీరు అందించడంలో, ముఖ్యంగా శివారు ప్రాంతాల భూములకు నీరు చేరేలా చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లాలో ప్రతి రైతు ఏడాదికి మూడు పంటలు పండించేలా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**టెక్కలి నియోజకవర్గానికి అభివృద్ధి పరుగులు**

టెక్కలి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే క్రాసింగ్ ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో 10 ఫ్లైఓవర్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు.

**2028 నాటికి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు**

టెక్కలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 2028 నాటికి మంచినీటి పథకం ట్యాంకును నిర్మించి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజలకు అవసరమైన రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం తదితర మౌలిక వసతులను కల్పిస్తూ టెక్కలి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**45 కి.మీ. రహదారి విస్తరణకు రూ.50 కోట్లు**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో నరసన్నపేట నుంచి పోలాకి, పిన్నింటిపేట, బోరుభద్ర, నౌపడ మీదుగా వెంకటాపురం వరకు సుమారు 45 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు.

## రూ.8 కోట్ల అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన



భీమిలి (చైతన్యరథం): భీమిలి జోన్ పరిధిలోని 1 నుంచి 4 వార్డుల్లో రూ.8 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు గంట స్తంభం జంక్షన్ వద్ద భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని, రెండేళ్లలో నియోజకవర్గంలో రూ 2,900 కోట్ల పనులు చేపట్టామని వివరించారు. 1 వ వార్డులో రూ. 1.62 కోట్లతో విశ్వం గ్రాండ్ నుంచి చిట్టివలస రామాలయం వరకు డ్రెయిన్.. అలాగే రూ. 1.34 కోట్లతో శుభం లే అవుట్ లో డ్రెయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 1, 2, 3 వార్డుల్లోని బాలాజీనగర్, చిట్టివలస, నమ్మివానిపేట, బీచ్ రోడ్డు జలగెడ్డ శ్మశాన వాటికల్లో టాయ్ లెట్, బాత్రూం, బర్నింగ్ ప్లాట్ ఫాం, లైటింగ్ సౌకర్యాల కల్పనకు రూ.1 కోటి ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇవి కాకుండా నాలుగు వార్డుల్లోనూ రోడ్లు, డ్రెయిన్లు, మోడ్రన్ టాయ్ లెట్లు, బాక్స్ క్రికెట్ సౌకర్యం కల్పించనున్నామన్నారు. మున్సిపల్ మార్కెట్లో నీరు, లైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని వ్యాపారులు ఫిర్యాదు చేయడంతో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని జెడ్.సి.ని గంటా ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పాసి నరసింగరావు, కొప్పల రమేష్, దండి వెంకటేష్, పాసి త్రినాథ్, కనకల అప్పలనాయుడు, వై. అనిల్ ప్రసాద్, జీరు సత్యం, చురకల రమణ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణదారులకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



విశాఖపట్నం (చైతన్యరథం): సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకునే క్రమంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిస్తూ, భవన నిర్మాణ అనుమతులు, తనిఖీల ప్రక్రియలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. భవనాల తనిఖీలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) మంజూరు ప్రక్రియలో నూతన మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా అవినీతికి, అనవసర జాప్యానికి అడ్డుకట్ట వేస్తున్నారని తెలిపారు. ఈ సంస్కరణల అమలులో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చొరవ అభినందనీయమని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం ప్రశంసనీయమని పల్లా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ భాగస్వామ్య పక్షాల సమన్వయంతో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పల్లా తెలిపారు. నూతన విధానంలో భవనాల విస్తీర్ణాన్ని బట్టి లెవెల్-1, లెవెల్-2, లెవెల్-3 అధికారులకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం, లెవెల్-3 అధికారిని 'కన్ఫర్మింగ్ అథారిటీ'గా నియమించడం ద్వారా బాధ్యతలను నిర్దేశించారని అన్నారు. ఓసీ కోసం దస్త్రాలు అనేక మంది అధికారుల టేబుళ్ల చుట్టూ తిరుగుతూ జాప్యానికి గురయ్యే పరిస్థితికి ఈ విధానం తెరదించనుందని చెప్పారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తోందని పల్లా కొనియాడారు.

## పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం : స్పీకర్ అయ్యన్న



నర్సీపట్నం (చైతన్యరథం): ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం మండలం కొత్త లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండుశంకరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే శంకర్ రావు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు. గ్రామ సమస్యలు తెలుసుకుంటూ అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ రావు మాట్లాడుతూ.. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సమర్థవంతమైన నాయకత్వాన్ని, ప్రజాసేవను చూసి తాము ఎంతో నేర్చుకుంటున్నామని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఇలాంటి అనుభవజ్ఞులైన నేతల మార్గదర్శకత్వం యువ ప్రజాప్రతినిధులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనలు, ఆశయాలు కలిగిన వ్యక్తి అని కొనియాడుతూ ఆయనకు పుట్టినరోజు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీ రామారావు హయాంలో ప్రారంభమైన పింఛన్ల సంక్షేమ సంప్రదాయాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరింత పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తున్నారని, ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ అందజేస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 61 లక్షల 92 వేల 396 మంది పింఛన్‌దారులకు నెలకు రూ.2,694 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 50 వేల 725 మందికి నెలకు రూ. 107 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 41 వేల మందికి రూ.17.45 కోట్లు, నర్సీపట్నం మండలంలో 5,082 మందికి రూ.2.15 కోట్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 459 గృహాలున్న కొత్త లక్ష్మీపురం పంచాయతీలో 279 మంది పింఛన్‌దారులకు నెలకు రూ.11.82 లక్షలు అందజేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, మంచానికే పరిమితమైన వారికి మెడికల్ పింఛన్ కింద రూ. 15,000, డయాలసిస్ బాధితులకు రూ.10,000 చొప్పున అందిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే డయాలసిస్ కేంద్రం కోసం విశాఖపట్నం వెళ్లకుండా నర్సీపట్నంలోనే కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

నియోజకవర్గంలో అన్ని శాఖల ద్వారా రూ.532 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, ఒక్క నర్సీపట్నం మండలంలోనే నరేగా, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ పనులకు సుమారు రూ.60 కోట్లు ఖర్చు చేశామని స్పీకర్ తెలిపారు. కొత్త లక్ష్మీపురం పంచాయతీలో సీసీ రోడ్లు, డ్రైన్లకు రూ.68లక్షలు, శ్మశానవాటికకు రూ.10 లక్షలు కేటాయించామని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన పోలవరం – గోదావరి జలాలను తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న చారిత్రాత్మక పోలవరం జలహారతి కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పేదల కళ్లలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన చోడే వెంకట పట్టాభిరాం**



విశాఖపట్నం (చైతన్యరథం): పేదల కళ్లలో ఆనందం చూడటమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ ప్రెసిడెంట్ చోడే వెంకట పట్టాభిరాం పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని జీవీఎంసీ 17వ వార్డు ఆదర్శ్ నగర్ ప్రాంతంలోని వృద్ధులకు సామాజిక పెన్షన్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పేదలకు సామాజిక పెన్షన్లు అందిస్తోందన్నారు. పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ వల్ల వృద్ధులు తమ జీవిత చరమాంకంలో మనశ్శాంతిగా జీవిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

అనకాపల్లి (చైతన్యరథం): పోలవరం జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేయనున్న నేపథ్యంలో, అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు, అనకాపల్లి APUFIDC చైర్మన్, టీడీపీ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణతో కలిసి అనకాపల్లి నియోజకవర్గం 84వ వార్డు సిరసపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఎన్టీఆర్ భరోసా పెన్షన్" కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## ఏలూరు ఎంపీతో మంత్రి పార్థసారథి, మాగంటి బాబు భేటీ

**●మంత్రి పార్థసారథి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజులతో ఎంపీ సమావేశం**



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు ఎంపీతో జిల్లా ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశాలు కొనసాగుతున్నాయి. వట్లూరు పరిధిలోని సీతాపురం కాలనీలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నూతనంగా నిర్మించిన నివాసం, క్యాంపు కార్యాలయాలలో అది, సోమవారాలలో జరిగిన ఆత్మీయ విందుకు పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాగా, మంగళవారం రోజు మంత్రి పార్థసారథి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మాజీ ఎంపీ మాగంటి బాబు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గృహాన్ని సందర్శించారు. ముందుగా ఉదయం 10 గంటల సమయంలో మాజీ ఎమ్మెల్సీ కమిలి విఠల్ రావు ఎంపీ నివాసానికి వచ్చారు. 11గంటల సమయంలో వచ్చిన మాగంటి బాబు, ఎంపీతో కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. బ్రేక్‌ఫాస్ట్ అనంతరం ఇరువురు నాయకులు కాసేపు జిల్లా రాజకీయాలపై మనసు విప్పి స్నేహపూరిత వాతావరణంలో మాట్లాడుకున్నారు. అనంతరం మాగంటి బాబు, విఠల్ రావులకు తన నూతన గృహం, కార్యాలయ భవనం మొత్తం తిప్పి చూపించిన ఎంపీ, శాలువాతో సత్కరించిన ఘనంగా వీడ్కోలు పలికారు.

**మంత్రితో కలిసి భోజనం చేసిన ఎంపీ**

మధ్యాహ్నం 1.00 సమయంలో ఏలూరు ఎంపీ నివాసానికి చేరుకున్న మంత్రి పార్థసారథికి ఎంపీ సాదర స్వాగతం పలికారు. రాబోవు స్థానిక ఎన్నికలు, జిల్లా రాజకీయాలపై కాసేపు మాట్లాడుకున్న ఎంపీ, మంత్రి కలిసి భోజనం చేశారు. ఈ విధంగా ప్రతి నెలా ఒక ప్రజా ప్రతినిధి నివాసంలో సమావేశం అవుతూ మనసు విప్పి మాట్లాడుకునే విధానంలో నాయకుల మధ్య అభిప్రాయ బేధాలుంటే తొలగిపోయి సమన్వయం పెరుగుతుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఎంపీ నివాసంలో దాదాపు ఒక గంట సమయం గడిపిన మంత్రి పార్థ సారథి మధ్యాహ్నం 2.30 సమయంలో అనకాపల్లి బయలుదేరి వెళ్లారు. మంత్రి పార్థ సారథిని శాలువా, జ్ఞాపికలతో సత్కరించిన ఎంపీ, వాహనం వరకూ వచ్చి మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం వివిధ సమస్యలపై తనను కలవడానికి వచ్చిన ప్రజల నుంచి ఎంపీ వినతిపత్రాలు స్వీకరించారు.

**తేనీరు సేవిస్తూ ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో సమావేశం**

సోమవారం సాయంత్రం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, మాజీ మంత్రి పీతల సుజాత కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటల సమయంలో తన నివాసానికి వచ్చిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును ఆత్మీయంగా పలకరించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. తేనీరు సేవిస్తూ ఇద్దరూ కొద్దిసేపు పోలవరం ప్రాజెక్టు సహా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కూటమి నేతల మధ్య సమన్వయం, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



మైలవరం (చైతన్యరథం): పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన మాట ప్రకారం ఒక్క రోజు ఆలస్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. సెప్టెంబర్ మాసానికి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... మైలవరం నియోజకవర్గంలో సెప్టెంబర్ మాసానికి సంబంధించి 42,979 మంది లబ్ధిదారులకు సుమారు రూ.18.85కోట్ల పింఛను సొమ్ము అందజేస్తున్నట్లు తెలిపారు. మైలవరం మండలంలోని 9,370 మందికి రూ.4.06కోట్లు, జి.కొండూరు మండలంలో 8,382 మందికి రూ.3.61కోట్లు, ఇబ్రహీంపట్నం మండలంలో 4,663 మందికి రూ.2.01కోట్లు, రెడ్డిగూడెం మండలంలోని 7,045 మందికి రూ.3.04 కోట్లు, విజయవాడ రూరల్ మండలంలోని 8,351 మందికి రూ.3.60కోట్లు, కొండపల్లి మున్సిపాలిటీలో 5,168 మందికి రూ.2.29కోట్ల మేర పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. మైలవరం నియోజకవర్గంలో ప్రతినెలా 42 వేల మందికి పైగా పింఛన్లు అందజేస్తున్నామని, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్లను పెంచి పేదలకు అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాలకు పింఛన్ల ద్వారా ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియకు సంబంధించి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వందల ట్రాక్టర్లతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రైతుల భారీ ర్యాలీ

**● పోలవరం ఎడమ కాలువతో ఉత్తరాంధ్ర రైతుల దాహార్తిని తీర్చేందుకు గోదావరి జలాలకు స్వాగతం**



జగ్గంపేట (చైతన్యరథం): ఉత్తరాంధ్ర రైతుల దాహార్తిని తీర్చేందుకు గోదావరి జలాలను అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వరకు తరలించేందుకు సెప్టెంబర్ 2న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరగనున్న జలహారతికి సంఘీభావంగా కాకినాడ జిల్లాలో రైతులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. పోలవరం ఎడమ కాలువ ఆయకట్టు రైతులు గండేపల్లి మండలం మురారి గ్రామం నుండి కిర్లంపూడి మండలం సోమవరం గ్రామం వరకు వందలాది ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతులతో కలిసి మురారి నుండి సోమవరం వరకు ర్యాలీలో పాల్గొన్నారు. రోడ్డుకు ఇరువైపులా రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం సోమవరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సూపర్ ఎల్ నినో ప్రభావంతో రాబోయే రెండేళ్లు తీవ్ర కరువు పరిస్థితులు ఉంటాయని ముందే పసిగట్టిన విజనరీ నాయకుడు చంద్రబాబు అని అన్నారు. కరువును ముందే గ్రహించి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతోనే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను పోలవరం ఎడమ కాలువ ద్వారా పాయకరావుపేట వరకు తీసుకెళ్లే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. చంద్రబాబు కష్టాన్ని కూడా అవకాశంగా మార్చే నాయకుడు అని, ఆయన ముందుచూపు వల్లే రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి కొరత లేకుండా చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పోలవరం పూర్తయితే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే నాయకుడు చంద్రబాబు అని అన్నారు.

## అర్హులందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అర్హులందరికీ సంక్షేమ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు ధవళేశ్వరం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల్లో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొని కొంతమందికి 4వేల రూపాయలు పింఛన్లను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... సమాజంలోని వృద్ధులు వితంతువులు దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఎన్టీఆర్ భరోసా పథకం ప్రధాన లక్ష్యమని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 రకాల పెన్షన్లు 4000 నుండి 15వేల రూపాయలు వరకు అర్హులకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి వెళు తున్నామని, కూటమి ప్రభుత్వంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఈరెండేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల కంటే ఎక్కువ శాతం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, గ్రామాల్లో ప్రజల అభీష్టం మేరకు పనులు పూర్తి చేస్తున్నామని, ఈ ప్రాంతంలో కొన్నిచోట్ల రోడ్లు డ్రైనేజీలు నిర్మించాల్సి ఉందని అంచనాలు సిద్ధం చేశామని, త్వరలోనే పనులు మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన చెప్పులు కుట్టే వృత్తి చేసుకొనే దళిత సోదరుడు లంక బుజ్జికి సామాగ్రి కొనుగోలు చేసుకునేందుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

## ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి



తిరువూరు (చైతన్యరథం): తిరువూరు మండలం మునుకుళ్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారికి పెన్షన్లు అందజేసి, వారి యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వారి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి సంక్షేమ ఫలాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా ముచ్చటించి వారి కుటుంబ పరిస్థితులు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఇంటింటికీ సంక్షేమం.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ అండ.. ప్రజలే కేంద్రంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## నంద్యాల టౌన్ 26, 27 వార్డులలో వైభవంగా 'ఇంటింటికీ తెలుగుదేశం

నంద్యాల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలు ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. స్థానిక 26 మరియు 27 వ వార్డులలో దేవనగర్ పరిసర ప్రాంతాలలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు అందజేస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకుంటున్నాం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని. యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, విద్య, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు మన కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు . చంద్రన్న సంక్షేమ పాలనపై నంద్యాల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి నంద్యాల ప్రజలు పూర్తి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి ఫరూక్ తెలిపారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వీరులపాడు (చైతన్యరథం): పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ తంబాలపల్లి రమాదేవి, కూటమి నేతలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే సౌమ్య ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్ ద్వారా పేద కుటుంబాలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేదల ముఖంలో చిరునవ్వే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సౌమ్య అన్నారు.

## సంక్షేమ పథకాలకు బ్రాండ్ తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ (చైతన్యరథం): ప్రజా సంక్షేమ పథకాలకు తెలుగుదేశం పార్టీ బ్రాండ్ అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్‌లో సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. డివిజన్‌లోని మరీదు పుల్లారావు వీధి ప్రాంతంలో జరిగిన ఫించన్ల పంపిణీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై లబ్ధిదారులకు స్వయంగా ఫించన్ల నగదును అందచేశారు. జలగం శాంత కుమారికి రూ.6 వేలు, కొనపల్లి లక్ష్మీ నరసింహకు రూ.4 వేలు, త్రిపుర సత్యవతికి రూ.4 వేలు, షేక్ బాజీకి రూ.4 వేల నగదును ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల నుంచి ప్రతి నెల 1వ తేదిన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్ళి ఫించన్లు ఇస్తున్నామని, 1వ తేది ఆదివారం లేదా సెలవు రోజు అయితే ముందు రోజే ఫించన్లు అందచేస్తున్నామని, ఇది పేదల సంక్షేమంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు. ఫించన్ అంటే తెలుగుదేశం పార్టీ బ్రాండ్ అన్నారు. అన్న ఎన్టీఆర్ రూ.35లతో ప్రవేశపెట్టిన ఫించన్‌ను ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో రూ.4 వేలకు చేరుకుందని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు సుదీర్ఘ చరిత్ర ఉందని, మూడు దశాబ్దాల క్రింద వెలిగొండ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారని చెప్పారు.

## ప్రతీ రైతు సమస్యనూ పరిష్కరిస్తాం : కేంద్ర మంత్రి పెమ్మసాని

**• ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరులో 22-ఏ భూ సమస్యల పరిష్కార ధ్రువపత్రాలు అందజేత**



వట్టిచెరుకూరు (చైతన్యరథం): గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో భాగంగా 22 ఏ భూ సమస్యలను పరిష్కరించి ధ్రువీకరణ పత్రాలను అందజేసే కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 22-ఏ భూ సమస్యలను ఒక ప్రజా సమస్యగా తీసుకొని పరిష్కరించామని ఎంపీ పెమ్మసాని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పనిచేశామని, రాష్ట్రవ్యాప్తంగా ఈ 22 - ఏ సమస్యలు ఉన్నప్పటికీ ముందుగా గుంటూరులోనే ఈ సమస్య పరిష్కరించేందుకు స్థానిక నేతల సహకారం ఎంతో ఉందన్నారు. సుమారు 120 ఏళ్ల క్రితం ఏర్పడ్డ 22- ఏ సమస్య... దశాబ్దాలుగా రికార్డుల తారుమారు, రీసర్వే లో సమగ్రంగా జరగకపోవడం వంటి సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వాటిని పరిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రూ.100 కోట్ల నిధులతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆయుర్వేద హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొస్తామని, త్వరలోనే ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తామన్నారు. రైతుల సమస్యల పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పెమ్మసాని తెలిపారు.

120 ఏళ్ల నాడు ఏర్పడిన 22-ఏ భూ సమస్యను పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతోనే ఈ 22-ఏ సమస్యను పరిష్కరించగలిగామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సృష్టించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులను జగన్ దోచుకోవాలని చూశాడని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు

**● వేమూరులో పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. మంగళవారం పోతుమర్రులో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడంతో పాటు, వారితో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జీలు, అనుబంధ విభాగాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే రాము

**●గుడివాడ పట్టణ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు**



గుడివాడ (చైతన్యరథం): "పేదల సంక్షేమం, గుడివాడ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.. ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేల పింఛన్‌ను ఇంటికే అందిస్తున్నాం.. త్వరలో రూ.50 కోట్లతో గుడివాడలోని ప్రతి వీధిలో రోడ్ల అభివృద్ధి చేపడతాం" అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 8వ వార్డు పెద్ద వీధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. పింఛన్ పంపిణీలో భాగంగా ప్రతి లబ్ధిదారుడిని ఆత్మీయంగా పలకరిస్తూ 'నమస్తే.. బాగున్నారా..' అంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారులతో ఎమ్మెల్యే రాము సరదాగా మాట్లాడుతూ ఆత్మీయతను పంచుకోవడంతో ఆయా ప్రాంతాల్లో నవ్వులు పూశాయి. అదే సమయంలో తమకు ఉన్న సమస్యలను పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే రాముకు ప్రజలు తమ దీవెనలు అందించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ ద్వారా పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పింఛన్‌ను ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. పింఛన్ కోసం లబ్ధిదారులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి ఇంటి వద్దకే నగదు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ అంటే పేదలకు నెలవారీ భరోసా అని ఎమ్మెల్యే రాము అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని, అవినీతికి తావులేకుండా ప్రతి పైసా నేరుగా లబ్ధిదారుడి చేతికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**గుడివాడ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.....**

గుడివాడ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. పట్టణంలోని ప్రతి వీధిలో మెరుగైన రహదారులు ఉండేలా ఇప్పటికే అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. త్వరలోనే గుడివాడ పట్టణంలో రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్ల నిధులు మంజూరు కానున్నాయని వెల్లడించారు.

## అవ్వాతాతల కళ్లలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉంది : మంత్రి నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులోని 6వ డివిజన్ ఉడ్ హౌస్ సంఘంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వేడుకలా సాగింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ నగదు అందజేసారు. వారి యోగక్షేమాలతో పాటు సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఒకే ఇంటికి పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, నారాయణ సైకిల్ అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.స్థానిక మహిళలు మంగళహారతులతో మంత్రికి స్వాగతం పలికారు.?ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అస్తవ్యస్త పాలనతో వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివెళ్లిందని విమర్శించారు. పెన్షన్ పెంచుతామని మోసం చేసిందన్నారు. పెన్షన్ ఏడాదికి 250 చొప్పున వాయిదాల పద్ధతిలో పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయిలతో పాటు వృద్ధులు, వితంతువుల పింఛన్లను ఒకేసారి 4,000కు, దివ్యాంగులకు 6,000కు, పూర్తి వికలాంగులకు 15,000కు, కిడ్నీ, కాలేయ వ్యాధిగ్రస్తులకు 10,000కు పెంచి క్రమం తప్పకుండా 1వ తేదీనే ఇంటి వద్దకే అందిస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 62 లక్షల కుటుంబాల కోసం ఏటా 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.ఇప్పటివరకు పింఛన్ల కోసం 73,594.44 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. మనరాష్ట్రంతో పోల్చుకుంటే పొరుగు రాష్ట్రాలు సగం కూడా పింఛన్ ఇవ్వటం లేదని గుర్తుచేశారు.తెలంగాణలో 2016 రూపాయలు, తమిళనాడులో వెయ్యి రూపాయలు, కర్ణాటకలో 600 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమం,అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. 2019లో మంజూరైన వేల కోట్ల కేంద్ర నిధులకు గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో నిధులు వెనక్కి పోయి పనులు ఆగిపోయాయన్నారు. ఆ పనులన్నీ తిరిగి ప్రారంభించామన్నారు.సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్, యువనేత లోకేష్ కృషి వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు నగరంలోని 8వ డివిజన్ క్రిస్టియన్ పాలెం నందు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల గడపదాకా చేరుతున్నాయని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత మరియు నమ్మకం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



నెల్లూరు (చైతన్యరథం) : నగరంలోని 47వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని టీడీపీ నాయకులు తెలిపారు. మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, 47-48 క్లస్టర్ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో, 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి గణేష్ కుమార్ లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకుంటున్నామని సుబ్బారావు, గణేష్ తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు చేరేలా ప్రజల గడప వద్దకే సేవలు అందించడమే లక్ష్యమన్నారు.

**నెల్లూరు నగరవ్యాప్తంగా MEPMA సమగ్ర సర్వే**

MEPMA RPలతో నెల్లూరు నగరవ్యాప్తంగా ఇంటింటా సమగ్ర సర్వే కొనసాగుతోంది. TIDCO లబ్ధిదారుల అవసరాలు, పెన్షన్లు, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలను గుర్తించి, అర్హతకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తున్నారు.

**చంద్రబాబు- లోకేష్ నేతృత్వంలో అభివృద్ధి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతులు, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు పేర్కొన్నారు. అదే దిశలో నెల్లూరు నగర అభివృద్ధికి మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. నెల్లూరు నగరంలో మెగా పైప్‌లైన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు, ఎండ్-టు-ఎండ్ రోడ్లు, డ్రైనేజీ, UGD అభివృద్ధి, నీటిముంపు నివారణ, పార్కుల ఆధునికీకరణ, పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైటింగ్ వంటి మౌలిక వసతుల పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సుబ్బారావు, గణేష్ తెలిపారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం



యర్రగొండపాలెం (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు పుల్లచెరువు మండలం, ఐ.టి.వరం పంచాయతీ పరిధిలోని గండబోయిగూడెంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడి, వారికి ప్రతి నెలా అందుతున్న పెన్షన్ పంపిణీ విధానం గురించి తెలుసుకొని, వారి సమస్యలు మరియు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుల్లచెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు, సురబత్తుని రమేశు, గద్దె మల్లయ్య, నల్లపాటి ఏడుకొండలు, పావులూరి మన్నే, తురుమెల్ల మన్నెయ్య, ఐటివరం ఎఫ్.ఏ సురబత్తుని రాముడు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో సమాంతరంగా సంక్షేమం, అభివృద్ధి

●సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సమగ్రాభివృద్ధి దిశగా ఏపీ : ఎమ్మెల్యే సోమిరెడ్డి



తోటపల్లి (చైతన్యరథం): కూటమి పాలనలో సమాంతరంగా సంక్షేమం, అభివృద్ధి పోటాపోటీగా చేపట్టడం జరుగుతోందని, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి దిశగా దూసుకుపోతుందని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం గూడూరు మండలం, తోటపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాల్లో కేంద్ర మాజీ మంత్రి, టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మీతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... 'నా సొంతూరుతో సమానమైన తోటపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉంది. 2014-19లోనే తోటపల్లి పంచాయతీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం. రూ.1.70 కోట్లతో తోటపల్లికి తారు రోడ్డు, రూ.70 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించాం. రూ.56 లక్షలతో కామాక్షినగర్, దక్కిలివారిపాలెంలో తాగునీటి ట్యాంకులు కట్టించాం. శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నిర్మాణానికి రూ.70 లక్షలు మంజూరు చేయించాం. పంచాయతీ కార్యాలయం భవనం, కమ్యూనిటీ హాలు నిర్మాణంతో పాటు శ్మశానానికి రోడ్డు వేయించేందుకు చర్యలు తీసుకుంటాం. తోటపల్లి పంచాయతీలో ప్రతి నెలా రూ.7.50 లక్షలు, ఏడాదికి రూ.90 లక్షలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లుగా అందిస్తున్నాం. ఐదేళ్లలో ఒక్క తోటపల్లి పంచాయతీలోని లబ్ధిదారులకే రూ.4.50 కోట్ల పింఛన్ అందబోతోంది. అన్నదాత సుఖీభవ పథకం కింద 238 మంది రైతులు ఏడాదికి రూ.47.50 లక్షల వరకు లబ్ధి పొందారు. తల్లికి వందనం పథకంలో రెండేళ్లలో 58 లక్షలు 37 వేల రూపాయల లబ్ధి జరిగింది. స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సాగిస్తున్నారు. దీపం పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మూడు జిల్లాల ప్రజల 30 ఏళ్ల కలను నెరవేరుస్తూ వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి నీళ్లు వదిలారు. నేడు పోలవరం ఎడమకాలువ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు వదలబోతున్నారు. వైసీపీ పాలనలో నిర్వీర్యమైన నీటిపారుదల శాఖకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీ రాజ్ శాఖలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వైసీపీ చేస్తున్న ఆరోపణల్లో పస లేదు.' అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

## 1995 సెప్టెంబర్ 1వ తేది చరిత్రలో చిరస్మరణీయం


● తొలి ప్రమాణస్వీకారంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సాంకేతిక విప్లవానికి నాంది పలికింది

● నాయకుడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికతను కొనియాడిన గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): సెప్టెంబర్ 1వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాజకీయ, పరిపాలనా చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. 1995 సెప్టెంబర్ 1న నారా చంద్రబాబునాయుడు తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని ఆనాటి నుంచే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సాంకేతిక విప్లవానికి నాంది పలికినట్లయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రాన్ని ఆధునిక, సాంకేతిక, పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్ది, లక్షల ఉద్యోగాలు సృష్టించిన దార్శనికనేత అని ఐతీ. గొట్టిపాటి లక్ష్మీ కొనియాడారు. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను ఐటీ, సాంకేతిక రంగాల అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయని పేర్కొన్నారు. హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటి ఆధునిక నగరాభివృద్ధి ఆలోచనలకు ప్రాధాన్యం ఇవ్వడం, ఐటీ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించడం, మౌలిక వసతులను విస్తరించడం ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలబెట్టడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని లక్ష్మీ అన్నారు. అనంతరం మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించడం ద్వారా నగరానికి ప్రపంచస్థాయి టెక్నాలజీ గుర్తింపు మరింత పెరిగిందని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టి కొత్త రాష్ట్ర నిర్మాణానికి పునాదులు వేశారని అన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించాలన్న సంకల్పంతో ముందుకు సాగారని తెలిపారు. అమరావతిని ఆధునిక, పచ్చదనం, సాంకేతికత, మౌలిక వసతులతో కూడిన భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీ పరిధిలోని ముత్రాసుపల్లె గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్వయంగా పంపిణీ చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక నాయకులు మహిళలు లబ్ధిదారులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతోంది : మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

సింగరాయకొండ (చైతన్యరథం): కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం సింగరాయకొండ మండలం కలికవాయి గ్రామంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వయంగా పాల్గొని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వృద్ధులకు, వికలాంగులకు మరియు ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రతి నెల 1వ తేదీన పేదల సేవలో ప్రభుత్వం" అనే ఆశయంతో ప్రతి నెల మొదటి రోజునే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 62 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు దాదాపు రూ. 2,700 కోట్లకు పైగా సామాజిక భద్రత పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ, పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీ ఉదయమే లబ్ధిదారుల ఇంటి గుమ్మం వద్దకే అధికారుల ద్వారా పింఛన్ సొమ్మును ఎంతో పారదర్శకంగా చేరవేస్తున్నామని వివరించారు. పెంచిన పింఛన్ సొమ్ము లబ్ధిదారుల కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తోందని, ముఖ్యంగా వృద్ధులు మరియు దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా సమాజంలో స్వేచ్ఛగా, గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతోందని హర్షం వ్యక్తం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించడమే తమ నైతిక బాధ్యతని, రాబోయే రోజుల్లో కూడా పేదల సంక్షేమానికి మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని మంత్రి శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హామీ ఇచ్చారు.

## పేరూరు ప్రాజెక్టుకు వెలుగులు, భద్రత కోసం సీసీ కెమెరాలు

**●35లక్షలతో ఏర్పాటు చేసిన వాటిని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు (చైతన్యరథం): పేరూరు ప్రాజెక్టు నూతన శోభ సంతరించుకుంది. గత ఐదేళ్లుగా నిర్వహణ, సంరక్షణ లేక అధ్వాన్న స్థితిలో ఉన్న ఆనకట్ట మరియు స్పిల్ వే పై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రూ.35లక్షల రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధులతో ఎలక్ట్రికల్ లైట్స్, ఫ్లడ్ లైట్స్, సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయించారు. మంగళవారం సాయంత్రం వీటిని స్థానిక టీడీపీ నాయకులు, అధికారుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టుపై నడుస్తూ విద్యుత్ లైట్లను, సీసీ కెమెరాలను పరిశీలించారు. అంతకుముందు రామగిరి మండలం దుబ్బార్లపల్లి సమీపంలో 50.075 కిలోమీటర్ వద్ద జరుగుతున్న నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పనులు ఎంత వరకు వచ్చాయి, నాణ్యత ఎలా ఉందన్న విషయాలను ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించాలని 804కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు కూడా పని చేయలేదన్నారు. భూమిలిచ్చిన రైతులకు కూడా పరిహారం ఇవ్వలేదన్నారు. భూగర్భజలాలు కూడా పూర్తిగా అడుగంటాయన్నారు. వారు చేసిన పాపం వలనే ఇంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అయితే మళ్లీ అధికారంలోకి రాగానే పనులు పునఃప్రారంభించామన్నారు. పేరూరు ప్రాజెక్టుపై గతంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు, యంత్రాలను కొందరు ధ్వంసం చేస్తున్నారన్నారు. దీనిని అదుపు చేయాలని గతంలో చాలా ప్రయత్నాలు చేశామన్నారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అందుకే వీటిని కంట్రోల్ చేయడానికి ఇక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. డ్యాంపై ఎవరైనా ఇష్టమొచ్చిన చేస్తే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. అంతే కాకుండా పేరూరు జలాశయాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చేలా ఇవాళ ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్‌లో ప్రాజెక్టుకు నీరందించడమే కాకుండా దీనిని పర్యాటక ప్రాంతంగా మారుస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## పేదల సంక్షేమమే లక్ష్యం.. ప్రతి కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం

**● లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రాలయ ఇన్‌ఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**



మంత్రాలయం (చైతన్యరథం): మండలం కల్లుదేవకుంట గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌బాబు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పెన్షన్ కోసం లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేరుస్తోందని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో భరోసా నింపుతూ, వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీమంత్రి అనిల్ ఆరోపణలు నిరాధారం : రూప్ కుమార్ యాదవ్

**●వైసీపీ పొలిటికల్ డ్రామాల వల్ల నష్టపోయింది... నెల్లూరు నిరుద్యోగులే... ఎన్నికల వేళ కుట్రలు ఆపండి**




నెల్లూరు (చైతన్యరథం): మాజీ మంత్రి అనిల్ కుమార్‌యాదవ్ చేసిన వ్యక్తిగత, నిరాధారమైన ఆరోపణలను నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణల వెనుక ఉన్న నిజానిజాలను ప్రజలకు, మీడియాకు స్పష్టంగా వివరించడానికే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో 1,000 కోట్ల భారీ పెట్టుబడితో ఫేజ్-1, ఫేజ్-2 పద్ధతిలో హై ప్యూరిటీ క్వార్ట్ శాండ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతోనే చైనీస్ వ్యాపారి డొకు వీసా ఇవ్వాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిసెంబర్ 30, 2024న కేంద్ర విదేశాంగ శాఖ మంత్రికి లేఖ రాసిన మాట వాస్తవమని రూప్ కుమార్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చైనాకు ఎగుమతి అవుతున్న ముడి సరుకును ఇక్కడే ప్రాసెస్ చేయడం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయంతో పాటు స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందనే ఎంపీ లేఖ రాశారని తెలిపారు. భారతదేశంలో లేని ఈ కొత్త సాంకేతికతపై అధ్యయనం చేయడానికి ఎంపీ సూచన మేరకే తాను, హైదరాబాద్, ఢిల్లీకి చెందిన నలుగురం కలిసి చైనా పర్యటనకు వెళ్లామని వివరించారు. బీజింగ్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులను కలిసి వారి సలహాలు, సూచనల మేరకే సినోమా అనే చైనా ప్రభుత్వ భాగస్వామ్య కంపెనీని సందర్శించి కేవలం ప్రెజెంటేషన్ మాత్రమే చూశామని, అంతేతప్ప ఎలాంటి దేశద్రోహానికి పాల్పడలేదని కుండబద్దలు కొట్టారు..? చైనీస్ వ్యాపారి డొ గడిచిన 26 సంవత్సరాలుగా భారతదేశంలో చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్నాడని, చైనాకు గ్రాఫైట్, గ్రానైట్ దిగుమతి చేసుకునే ప్రముఖుల్లో ఆయన ఒకరని వెల్లడించారు. 2019 నవంబర్‌లోనే (వైసీపీ ప్రభుత్వ హయాంలో) కావలి-నెల్లూరు మధ్య ఉన్న దగదర్తి ఏపీఐఐసీ ద్వారా భూమి కొనుగోలు చేసి ఫ్యాక్టరీ పెట్టాడని, ఎంపీ వేమిరెడ్డి లేఖ వల్ల ఆయన కొత్తగా ఏమీ రాలేదని ఆధారాలతో సహా వివరించి చెప్పారు.?అనవసరమైన రాజకీయ ఆరోపణల వల్ల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏడాది క్రితమే ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారని గుర్తుచేశారు. దీనివల్ల వేమిరెడ్డికి వచ్చిన నష్టమేమీ లేదని, వేలాది మంది నెల్లూరు నిరుద్యోగ యువతే ఉపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు..? త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న తరుణంలోనే కుట్రపూరితంగా ఈ అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఏపీలో ఒకటో తేదీన ఊరూరా పెన్షన్ పండుగ

**● రూ. 4 వేల నుంచి 15 వేల వరకు పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్**

**● పుత్తూరు మున్సిపాలిటీలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్**



నగిరి (చైతన్యరథం): పేద కుటుంబాలకు సామాజిక భద్రతా పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. మంగళవారం పుత్తూరు మున్సిపాలిటీ 19వ వార్డు నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న చిట్టెమ్మకు వృద్ధాప్యపు పెన్షన్ కింద రూ. 4000, సత్యసాయికి దివ్యాంగుల పెన్షన్ రూ.6000, పి.దేవికి డయాలసిస్ పెన్షన్ రూ.10000, అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న భారతికి రూ.15000 అందించడం జరిగిందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. వృద్ధాప్యం కారణంగా పనిచేయలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పింఛన్‌దారులకు ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన అందిస్తున్న పింఛన్లు ఆర్థికంగా అండగా ఉంటున్నాయన్నారు. ఒకటో తేది వస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఊరు-వాడ పెన్షన్ల పండుగ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. సంక్షేమంతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే : టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): 'దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఓట్లు వేసి కూటమిని గెలిపించారు. కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఒకచరిత్ర.. వైకాపా ఘోర పరాజయం కూడా చారిత్రకఘట్టం' అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వైసీపీ వికృత రాజకీయం చేస్తుందన్నారు. హిందూ మతానికి ఘోర అన్యాయం జరిగిందని ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆలయాల్లో రథాలు తగులబడినప్పుడు, విగ్రహాల తలలు తెగ్గొట్టినప్పుడు, సింహాల చోరీకి గురైనప్పుడు వైసీపీ నేతల నోళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏపీని అస్థిరం చేయాలని ఓ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకూడదని ఫేక్ వీడియోలతో ప్రచారాలు చేస్తే.. చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వైసీపీ క్రెడిట్ చోరీ చూస్తుంటే నాగార్జునసాగర్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులు కట్టింది జగన్ అని చెప్పేట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. "విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసు. విజయసాయిని సజ్జల కొట్టింది నిజమే. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు వేదికపై ఎవరితో మాట్లాడించాలనే దానిపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమే. విజయసాయిరెడ్డి 72



అవమానాలు జరిగాయని చెప్పారు. నాకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగింది. తన సొంతూరైన తాళ్లపూడి వచ్చినప్పుడు... కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. దీనిపై విజయసాయిని సజ్జల నీచాతినీచంగా దూషించారు. ఆ మాటలు నా నోటితో చెప్పలేను. అని కోటంరెడ్డి అన్నారు.

## ఇచ్చిన మాట కట్టుబడి వెలుగొండ ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదల చేశాం : ఎమ్మెల్యే కందుల




మార్కాపురం (చైతన్యరథం): ఇచ్చిన మాట కట్టుబడి వెలుగొండ ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదల చేశామని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికల ముందు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా సాధన వంటి హామీలు ఇచ్చి ఇప్పుడు వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలు నారా చంద్రబాబునాయుడు ఈ ప్రాంత ప్రజల పాలిటి దైవం అయ్యారని వేలాదిమంది ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చేసి కళ్ళారా ఆ దృశ్యాన్ని తిలకించి ఆనంద భాష్పాలు రాల్చారని ఇది తన కళ్ళారా చూశానని అన్నారు. 23 లక్షల మందికి త్రాగునీరు అందించే ఈ బృహత్తర వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా ఏడు గ్రామాల నిర్వాసితులు గ్రామాలు ఖాళీ చేయవలసి వచ్చిందని ఆ త్యాగధనులకు ఈ 23 లక్షల మంది ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారని అన్నారు. వారు త్యాగాలు వెలకట్టలేనివని దేవుళ్లను పూజించినట్లు నిర్వాసితులను కూడా ప్రతిరోజు గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంత రూపురేఖలు త్వరలో మారనున్నాయని అన్నారు.

## సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు (మాచవరం)లో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి KSS సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వార్డు పరిధిలోని ప్రజల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.







# ఆరోగ్య స్పృహ... సేవా సంకల్పం...

## తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా తొలి ‘5కే రన్/వాక్’కు విశేష స్పందన

**ఒమాహా, నెబ్రాస్కా:** తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (TSN) ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన ‘5కే రన్/వాక్’కు విశేష స్పందన లభించింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు సేవకు చేయూతనివ్వాలనే సదుద్దేశంతో ఒమాహాలోని చాల్కో హిల్స్ రిక్రియేషన్ ఏరియాలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైంది. Stronger Together-Healthier Together-Better Together అనే స్ఫూర్తిదాయక నినాదంతో సాగిన కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, కుటుంబాలు కలిపి 200 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం యోగా స్ట్రెచింగ్‌తో ప్రారంభమైన అనంతరం 5కే రన్/వాక్ కొనసాగింది. దీని ద్వారా సమకూరిన నిధులను అమెరికాలో చిన్నారుల అభ్యున్నతికి కృషి చేస్తున్న Completely KIDS సంస్థతో పాటు భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఇతర మౌలిక అవసరాలకు తోడ్పడే సేవా కార్యక్రమాలకు అందించనున్నారు. స్థానిక సమాజానికి చేయూతనిస్తూనే మాతృదేశంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవాలన్న సంకల్పం ప్రత్యేకత చేకూర్చింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ గురుదత్ పెండ్యాల, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కాశి మక్కం స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమమైన వ్యాయామం ప్రాముఖ్యతను వివరిస్తూనే, సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. వారి సందేశాలు పాల్గొన్న వారిలో నూతనోత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమాన్ని కార్యరూపంలోకి తీసుకురావడం నుంచి విజయవంతంగా నిర్వహించడం వరకు తాతారావు కోసూరి, రాజేష్ నాయక్వాడి విశేష కృషి చేశారు. అవసరమైన ఏర్పాట్లను Completely KIDS సంస్థ, చాల్కో హిల్స్ నిర్వాహకులతో సమన్వయం చేసి సమర్థంగా నిర్వహించారు. వారు చూపిన చొరవ, అంకితభావం, సమన్వయం అభినందనీయం. TSN కార్యనిర్వాహక వర్గం, డైరెక్టర్లు, కోర్ టీమ్ సభ్యులు, వాలంటీర్లు తమ తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించి రన్/వాక్ సజావుగా సాగేందుకు సంపూర్ణ సహకారం అందించారు.

హైస్కూలు విద్యార్థుల స్వచ్ఛంద సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్న వయసులోనే సామాజిక బాధ్యతను గుర్తించి తమ సమయాన్ని సేవ కోసం కేటాయించిన విద్యార్థుల సేవాభావం అందరి ప్రశంసలు అందుకుంది. యువతలో ఇటువంటి సేవా దృక్పథం పెంపొందడం భవిష్యత్ సమాజానికి శుభసూచకమని పలువురు అభిప్రాయపడ్డారు. 5కే రన్/వాక్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని నిర్వాహకులు మెడల్స్‌తో సత్కరించారు. పురుషుల విభాగంలో ఐదుగురు, మహిళల విభాగంలో ఐదుగురు, 10 సంవత్సరాలు పైబడిన చిన్నారుల విభాగంలో పది మంది, 10 సంవత్సరాలలోపు చిన్నారుల విభాగంలో పది మంది మెడల్స్ అందుకున్నారు.

తొలి ప్రయత్నంలోనే 200 మందికి పైగా పాల్గొని విశేష ఆదరణ చూపడం నిర్వాహకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. దీనిని స్ఫూర్తిగా తీసుకొని, రానున్న సంవత్సరాల్లో 5కే రన్/వాక్‌ను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి... మరెంతో మందిని ఆరోగ్యం, సేవ అనే సదాశయంలో భాగస్వాములను చేయాలని తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా భావిస్తోంది.












# భావితరాలకు మాతృ భాషను అందించాలి

## ‘ఈనాడు’ సంపాదకులు మానుకొండ నాగేశ్వరరావు

**వాషింగ్టన్ డీసీ:** ‘మాతృ భూమి-మాతృ భాష-మన బాధ్యత’ అంశంపై అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో ఈనాడు దినపత్రిక సంపాదకులు మనుకొండ నాగేశ్వరరావుతో తెలుగు భాషాభిమానుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. వక్తలు, అతిథుల ప్రసంగాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయబద్ధంగా జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి తానా-పాఠశాల అధ్యక్షుడు భానుప్రకాష్ మాగులూరి సమన్వయకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన మానుకొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ... నేడు అమెరికాలో లక్షలాది తెలుగు కుటుంబాలు నివసిస్తున్న నేపథ్యంలో భావితరాల చిన్నారులకు మాతృ భాష తెలుగు చదవడం, రాయడం, స్పష్టంగా మాట్లాడటం నేర్పించాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సమాజాన్ని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడంలో పత్రికా స్వేచ్ఛ, ప్రజా చైతన్యం కీలక పాత్ర పోషిస్తాయన్నారు. యువత నైపుణ్యాభివృద్ధితో కూడిన ఉపాధి అవకాశాలు, స్వయంసమృద్ధి సాధించే దిశగా దృష్టి సారించాలని సూచించారు. తెలుగు పత్రికా రంగంలో శిఖర సమానులైన రామోజీరావును ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**మనుగడకు మాతృ భాషే మూలం: మన్నవ సుబ్బారావు**

గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఏ స్థాయిలో రాణించినా మన పిల్లలకు మాతృభాషను నేర్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. మాతృ భాషను విస్మరించిన ఎన్నో జాతులు చరిత్రలో ప్రత్యేకత కోల్పోయాయని గుర్తు చేశారు. తెలుగు భాష పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న ‘తానా-పాఠశాల’ చొరవను ఆయన అభినందించారు.

**మాతృ భాష పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తాం: ఎన్ఆర్ఐ ప్రముఖులు**

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, GWTCS అధ్యక్షుడు రవి అడుసుమిల్లి మాట్లాడుతూ... తెలుగు సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతినిత్యం ప్రతిబింబించేలా తమ సంస్థల కార్యాచరణ కొనసాగుతుందన్నారు. తానా-పాఠశాల వేదికను ప్రతి తెలుగు ఇంటి చిన్నారులకు చేరువ చేయాల్సిన అవసరాన్ని వివరించారు. మాతృభాష పరిరక్షణ కోసం కట్టుబడి నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు.

తానా-పాఠశాల అధ్యక్షుడు భానుప్రకాష్ మాగులూరి మాట్లాడుతూ... “దేశ భాషలందు తెలుగు లెస్స” అన్న శ్రీకృష్ణదేవరాయలు నానుడిని సార్థకం చేస్తూ మన ఘనమైన చరిత్రను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం ముఖ్య అతిథి మానుకొండ నాగేశ్వరరావుని పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. సన్మాన పత్రాన్ని చదివి ఆయన జీవితంలోని విశిష్ట పార్శ్వాలను సభికులకు పరిచయం చేశారు. మాతృ భాష ఆవశ్యకతను, దాని పరిరక్షణ బాధ్యతను ప్రతి తెలుగు ఇంటికీ తీసుకెళ్తామని సభికులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తానా కల్చరల్ కో-ఆర్డినేటర్ సాయిసుధ పాలడుగు, పారుపల్లి కోదండరామయ్య, సీతారామారావు ఎండూరి తదితరులు పాల్గొన్నారు.










# ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడరాదు

### దీనిపై ద్వంద్వ ప్రమాణాలు తగవు - ఎస్‌సీఓ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ



ఉగ్రవాదాన్ని ఎగదోసే పాకిస్థాన్ వైఖరిని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఎండగట్టారు. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) 26వ శిఖరాగ్ర సమావేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ గట్టి సందేశం ఇచ్చారు. ఉగ్రవాదం వ్యూహాత్మక ఆయుధ సంపద కారాదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని, దీని విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశం ఉండకూడదని పిలుపునిచ్చారు.

ఉగ్రవాదానికి నిధులు అందించడం, యువతను ఉగ్రవాదం వైపు మళ్లించడం, నియామకాలు చేపట్టడం, ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి మొత్తం వ్యవస్థను కూల్చివేయాలి. ముఖ్యంగా ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తూ, ఉగ్రమూకలకు మద్దతునిచ్చే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలి. ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక సంపద కారాదని తేల్చిచెప్పాలి. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో అన్ని దేశాలు ఒకే వైఖరితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

నేటికాలం దేశాల మధ్య పరస్పర అనుసంధానం కారణంగా ప్రపంచంలో భద్రతా పరిధి మరింత పెరిగిందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం అందుకు నిదర్శనమని చెప్పారు. ఆ ప్రాంతంలో మొదలైన ఘర్షణ అక్కడికే పరిమితం కాలేదని, ఇంధన భద్రత, సముద్ర వాణిజ్యం, సరఫరా గొలుసులు ప్రభావితమయ్యాయని మోదీ గుర్తు చేశారు. అందుకే యుద్ధభూమిలో కాకుండా సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని మరోసారి సూచించారు. అమెరికా- ఇరాన్ యుద్ధం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

మాదకద్రవ్యాల అక్రమరవాణా గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. డ్రగ్స్ అక్రమ రవాణా నేరం మాత్రమే కాదు. యువతకు, ప్రాంతీయ భద్రతకు ఒక తీవ్రమైన ముప్పు అని హెచ్చరించారు. ఈ సదస్సులో మోదీ, పాకిస్థాన్ ప్రధాని షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పాల్గొన్నారు. బెలారస్, కజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్, తజికిస్థాన్ దేశాల అధ్యక్షులు హాజరయ్యారు. మోదీ ఈ సందేశం ఇచ్చిన సమయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కూడా అక్కడే ఉండటం గమనార్హం.

కరచాలనం చేసిన మోదీ, జిన్‌పింగ్

ఎస్సీఓ సదస్సులో భాగంగా మోదీ, జిన్పింగ్ కరచాలనం చేశారు. వారితో రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ముచ్చటించారు.

# నీట్ నిరసనలు..విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు రద్దు

**- కేసులు కొట్టేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు**



నీట్ నిరసనలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టేసింది. గత జూలై 20న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసనల క్రమంలో విద్యార్థులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది. క్రిమినల్ నేపథ్యం ఉన్న వారిపై మినహా, జూలై 20 నుంచి 25 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నమోదైన కేసులన్నింటినీ కొట్టివేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయంతో సంతృప్తి చెందిన సీజేపీ, సెప్టెంబర్ 5న ఢిల్లీలో తలపెట్టిన భారీ మార్చ్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది.

సీజేపీ నిరసనలకు సంబంధించి దాఖలైన కేసులను ఉపసంహరించుకుంటామని, అలాగే ఈ వ్యవహారంలో భవిష్యత్తులో కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని కూడా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది.

క్రిమినల్ చరిత్ర ఉన్న 2,873 మంది వ్యక్తులపై జంతర్ మంతర్ నిరసనలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఒక ఎఫ్ఐఆర్‌ను కొనసాగించడానికి కోర్టు అనుమతించింది. జూలై 25న ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ బీహార్, అసోం, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం (ఢిల్లీ పోలీసులు) సంయుక్తంగా ఎఫ్ఐఆర్‌ల రద్దు కోసం దరఖాస్తులు దాఖలు చేసినట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.

భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహన నేతృత్వంలోని ధర్మాసనం మాట్లాడుతూ ఇరువర్గాలు నమ్మకంతో చర్చించుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని వ్యాఖ్యానించారు. దీనికి మెహతా స్పందిస్తూ మేము శత్రువులం కాదు, సానుకూల దృక్పథంతో సమస్యను పరిష్కరించామని తెలిపారు.

నీట్-2026 పరీక్ష రద్దు కావడం వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందిస్తామని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన నియమ నిబంధనలు రూపొందించేందుకు మూడు నెలల సమయం కావాలని సొలిసిటర్ జనరల్ కోరగా, సుప్రీంకోర్టు ఆ గడువుకు అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మరోవైపు, ప్రభుత్వ హామీలు నెరవేరలేదని భావించి సెప్టెంబర్ 5న మార్చ్‌కు పిలుపునిచ్చిన సీజేపీ, సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్ర ప్రభుత్వ తీరును స్వాగతిస్తూ ఆ నిరసన కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసింది.

**నేపాల్ వరదల్లో తల్లిదండ్రులు గల్లంతు..**

## బాధను దిగమింగి నీట్ పీజీ పరీక్ష రాసిన యువతి



నేపాల్ వరదల్లో తల్లిదండ్రులు గల్లంతైనా.. ఆ బాధను అదిమిపెట్టి ఓ యువతి గత ఆదివారం జరిగిన నీట్ పీజీ పరీక్ష రాసింది. కైలాస మానస సరోవర యాత్ర కోసం వెళ్లిన వందలాది మంది భారతీయులు నేపాల్ వరదల్లో గల్లంతయ్యారు. ఈ యాత్రకు వెళ్లిన తన తల్లిదండ్రులు కూడా చిక్కుకుపోయారని తన్వి అనే నీట్ పీజీ అభ్యర్థి సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు. 67 మందితో కూడిన బృందంతో కలిసి తన తల్లిదండ్రులు వెంకట్రామ్ అన్నందేవర, అనఘ కైలాస యాత్రకు వెళ్లినట్లు తెలిపారు. వారు నేపాల్‌లోని ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్నప్పుడు చివరిసారిగా తనతో మాట్లాడారని తెలిపింది. ప్రస్తుతం వారు తన పక్కన లేకపోయినా.. వారి కోరిక మేరకు నీట్ పీజీ పరీక్ష -2026) రాశానని చెప్పారు.

మూడు గంటల పరీక్షా సమయంలో దాదాపు సగం సమయం కన్నీళ్లతోనే గడిపాను. అడ్మిట్ కార్డుపై ఉన్న ఫొటోను నా తండ్రే తీశారు. పరీక్ష రాస్తున్నప్పుడు అది కనిపించి, ఆయన పదే పదే గుర్తుకు రావడంతో తీవ్ర భావోద్వేగానికి గురయ్యాను. మానసికంగా ఎంతో సంఘర్షణకు గురైనప్పటికీ.. అమ్మానాన్న కోరిక మేరకు ఈ పరీక్ష తప్పకుండా రాయాలని నిర్ణయించుకున్నా. నా భవిష్యత్తు కోసం వారు ఎన్నో కలలు కన్నారు. నేను ఏ పరీక్షకు వెళ్లినా.. అందులో మంచి మార్కులు సాధించాలని కోరుతూ అమ్మ ప్రతిసారి పెరుగులో పంచదార కలిపి తినిపించేది. కానీ ఇప్పుడు ఆమె నా పక్కన లేకపోవడం నన్ను మరింత కుంగదీసింది. వారు సురక్షితంగా తిరిగి వస్తారనే నమ్మకంతో ఎదురు చూస్తున్నా అని తన్వి కన్నీరు పెట్టుకున్నారు.

## ఇండిగో విమానానికి తప్పిన ముప్పు

గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన ఇండిగో విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. మంగళవారం ఉదయం 9.15 గంటలకు గోవా ఎయిర్ పోర్ట్ నుంచి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. ఈ విషయాన్ని గుర్తించిన విమానం పైలట్ వెంటనే ఎయిర్ పోర్ట్ అధికారులకు తెలియజేశారు. వారి అనుమతితో ఈ విమానాన్ని అత్యవసరంగా గోవా ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ చేశారు. దీంతో విమానంలోని ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో విమానంలో 220మంది ప్రయాణికులు ఉన్నారు.

ఇండిగో విమానం (6ఈ 2102) అత్యవసర ల్యాండింగ్ నేపథ్యంతో గోవా ఎయిర్‌పోర్టులో అధికారులు ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ విమానంలోని ప్రయాణికులను ఢిల్లీ తరలించేందుకు ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని ఏర్పాటు చేసినట్లు ఇండిగో యాజమాన్యం తెలిపింది. ఈ విమానం టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్లు కనుగొన్నారని వివరించింది. విమానంలో ఏర్పడిన సమస్యను గుర్తించే పనిలో సాంకేతిక సిబ్బంది ఉన్నారని పేర్కొంది. ప్రయాణికులతోపాటు విమాన సిబ్బందికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఇండిగో సంస్థ తెలిపింది.

# రష్యా సైన్యంలో చేరిన 51 మంది భారతీయులు మృతి



రష్యా సైన్యంలోని 51 మంది భారతీయులు మరణించారని విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిస్రీ వెల్లడించారు. మొత్తం 227 మంది భారతీయులు రష్యా సైన్యంలో చేరగా ఇప్పటివరకూ 139 మంది బయటకు వచ్చేశారని అన్నారు. మిగిలిన వారినీ వెనక్కు తీసుకొచ్చేందుకు రష్యాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కిర్గిస్థాన్ పర్యటన నేపథ్యంలో మీడియా అడిగిన ప్రశ్నలకు విదేశాంగ శాఖ సెక్రటరీ ఈ వివరాలను వెల్లడించారు. ఈ అంశంలో రష్యాతో వివిధ స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయని మిస్రీ చెప్పారు. మాస్కోలోని భారతీయ ఎంబసీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ భారతీయులను వెనక్కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. భారతీయులు త్వరగా సైన్యం నుంచి డిశ్చార్జ్ అయ్యేలా రష్యా చర్యలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు.

రష్యా-భారత్ వాణిజ్యం గురించి కూడా మిస్రీ మాట్లాడారు. గతేదాది భారత్‌లో రష్యన్ దిగుమతిదారుల సమావేశంలో అక్కడి సంస్థలు ఉత్సాహంగా పాల్గొన్నాయని చెప్పారు. భారత్ నుంచి దిగుమతులను పెంచేందుకు ఉత్సుకత ప్రదర్శించాయని చెప్పారు. తదుపరి రష్యాలో జరుగనున్న సమావేశంలో భారతీయ ఎగుమతిదారుల ఫోరం సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సానుకూలంగా స్పందించారన్నారు.

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కిర్గ్ రిపబ్లిక్ దేశ పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా సమావేశం అయ్యారు. యుద్ధాలకు శాశ్వత ముగింపు పలికేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# మారని పాక్ వక్రబుద్ధి!

## ప్రధాని మోదీ లేకుండా ఎడిట్ చేసిన ఎస్‌సీఓ గ్రూప్ ఫొటో విడుదల



అసలు ఫొటో

అంతర్జాతీయ సదస్సు వేదికగా పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని బయటపెట్టుకుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా సభ్య దేశాల అధినేతలు దిగిన ఫొటోను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వివాదం చెలరేగింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ కనిపించకుండా కట్ చేసిన ఫొటోను పాకిస్థాన్ ప్రధాని కార్యాలయం పోస్టు చేయడం కలకలం రేపింది. అలాగే ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను హైలైట్ చేస్తూ ఫొటో మధ్యలో కనిపించేలా ఎడిట్ చేయడంపైనా విమర్శలు వెల్లువెత్తాయి.

కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో మంగళవారం జరిగిన ఎస్‌సీవో సదస్సులో 10 సభ్య దేశాల నేతలు కలిసి ఫొటో దిగారు. అయితే పాకిస్థాన్ ప్రధాని కార్యాలయం విడుదల చేసిన చిత్రంలో మోదీతో పాటు ఇరాన్ అధ్యక్షుడు, మరికొందరు నేతలు కనిపించలేదు. ఫొటోను అలా ఎడిట్ చేయడం ద్వారా షెహబాజ్ షరీఫ్‌ను గ్రూప్‌లో మధ్యలో ఉన్నట్టుగా చూపించే ప్రయత్నం చేసినట్లు స్పష్టమైంది. వాస్తవానికి పూర్తి ఫొటోలో షెహబాజ్ షరీఫ్ కుడివైపు నుంచి నాలుగో స్థానంలో ఉన్నారు. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసిన అసలు ఫొటో స్పష్టం చేసింది. అందులో ఎస్‌సీవో నేతలందరితో పాటు షెహబాజ్ షరీఫ్ కూడా స్పష్టంగా కనిపించారు. దీంతో పాకిస్థాన్ చేసిన ఎడిటింగ్ సోషల్ మీడియాలో బయటపడింది. దీంతో పాక్ తీరుపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.


పాకిస్థాన్ ఎడిట్ చేసిన ఫొటో



## ఇమ్రాన్‌ఖాన్‌కు భారీ ఊరట!

అవినీతి సంబంధిత కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తోన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీకి ఇస్లామాబాద్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. వారిని ఇకపై ఏకాంత నిర్బంధంలో ఉంచరాదని రావల్పిండిలోని అడియాలా జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. జైలు నిబంధనల ప్రకారం కుటుంబ సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కూడా స్పష్టం చేసింది.దఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీలను జైలులో ఏకాంతంగా ఉంచుతున్నారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్లను ఇస్లామాబాద్ హైకోర్టు విచారించింది. జస్టిస్ ఖాదిమ్ హుస్సేన్ సోమ్రో తీర్పు వెలువరిస్తూ.. ఇద్దరినీ ఇకపై ఏకాంత నిర్బంధంలో ఉంచరాదని ఆదేశించారు. ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖాన్ ఆయన తరఫున పిటిషన్ దాఖలు చేయగా, బుష్రా బీబీ కుమార్తె ముబష్షిరా ఖవర్ మనేకా తన తల్లి తరఫున కోర్టును ఆశ్రయించారు.

ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీ కలుసుకునేందుకు కూడా జైలు అధికారులు ఏర్పాట్లు చేయాలని కోర్టు ఆదేశించింది. జైలు నిబంధనలకు అనుగుణంగా ఇమ్రాన్‌ఖాన్‌ను ఆయన కుటుంబ సభ్యులు కలుసుకునేందుకు అనుమతిం చాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇమ్రాన్ ఖాన్ తన కుమారులతో ఫోన్‌లో మాట్లాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కూడా జైలు అధికారులను ఆదేశించింది.

ఇమ్రాన్ ఖాన్‌కు ప్రతిరోజూ వార్తాపత్రికలు, పుస్తకాలు అందించాలని కూడా హైకోర్టు ఆదేశించింది. జైలు నిబంధనల ప్రకారం అవసరమైన వైద్య సదుపాయాలను కూడా అందించాలని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేసే బాధ్యతను అడియాలా జైలు సూపరింటెండెంట్‌కు అప్పగించింది. అమలు చేసిన వివరాలతో 15 రోజుల్లోగా కోర్టుకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. 2023 ఆగస్టు నుంచి ఇమ్రాన్ ఖాన్ జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే.

# హెగ్సెత్‌పై ట్రంప్ ప్రశంసలు

## తదుపరి అధ్యక్ష రేసులో ఉన్నట్లేనా?



అమెరికా తదుపరి అధ్యక్షుడిగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు తెరపైకి వస్తున్న వేళ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో పోటీచేసే అవకాశాలపై మాట్లాడిన అగ్రరాజ్య అధ్యక్షుడు.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హెగ్సెత్ అద్భుతంగా పనిచేస్తున్నప్పటికీ అధ్యక్ష పదవికి పోటీ విషయమై ఇప్పుడే చర్చ అక్కర్లేదని సమాధానాన్ని దాటవేశారు. అయితే ఇలాంటి విషయాల గురించి మాట్లాడేందుకు ఇది తొందరపాటు చర్యఅవుతుంది.ముందుగా నవంబర్‌లో జరిగే మధ్యంతరఎన్నికలను పూర్తి చేయాలని ట్రంప్ అన్నారు. హెగ్సెత్ గతంలో ఆర్మీ నేషనల్‌గార్డ్‌లో పనిచేశారు.అనంతరం ఫాక్స్ న్యూస్ ఛానల్‌లో టీవీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన రాజకీయ భవితవ్యంపై ట్రంప్ మరింతఆసక్తికరంగా స్పందించారు. ప్రస్తుతం ఆయనకు సైన్యం, సైనికుల సంక్షేమం తప్పమరేదీ ముఖ్యంకాదని వ్యాఖ్యానించారు. మరోవైపు 2028 అధ్యక్ష ఎన్నికల కోసం పలువురు నేతలు ఇప్పటికే అంతర్గతంగా సన్నాహాలు ప్రారంభించి ఉండొచ్చని ట్రంప్ చెప్పారు. ఏది ఏమైనా ట్రంప్ వారసుడిగా అధికారికంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించ నప్పటికీ.. జేడీ వాన్స్, మార్కో రూబియో, హెగ్సెత్ వంటి పేర్లు వినిపిస్తుండటం రిపబ్లికన్ పార్టీలో 2028 నవంబర్‌లో జరిగే పోరుపై ఆసక్తి రేపుతోంది.

యూఎస్ ప్రెసిడెంట్‌గా రెండు పర్యాయాలు మాత్రమే కొనసాగే అవకాశమున్న ట్రంప్.. 2029లో ఆపదవి నుంచి తప్పుకోనున్నారు. దీంతో ఆయన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' ఉద్యమాన్ని ముందుకు నడిపించే తదుపరి నేత ఎవరన్న దానిపై రిపబ్లికన్ పార్టీలో చర్చ జోరందుకుంది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్లు ఇప్పటికే వినిపిస్తున్నా.. తాజాగా ఆ లిస్ట్‌లో హెగ్సెత్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల ఐయోవా స్టేట్ ఫెయిర్‌లో రిపబ్లికన్ల తరఫున హెగ్సెత్ ప్రచారం చేయడం ఈ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లయింది.



## పాక్‌లో 100 ఏళ్ల హిందూ ఆలయం కూల్చివేత

మదరసా విస్తరణ కోసం 100 ఏళ్ల నాటి హిందూ దేవాలయాన్ని కూల్చేసిన ఘటన పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. న్యూస్ ఏజెన్సీ పీటీఐ రిపోర్టు ప్రకారం.. లాహోర్‌కు దాదాపు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న నరోవాల్ జిల్లాలోని 'సిరాజ్' అనే గ్రామంలో 100 ఏళ్లనాటి ఓ ఆలయం ఉంది. ఆ ఆలయం సుమారు 1,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఆలయం పక్కనే మదరసా ఉంది.

నిషేధిత తీవ్రవాద ఇస్లామిక్ పార్టీ 'తెహ్రీక్-ఇ-లబ్బైక్ పాకిస్థాన్'కి చెందిన కొందరు వ్యక్తులు మదరసాను విస్తరించటం కోసం ఆగస్టు 21వ తేదీన ఆలయాన్ని కూల్చివేశారు. ఆలయ శిఖరానికి సంబంధించిన మెటల్ ఫిట్టింగులను, ఇటుకలను అక్కడి నుంచి తరలించారు. హిందూ హక్కుల కార్యకర్తలు ఈ సంఘటనపై వెంటనే దర్యాప్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కూలగొట్టిన చోటే ఆలయాన్ని పునర్నిర్మించాలని స్థానిక నాయకులు, మైనారిటీ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

## ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడి

- భారతీయుడు సహా 12 మంది మృతి



రష్యా మరోసారి ఉక్రెయిన్‌పై భారీ వైమానిక దాడికి పాల్పడింది. మంగళవారం తెల్లవారుజామున ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులతో పాటు డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోగా.. మృతుల్లో ఒక భారతీయుడు ఉన్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. మరో 18 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డట్లు పేర్కొన్నారు. వీరిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు.

మొత్తం 218 డ్రోన్లు, బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను రష్యా ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. వీటిలో దాదాపు మూడో వంతు జెట్ ఇంజిన్ కలిగిన డ్రోన్లు ఉన్నట్లు తెలిపింది. ఈ దాడిలో కీవ్‌లోని నివాస భవనాలు, రైల్వే సదుపాయాలు దెబ్బతిన్నాయి. బోరిసిపిల్ లో ఐదు అంతస్తుల భవనం దెబ్బతినడంతో అధికారులు ఖాళీ చేయించారు. దాడి అనంతరం కీవ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో దాదాపు 350 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. రష్యా దాడులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో రవాణా, మౌలిక వసతులు దెబ్బతిన్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. పౌరుల ప్రాణాలను కాపాడేందుకు మరిన్ని బాలిస్టిక్ క్షిపణి నిరోధక వ్యవస్థలు తమకు అవసరమని ఆయన అంతర్జాతీయ సమాజాన్ని కోరారు.

## నేపాల్ విలయం: ఒకే ఇంట్లో 23 మృతదేహాలు

నేపాల్ వరద విలయంలో ఇంకా వేలమంది ఆచూకీ తెలియడంలేదు. భవన శిథిలాలు, పేరుకుపోయిన బురద కిందచిక్కుకున్న మృతదేహాలను వెలికి తీయడానికి సహాయక బృందాలు కృషిచేస్తున్నాయి. వరదదాటికి శిథిలమైన నువాకోట్‌లోని ఒక భవనంలో 23మృతదేహాలు లభ్యమైనట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.అవన్నీ కుళ్లిపోయిన స్థితిలో ఉండడంతో ఖననంచేయడానికి తరలించారు. నేపాల్ చైనా సరిహద్దులో ఇప్పటి వరకు లభ్యమైన మృతదేహాల సంఖ్య 978కు చేరింది. నేపాల్, టిబెట్లలో కలిపి మొత్తం 4,471మంది గల్లంతయ్యారు. భారత్, చైనా, సింగపూర్, దక్షిణ కొరియా సహా ఇతర దేశాల నుంచి అందిన మద్దతుతో నేపాల్ సహాయక చర్యలను ముమ్మరం చేసింది.రసువా,నువాకోట్‌లోని సుమారు 6 సొరంగాలు, 11 ప్రాజెక్టులలో 930మందికి పైగా కార్మికులు చిక్కుకుపోయారని అధికారులు వెల్లడించారు. ఆయా ప్రాంతాలను చేరుకునేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. సొరంగం చుట్టూ పేరుకుపోయిన దట్టమైన బురద, ప్రతికూల వాతావరణంవల్ల సహాయక చర్యలకు అంతరాయం కలుగుతోంది. తప్పిపోయిన తమ కుటుంబ సభ్యుల జాడ కోసం వెతుకుతున్న వేలాది మంది ప్రజలతో ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు కిక్కిరిసిపోతున్నాయి.

ఆసుపత్రులలో మృతదేహాల గుర్తింపులో జాప్యం జరుగుతోందని అధికారులు పేర్కొన్నారు. అన్ని మృతదేహాలకు డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నేపాల్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని గండక్ నదిలోకి 13 మృతదేహాలు కొట్టుకువచ్చినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. వాటిని తిరిగి ఆ దేశానికి అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## రాణించిన వైభవ్, ఇషాన్

# దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో ఈస్ట్ జోన్

దులీప్ ట్రోఫీ– 2026 ఫైనల్‌కు ఈస్ట్ జోన్ దూసుకెళ్లింది. సెంట్రల్ జోన్‌తో జరిగిన తొలి సెమీ ఫైనల్లో ఈస్ట్ జోన్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 159 పరుగుల టార్గెట్‌ని ఈస్ట్ జోన్.. 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (40, 43 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), కెప్టెన్ ఇషాన్ కిషన్ (39; 41 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) మెరిశారు. అభిమన్యు ఈశ్వరన్ (24), కుమార్ కుశాగ్ర (22) రన్స్ చేశారు. షమి (8 నాటౌట్) విన్నింగ్ షాట్ (ఫోర్) కొట్టాడు.



అంతకుముందు రెండో ఇన్నింగ్స్‌లో 45/3 స్కోరుతో మంగళవారం ఆటను కొనసాగించిన సెంట్రల్.. 158 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ అమన్ మోఖడే (41) రాణించగా.. అర్షద్ ఖాన్ (25), హర్ష్ దూబె (24), రింకు సింగ్ (20) పరుగులు చేశారు. ఈస్ట్‌జోన్ బౌలర్లలో ముకేశ్ కుమార్ (4/44), మహ్మద్ షమి (3/56) సత్తాచాటారు. అభిజీత్, అనుకుల్ రాయ్, కౌనైన్ ఖురేషీ ఒక్కో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో ఉరుజట్లూ 266 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

సెప్టెంబరు 6 నుంచి చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ మొదలుకానుంది. నార్త్ జోన్, సౌత్ జోన్ మధ్య జరుగుతున్న రెండో సెమీ ఫైనల్ లో విజేతగా నిలిచిన జట్టుతో ఈస్ట్ జోన్ తుదిపోరులో తలపడుతుంది.

# పాక్ క్రికెట్ పతనానికి ఆ ఇద్దరే కారణం

**- బాబర్ అజామ్, షాహీన్ షా అఫ్రిదిపై మాజీ ఆటగాళ్ల విమర్శలు**

ఇంగ్లాండ్ తో మూడు టెస్టుల సిరీస్‌లో పాకిస్థాన్ జట్టు పేలవ ప్రదర్శనపై ఆ దేశ క్రికెట్ మాజీ ఆటగాళ్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సిరీస్ తొలి రెండు టెస్టుల్లో ఓటమిపాలైన పాక్.. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఒక్కసారి కూడా 200కు పైచిలుకు స్కోరు చేయలేదంటే ఆ జట్టు పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)పై, ఆటగాళ్లపై మాజీలు మండిపడుతున్నారు. 70 ఏళ్లలో అత్యంత చెత్త బోర్డు ఇదేనని మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాడు. ప్రతి ఒక్కరూ మన క్రికెట్ టీమ్ గురించే మాట్లాడుతున్నారు. అత్యంత చెత్త టీమ్ ఇదే. ఇక్కడ మనం బోర్డు గురించి కూడా చర్చించాలి. ఎందుకంటే, ఆటగాళ్లను ఎంపిక చేసే సెలక్షన్ కమిటీ, కోచ్లను నియమించేది బోర్డే కదా. జట్టు నాశనం కావడానికి ప్రధాన కారణం ఆ బోర్డే అని లతీఫ్ ఆరోపించాడు.

### ఆ ఇద్దరి వల్లే

షాహీన్ షా అఫ్రిది, బాబర్ అజామ్ మధ్య ఏర్పడిన విభేదాలే పాక్ క్రికెట్ పతనానికి కారణమని ఆ దేశ మాజీ బ్యాటర్ బాసిత్ అలీ విమర్శించాడు. కెప్టెన్సీ విషయంలో వీరిద్దరి మధ్య తలెత్తిన వివాదం జాతీయ జట్టు పరిస్థితి దిగజారడానికి నాంది పలికిందన్నాడు. "బాబర్ అజామ్ బలమైన కెప్టెన్ కాదు. ఇంగ్లాండ్లో ప్రదర్శన ఆధారంగా నేను ఈ మాట అనడం లేదు. అతను అనేక తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడు. కెప్టెన్సీ విషయంలో షాహీన్, బాబర్ మధ్య



విభేదాలు తలెత్తిన రోజు నుంచే పాకిస్థాన్ క్రికెట్ పతనం మొదలైందని బాసిత్ అలీ ఆరోపించాడు.

### భారీ మార్పులు

తొలి రెండు టెస్టుల్లో ఆ జట్టు ఘోర పరాజయం పాలవడంతో.. సిరీస్‌లో ఆఖరిదైన మూడో మ్యాచ్‌కు పాకిస్థాన్ జట్టులో భారీ మార్పులు చేసింది. ఏడుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించింది. వారి స్థానంలో కొత్త ప్లేయర్లను ప్రకటించింది. ఒక సిరీస్ మధ్యలో జట్టులో ఒకేసారి ఇన్ని మార్పులు చేయడం అరుదు. పాకిస్థాన్, ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 9న మొదలుకానుంది.

# ముంబై ఇండియన్స్ జట్టులోనే హార్దిక్.. కెప్టెన్‌గా తిలక్ వర్మ?



ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా ఉన్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, హార్దిక్ పాండ్య ట్రేడింగ్‌పై కొత్త అంశం ప్రచారంలోకి వచ్చింది. ఇప్పటి వరకు హార్దిక్‌ను ముంబై ట్రేడింగ్‌లోకి రిలీజ్ చేస్తుందని వార్తలు వినిపించాయి. అయితే తాజాగా హార్దిక్‌ను ట్రేడ్ చేయకుండా ఆటగాడిగా జట్టులో కొనసాగించి, కెప్టెన్సీ మరొకరికి అప్పగించాలని ముంబై భావిస్తోందని సమాచారం. పాండ్యను భర్తీ చేసే సరైన ప్రత్యామ్నాయ ఆటగాడు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్‌గా కొత్తవారిని ఎంపిక చేసేందుకు ముంబై ఫ్రాంఛైజీ కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. కొత్త కెప్టెన్ ఎంపికలో ఆ జట్టు స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ కీలకపాత్ర పోషిస్తున్నాడని, ఇప్పటికే మెనేజ్‌మెంట్‌తో చర్చలు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్ పోటీలో సీనియర్ ప్లేయర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు హైదరాబాదీ ఆటగాడు తిలక్ వర్మ పేరు పరిశీలనలో ఉందని సమాచారం. అయితే, జట్టు దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తిలక్ వర్మ వైపే మొగ్గు చూపే అవకాశాలున్నాయని తెలుస్తోంది. హార్దిక్‌ను అసలు ట్రేడ్ చేయకపోయినా ఆశ్చర్యం లేదని ఫ్రాంఛైజీ సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ట్రేడ్ విషయమై ఆటగాడితో చర్చలు కూడా జరిగాయని, ఒక ట్రేడ్ జరగాలంటే చాలా విషయాలు ఒక కొలిక్కి రావాలని, ఇది అంత తేలికైన విషయం కాదని ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీలోని ఓ సభ్యుడు వెల్లడించారు.

అలానే మహేల జయవర్ధనెను కోచ్ పదవి నుంచి తప్పిస్తారని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే, వచ్చే సీజన్‌కు అతనే కోచ్‌గా ఉండే అవకాశముందని టాక్. చివరి నిమిషంలో ఎలాంటి మార్పులు లేకపోతే వచ్చే నెలలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ గతేడాది మెరుగైన ప్రదర్శన చేయలేదు. అయినప్పటికీ అతడిని వదులుకునేందుకు ముంబై సిద్ధంగా లేదని సమాచారం.

**ఆఫ్ఘాన్‌తో టీ 20 సిరీస్..**

# కెప్టెన్‌గా శ్రేయస్, వైభవ్ సూర్యవంశీకి జట్టులో చోటు




ఆఫ్ఘానిస్థాన్‌తో ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కు సంబంధించి భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. భారత స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. గాయంతో చాన్నాళ్లుగా జట్టుకు దూరమైన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యను జట్టులోకి తీసుకోలేదు. అతడి కాలికి మరోసారి గాయం కావడంతోనే జట్టులోకి తీసుకోలేదని సమాచారం. శ్రేయస్ అయ్యర్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జింబాబ్వే పర్యటనలో రాణించిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ జట్టులో చోటు దక్కించుకున్నాడు.

జింజాబ్వే సిరీస్‌కు దూరమైన సంజూ శాంసన్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా తిరిగి జట్టులోకి వచ్చారు. బుమ్రా, నితీశ్, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా సెలక్ట్ అయినప్పటికీ వారికి ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంటుంది.

గత జింజాబ్వే సిరీస్‌లో ఆడిన ఎనిమిది మంది ప్లేయర్లు.. సూర్యాంశ్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబె, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ ఈ సిరీస్ కు ఎంపిక కాలేదు. ఢిల్లీ వేదికగా భారత్‌తో ఆఫ్ఘానిస్థాన్ మూడు టీ20లు ఆడనుంది. సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఈ మ్యాచ్లు జరుగుతాయి.

భారత జట్టు: శ్రేయస్ అయ్యర్, అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివమ్ దూబె, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా.

## మెస్సీ ఆస్తులు రూ.10 వేల కోట్ల పైనే!



అర్జెంటీనా సాకర్ స్టార్, లెజండరీ ప్లేయర్ లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సోమవారం తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ భావోద్వేగ లేఖ ద్వారా మెస్సీ వెల్లడించాడు. మెస్సీ రిటైర్‌మెంట్ ప్రకటించినప్పటికీ ఇంటర్ మయామి క్లబ్ తరఫున ఫుట్‌బాల్ ఆటను కొనసాగిస్తున్నాడు. ఇక మెస్సీ రిటైర్‌మెంట్ నేపథ్యంలో అతడి ఆస్తుల గురించి చర్చ జరుగుతోంది. 21 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌లో లియోనెల్ మెస్సీ కళ్లు చెదిరే రీతిలో ఆస్తులు సంపాదించాడని తెలుస్తోంది. తన ఆటతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్న మెస్సీ.. ఫుట్‌బాల్ టీమ్ కాంట్రాక్ట్స్, వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వంటి వివిధ మార్గాల్లో కోట్ల రూపాయలు ఆర్జించాడు. ప్రస్తుతం అతడు ఏడాదికి 140 మిలియన్ డాలర్లు ఆర్జిస్తున్నట్లు సమాచారం

ఫోర్బ్స్ అంచనా ప్రకారం లియోనెల్ మెస్సీ నికర ఆస్తుల విలువ 1.1 బిలియన్ డాలర్లు. దాని విలువ భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.10,590 కోట్లు ఉంటుంది. బార్సిలోనా క్లబ్ నుంచి మొదలైన మెస్సీ ఆర్థిక ప్రస్థానం పారిస్ సెయింట్ జర్మెన్, ఇంటర్ మియామీ అగ్రిమెంట్స్ ద్వారా భారీగా చేరింది. అలానే సోషల్ మీడియాలో కోట్లాది మంది అభిమానులు ఉండటంతో.. మెస్సీ ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ ద్వారా ఒక్కో పోస్ట్‌కు సుమారు 2.7 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది.

## పాక్ క్రికెట్‌లో కుదుపు

*సెలక్షన్ కమిటీకి మిస్బా రాజీనామా*



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలు ఆ దేశ క్రికెట్‌లో తీవ్ర పరిణామాలకు దారితీశాయి. ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండటంతో టెస్టు జట్టు ఆటగాళ్లతో పాటు కోచింగ్ సిబ్బందిలోనూ పీసీబీ భారీ మార్పులు చేపట్టింది. ఈ పరిణామాలతో మనస్తాపం చెందిన పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మిస్బా-ఉల్-హక్ సెలెక్షన్ కమిటీ సభ్యత్వ పదవికి రాజీనామా చేశాడు. లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 194 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూడటంతో ఇంకా ఒక టెస్ట్ మిగిలుండగానే టెస్ట్ సిరీస్‌ను 2-0తో కోల్పోయింది. ఈ ఓటమే పీసీబీ భారీ ప్రక్షాళనకు కారణమైంది.

సెలెక్షన్ కమిటీ సభ్యుడిగా తప్పుకోవడంతో పాటు, లాహోర్‌లోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో తాను నిర్వహిస్తున్న బ్యాటింగ్ కన్సల్టెంట్ బాధ్యతలకూ మిస్బా స్వస్తి పలికాడు. అయితే అతడి రాజీనామాను పీసీబీ ఇంకా ఆమోదించలేదని సమచారం. జట్టు ప్రక్షాళన నేపథ్యంలో బోర్డు తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు, మిస్బాను సంప్రదించకుండా వ్యవహరించిన తీరుపై అతడు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. పాక్ తరఫున అత్యంత విజయవంతమైన టెస్ట్ కెప్టెన్‌గా ఉన్న మిస్బా 2017లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

# శక్తిమంతమైన గెటప్‌లో రష్మిక.. నవంబర్ 27న 'మైసా'




కథానాయిక రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా'. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. హనురాఘవపూడి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన రవీంద్ర పుల్లె ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అజయ్, అనిల్ సయ్యపురెడ్డి నిర్మాతలు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ చిత్రాన్ని నవంబరు 27న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు.

ఈ రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా మేకర్స్ పంచుకున్న క్యాప్షన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'సహజంగానే ఆమె దృఢమైనది.. ఎంచుకున్న మార్గంలో భయం లేనిది.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. మునుపెన్నడూ చూడనివిధంగా 'మైసా' ప్రపంచంలో రష్మికను చూసేందుకు సిద్ధంగా ఉండండి" అంటూ చిత్ర బృందం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రష్మిక ఈ సినిమాలో పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది.

ఇలాఉంటే విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. రష్మిక కథానాయిక. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. దసరా కానుకగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇటీవలే చిత్ర బృందం స్పష్టం చేసింది.

# తెలంగాణ పల్లె కథ 'మారెమ్మ'




ఈ భూమ్మీద ఒక జీవి బతకాలంటే మరో జీవి చావాల్సిందే.. అంటున్నారు కథానాయకుడు మాధవ్. ఆయన ప్రధానపాత్రలో గ్రామ దేవత మారెమ్మ ఇతివృత్తంగా తెలంగాణ పల్లె కథతో మంచాల నాగరాజు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మారెమ్మ' సినిమా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. దీపా బాలు కథానాయిక. వికాస్, వినోద్‌కుమార్, వీఎస్ రూపలక్ష్మి, దయానందరెడ్డి, తదితరులు కీలక పాత్రలు పోషించారు. మోక్ష ఆర్ట్స్ పతాకంపై మయూర్ రెడ్డి నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. గ్రామ దేవత మారెమ్మ ఇతివృత్తంగా అచ్చ తెలంగాణ పల్లె కథతో ఈ సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ప్రేమ, భావోద్వేగాలు, భక్తి ఇలా అనేక అంశాలను ఇందులో మేళవించారు.

# రూ.200 కోట్ల సినిమాల హ్యాట్రిక్!

'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మలయాళ కుట్టీ మమిత బైజు పట్టిందల్లా బంగారం అవుతోంది. మూడేండ్ల క్రితం ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'ప్రేమలు' చిత్రం దక్షిణాది వ్యాప్తంగా సంచలన విజయం సాధించి వంద కోట్లకు పైగా రాబట్టి అందరినీ షాక్ గురిచేసింది. అది మరవక ముందే గతేడాది ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్యూడ్', ఈ వేసవిలో వచ్చిన ధనుష్ 'కర' సినిమాలు సైతం మిక్స్‌డ్ టాక్‌తోనే అటు ఇటుగా రూ.100 కోట్ల వరకు కలెక్షన్లు రాబట్టి విజయబావుటా ఎగురవేయడం విశేషం. ఈ క్రమంలోనే ఈ ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ఎదుటకు వచ్చిన మమిత ఇటీవల ఏ కథానాయికకు సాధ్యంకానీ ఓ అరుదైన బాక్సాఫీస్ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో వరుసగా మూడు రూ.200 కోట్లకు పైగా గ్రాస్ సాధించిన చిత్రాల్లో నటించిన తొలి భారతీయ హీరోయిన్‌గా మమితా బైజు నిలిచింది. దీంతో ఇటీవల సోషల్ మీడియాలో ఆమె అభిమానులు "మాతా పిత మమిత" అనే యాష్ ట్యాగ్‌ను ట్రెండింగ్‌లోకి తీసుకువచ్చి మమిత లక్కీ ఛార్మ్ అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.

### జన నాయగన్‌తో భారీ ఆరంభం

దళపతి విజయ్ హీరోగా హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన రాజకీయ యాక్షన్ డ్రామా 'జన నాయగన్' జూలై 23న విడుదలైంది. ప్రపంచవ్యాప్తంగా ఈ రూ.300 కోట్లకు పైగా వసూళ్లు



సాధించిన ఈ భారీ సినిమాలో మమిత బైజు కీలక పాత్ర పోషించింది. ఆపై మమితా బైజు నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ సాధించి మరో భారీ విజయాన్ని అందుకుంది.

ఇక తాజాగా.. ఓనమ్ సందర్భంగా ఆగస్టు 21న విడుదలైన 'బెత్లెహేమ్ కుటుంబ యూనిట్' కూడా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. నివిన్ పాలీ, మమితా బైజు జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను గిరీష్ ఏ.డి తెరకెక్కించారు. కేవలం 11 రోజుల్లోనే రూ.200 కోట్ల క్లబ్‌లోకి చేరిన ఈ చిత్రం మాలీవుడ్ చరిత్రలో అత్యంత వేగంగా ఆ మైలురాయిని అందుకున్న సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇలా.. జూలై 23 నుంచి ఆగస్టు 21 మధ్య విడుదలైన ఈ మూడు చిత్రాలు వరుసగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ సాధించడంతో మమితా బైజు పేరు ఇప్పుడు సర్వత్రా మారు మ్రోగుతోంది.

ఈ వరుస భారీ విజయాలతో మేకర్స్, హీరోలకు హాట్ ఫేవరేట్‌గా మారిన మమిత ప్రస్తుతం దర్శక నిర్మాతల తొలి ఎంపికగా మారిపోయింది. ఇదే సమయంలో మమిత తన రెమ్యూనరేషన్ సైతం రెట్టింపు చేసినట్లు వినిపిస్తోంది.

# సాధారణ సినిమా.. అసాధారణ వసూళ్లు!


పాన్‌ఇండియా స్థాయిలో అత్యంత ఆర్భాటంగా విడుదలవుతున్న సినిమాలు అంచనాలను అందుకోలేక చతికిలపడుతున్న తరుణంలో, ఓ చిన్న సినిమా అద్భుతాలు సృష్టిస్తోంది. ప్రచారానికి కూడా బడ్జెట్ లేక చాలా సాదాసీదాగా విడుదలైన ఆ సినిమా బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. అది సాధిస్తున్న విజయం చూసి బాలీవుడ్ సైతం నివ్వెరపోతోంది.

'హనుమాన్ అంశ్' హిందీ సినిమా ఆగస్టు 7న ఏమాత్రం హడావుడి లేకుండా విడుదలైంది. స్టార్లుగానీ, తెలిసిన ముఖాలుగానీ లేని ఆ సినిమాకు తొలిరోజు వసూళ్లు.. కేవలం రూ.10 లక్షలు. ఓపెనింగ్ అంత నీరసంగా ఉంటే ఇంకేం ఆడుతుందనుకున్నారు. తొలివారంలో రూ.1కోటి 8 లక్షలు వసూలు చేసింది. రెండో వారం మరింత దయనీయం. రూ. 40లక్షలు మాత్రమే వచ్చాయి. సినిమా తీసేయడమే తరువాయి అని అనుకున్నారు. కానీ అప్పుడే అద్భుతం జరిగింది. తొలి 14 రోజుల్లో రూ.1.48 కోట్లు వసూలు చేసిన ఆ సినిమా, ఒక్క మూడో వారంలోనే ఏకంగా రూ.10.4 కోట్లు రాబట్టింది.

నాలుగో వారంలో మరింత దూకుడు నాలుగో వారంలో ఈ సినిమా దూకుడు చూసి ట్రేడ్ విశ్లేషకులు ఆశ్చర్యపోతున్నారు. 22వ రోజు రూ.6.25 కోట్లు, 23వ రోజు రూ.3.25 కోట్లు, 24వ రోజు రూ.12.75 కోట్లు.. ఇలా రోజురోజుకూ కలెక్షన్లు పెంచుకుంటూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. తొలి రెండు వారాల మొత్తం కలెక్షన్ల కన్నా, 24వ రోజు వచ్చిన వసూళ్లే ఎక్కువంటే ఈ చిత్రానికి ప్రేక్షకాదరణ ఏ స్థాయిలో పెరుగుతోందో అర్థమవుతోంది. ఇప్పటివరకూ ఈ సినిమా రూ.47.33 కోట్ల గ్రాస్.. వసూళ్లు సాధించి రూ.50 కోట్లకు చేరువవుతోంది.

### అన్నదానాలతో ప్రచారం

1000–1073 మధ్య జీవించిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, హనుమాన్ భక్తుడు నీమ్ కరోలి బాబా(మహరాజ్ జీ) జీవితం, ఆయన బోధనల ఆధారంగా ఈ సినిమాను విశాల్ చతుర్వేది తెరకెక్కించారు. అతి తక్కువ బడ్జెట్ తో రూపొందించిన ఈ సినిమా ప్రచారానికి కూడా డబ్బుల్లేక, చిత్రబృందం ఓ కొత్త ఆలోచన చేసింది. 8 చోట్ల భండారాలు (సామూహిక అన్నదానం) నిర్వహించి, తమ సినిమాను చూడమని అభ్యర్థించారు. నీమ్ కరోలి బాబాను ఆరాధించేవారు థియేటర్లకు తరలివచ్చారు. సినిమా బాగుందన్న నోటి ప్రచారం ఊపందుకోవడంతో వసూళ్లు




క్రమంగా పుంజుకున్నాయి. సినిమా ప్రచారం కోసం భారీగా ఖర్చు పెట్టి, వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో విడుదల చేసి, తొలి వారాంతంలో భారీ వసూళ్లను రాబట్టుకోవడానికే చాలా మంది నిర్మాతలు ప్రయత్నిస్తుంటారు. తొలి వారాంతం వసూళ్లే సినిమా జయాపజయాలను నిర్ణయిస్తాయని భావిస్తుంటారు. అలాంటి వారందరికీ 'హనుమాన్ అంశ్' ఓ కనువిప్పు లాంటిదని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.

# అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు కశ్మీర్ సిద్ధం

అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు కశ్మీర్ సిద్ధమవుతోంది. జమ్ముకశ్మీర్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. 'చలనచిత్రాల నిర్మాణం, సాంస్కృతిక అధ్యయనం, సృజనాత్మక సహకారానికి కశ్మీర్ కీలక వేదిక కావాలన్నదే ఈ ఉత్సవం ప్రధాన ఉద్దేశం. కశ్మీర్‌తో సినిమాకున్న అనుబంధాన్ని పునర్నిర్మించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. స్థానిక ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించడం, గ్లోబల్ సినిమా మ్యాప్‌లో కశ్మీర్‌కి తగినంత గుర్తింపు కలగజేయడం, పర్యాటక అభివృద్ధి వంటివి కీలక అంశాలు' అని నిర్వాహకులు తెలిపారు.

అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు గానూ ఛాయాగ్రాహకుడు, దర్శకుడు సంతోష్ శివన్ సహా ఐదుగురితో జ్యూరీని ఏర్పాటు చేశారు. 41 దేశాలకు చెందిన 135 చలనచిత్రాలను ఉత్సవంలో ప్రదర్శించనున్నారు. వాటిలో 64 ఎంట్రీలు మన దేశానికి సంబంధించినవి. తొమ్మిది విభాగాల్లో చలనచిత్రాలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందించనున్నారు.

ఉత్తమ చలనచిత్రానికి రూ.25 లక్షలు, ఉత్తమ దర్శకుడికి, ఉత్తమ తొలి చిత్ర దర్శకుడికి చెరో రూ.15 లక్షలు ఇవ్వనున్నారు. 'ఉత్తమ చిత్రం – జమ్మూకశ్మీర్ సెలక్ట్' కేటగిరీలో రూ.10 లక్షలు, ఉత్తమ నటీనటులకు చెరో రూ.8 లక్షలు, ఉత్తమ ఛాయాగ్రాహకుడు, సౌండ్ డిజైనర్, ఉత్తమ ఎడిటర్‌కి తలా రూ.5 లక్షలు ప్రకటించారు. దాల్ లేక్ మీద ఫ్లోటింగ్ స్క్రీన్ ఏర్పాటు చేయాలనే ప్రణాళిక కూడా అమలులోకి రానుంది.

